# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
# DEBATES

## OFFICIAL REPORT

*Eighth day of the Third Session of the*
*Andhra Pradesh Legislative Assembly*

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

**Thursday, the 21st November, 1963**

The House met at Half Past Eight of the Clock

[ *Mr Speaker in the Chair* ]

ORAL ANSWERS TO QUESTIONS

*Reconstruction of sheds in the Andhra Paper Mills, Rajahmundry.*

171—

*1034 (4447) Q —*Sri A Sarveswara Rao (Eluru)* — Will hon the Chief Minister be pleased to state

(a) Whether the reconstruction of smithy, carpentry and foundry section sheds of the Andhra Paper Mills, Rajahmundry, to meet the objections of the Inspector of Factories was completed·

(b) who designed the existing sheds at what cost, and

(c) why objections were rised by the Inspector of Factories ?

*The Chief Minister (Sri N SanjivaReddy)* ·—(a) No, Sir. The Proposal to reconstruct the sheds was dropped in view of the big workshop being constructed under the expansion scheme

(b) The sheds were designed and constructed by the previous private management from whom Government purchased the Mill in 1948 The cost of the sheds in not separately shown in the accounts

(c) The Inspector of Factories raised objections that the sheds do not conform to the Factory Rules as regards roof level and disposal of smoke

(శ్రీ) ఎ సర్వేశ్వరరావు –అవెడ్సుకట్టి చాలా కాలము అయినది వాటికి blue-prints తయారుచేసి Factory Inspector and municipality యొక్క అనుమతి పొందిన తరువాతనే అది కట్టుతుంటారు ఇన్స్పెక్టరు తనిఖీ చేయలేదా? ఇంతకాలమూ అవి రూల్సుప్రకారం లేవని, ఎవరూకూడ ఎందుకు point out చేయులేదు ?

(శ్రీ) యస్ సంజీవరెడ్డి –నేను చెప్పినది వినకుండ వారు సప్లిమెంటరిప్రశ్న వేశారు ఇది 48కి ముందే వారు కట్టారని చెప్పాను

*New plant in the Andhra Paper Mills Rajahmundry*

172—

* 1110 (4862) Q —*Sarvasri Tenneti Viswanadham* (*Madugula*) and *P Rajagopal Naidu* (*Tavanampalli*)— Will hon the Chief Minister be pleased to refer to Question No 1628 answered on 19th February 1963 and state

the steps taken by the Government to instal the new plant in the Andhra Paper Mills, Rajahmundry ?

*Sri N Sanjiva Reddy* The entire foreign component of machinery valued at about Rs 2 crores and indigenous machineary worth Rs 19 5 lakhs has already been received Tenders for construction of factory buildings have already been invited The actual construction of the factory buildings will commence shortly A Committee has also been constituted for selection of senior technical persons for the New Mill

శ్రీ తెన్నేటి విశ్వనాధం —ఈ ఆన్సర్ ఎప్పుడు తయారు చేసినది ?

శ్రీ యన్ సంజీవరెడ్డి —వారు ప్రశ్న వేసిన తరువాతనే

శ్రీ తెన్నేటి విశ్వనాధం —ప్రశ్న వేసి చాలారోజులు అయినది మరొక డెసిషన్‌కు వచ్చినట్లున్నది ఈ ఆన్సరులో new proposal ఆలోచిస్తున్నట్లు కన బడుటలేదు

శ్రీ యన్ సంజీవరెడ్డి —New proposal తీసుకునేవరకు this stands మెషినరీ వచ్చింది "The entire cost" The entire foreign component of machinery valued at about Rs 2 crores and local machinery worth Rs 19 5 lakhs has already been received That answer is correct Till we get extra machinery 10 రోజులకుగాని, నెలరోజులకుగాని, మనం తీసుకొన్నా, ఇంకొకరు తీసుకొన్నా—that answer is correct

శ్రీ తెన్నేటివిశ్వనాధం —ఇంతవరకు position, question వేసేసరికి గత ఫిబ్రవరిలో తాము ఆన్సర్ చేసేసరికి గవర్నమెంటు ఇండస్ట్రీస్ నడుపుతారనే ఉద్దేశ్యంతో ఆన్సర్ ఇచ్చారు ఏమి steps తీసుకొన్నారని ప్రశ్న వేశారు ఇప్పుడు చదివినదానినిబట్టి (మొన్నటి డిస్కషను కాకుండ) గవర్నమెంటు run చేస్తారని ఉన్నది ఇప్పుడు new proposal వచ్చేవరకు అంటున్నారు ఇవాళ ప్లానింగుకమిటీ మీటింగు ఉన్నది—దానికోసం అచు వేసినదానిలో "it is proposed to transfer" అని వ్రాశారు

శ్రీ యన్. సంజీవరెడ్డి —అదిఅంతే, విశ్వనాధంగారుచెప్పింది కరెక్టే "It is proposed" అన్నారు ఇంకా transfer కాలేదుకదా! అంతవరకు అని నిలిపివేయడం అవుతోంది, మెషనరీ వచ్చింది, "tenders for construction of the factory building have already been invited," మూడునెలల క్రిందట చేశాము మెండర్సు finalise చేయడం కొంచం ఆలస్యం చేశాము ఈనెలాఖరు వరకు, final decision తీసుకునేవరకు Till a decission is taken, this will have to continue We cannot stop this work మళ్లీ one year, stop అవుతుంది

If we now delay during December, January, February, we lose one full year again The tenders are there, All that we did was just not to finalise the tenders till

we say in another ten or fifteen days till we give them instructions

శ్రీ తెన్నేటి విశ్వనాధం –"It is proposed" అంటే గవర్నమెంటు డెసిషను అయినట్లేకదా?

శ్రీ యన్. సంజీవరెడ్డి — Proposal is not a decision, proposal is there విశ్వనాథంగారు దానినిగురించి చెప్పాల్సిన అవసరం లేదు Proposal is only a proposal Suppose a proposal is before the House, does it mean to say that it is an Act until it is passed by the House

శ్రీ తెన్నేటి విశ్వనాధం —There is a proposal before the Government ఆ రిపోర్టులో "it is proposed" అని ఉన్నది నాకు ఇంగ్లీషు అర్థం అయినంతవరకు గవర్నమెంటు డెసిషన్ తీసుకొన్నారని దానిలో అర్థము ఉన్నది అందుచేత ప్రశ్న వేశాను

శ్రీ యన్ సంజీవరెడ్డి —మాకున్న కొద్ది knowledgeలో అట్లా అనుకున్నాను విశ్వనాథంగారికి better knowledge ఉందికాబట్టి he might have thought

శ్రీ జి. సి వెంకన్న (ఉరవకొండ) —పాత మెషినరీ ఎంత ఖరీదుకు తీశారు ఇప్పుడు అమ్ముడుపోయే పరిస్థితి ఉంటే ఎంతఖరీదు ఉంటుంది

శ్రీ యన్ సంజీవరెడ్డి —గవర్నరుగారి అడ్రెసుమీద చర్చకు ఇచ్చిన సమాధానములో చెప్పాను అదికొన్నప్పుడు 25 లక్షలు, ఇప్పుడు దాదాపు 35 లక్షలువరకు రావచ్చును

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) —ఆ తెప్పించిన మెషినరీ ఎందుకు expose అవుతుంది దాని protectionకు ఆలోచించారా?

శ్రీ యన్ సంజీవరెడ్డి —షెడ్సులో ఉన్నది. ఒక ఇంజనీర్‌ను స్పెషల్‌గా చూసుకొనుటకు– exclusively for taking care of the machinery– వేశాము లక్ష, రెండు లక్షలు ఖర్చుపెట్టి షెడ్స్ వేశాము

శ్రీ వి. సత్యనారాయణ (పెమ్మగొండ) —నిర్మాణంకోసం, ఈమూడు మాసాలుపోతే ఇంకా సంవత్సరం ఆలస్యం అవుతుందనే దృష్టితో ప్రారంభిస్తున్నామని చెప్పివిచ్చారు. అంటే ఈ plant ప్రారంభించేదృష్ట్యా మన ప్రభుత్వ నిర్ణయం

ఉందని, పైవేటురంగంలో పెడదామనే ఆలోచన బలమవుతోందని నమ్మవచ్చునా? ఇప్పుడు పెట్టుబడిపెట్టినతరువాత అమ్మితే instalment basisమీద ఆ సొమ్ము పుచ్చుకుంటే నష్టంకాబట్టి ఆ విధంగా చేస్తున్నారనే అభిప్రాయానికి రావచ్చునా?

శ్రీ యస్ సంజీవరెడ్డి —ఊహాగానాలు వదిలిపెట్టితే మంచిది Let them wait and see until the decision is taken అంతకంటె ఇప్పుడు చెప్పలేను కేబినెట్ ఎల్లుండో ఇండస్ట్రియల్ సబ్ కమిటీ సమావేశమవుతుంది తరువాత Cabinet 28వ తేదీనో, ఎప్పుడో సమావేశమవుతుంది ఇంకా further consultationsలో ఉన్నాయన్నమాట I think we will be able to take a firm decision by the end of this month. డెసిషన్ తీసుకొని అంటే కేబినెట్‌లో పెట్టడం ఎందుకు? 10 రోజులు waitచేస్తే సమాధానం చెప్పడానికి వీలవుతుంది

శ్రీ తెన్నేటి విశ్వనాధం —ఎండలో సామాను పడిఉన్నది అంటే sheds కట్టామన్నారు ఈ మధ్య ముఖ్యమంత్రిగారు అటువైపు వెళ్లడం తటస్థించిందా? అక్కడ చూశారా? 50 లక్షల ఎలెక్ట్రికల్ సామాను ఇంట్లోఉన్నది 1 50 కోట్లు సామాను ఎండ, వానలో ఉన్నది కట్టేషెడ్స్ రెండు మూడు లక్షలకంటె చూశాను ఇంకా foundations, basement వరకు రాలేదు వారికి ఆ భోగట్టా ఎవరు ఇచ్చారో, దర్యాప్తు చేయిస్తారా?

శ్రీ యస్ సంజీవరెడ్డి —వారు చెప్పిన దానికి నేను చెప్పినదానికి అంత తేడా లేదు షెడ్సు ఉన్నవి అన్నమాట, ఇన్ని లక్షలుఅని వారికి correctగా తెలిసినట్లున్నది

The only difference being He knows correctly, how many lakhs worth goods are inside the sheds and how many lakshs worth goods are outside That there are sheds is not denied There is not much difference

*Sri Tenneti Viswanatham* —I am sorry for the explanation

శ్రీ యస్ ప్రసాదరావు (ఖమ్మం) —కొత్త ప్లాంట్ పెట్టుటకు సెంట్రల్ గవర్నమెంటు నాలుగయిదుకోట్ల రూపాయలు అప్పు ఇస్తుందని 62-63 బడ్జెటు సందర్భంలో డిమాండ్ పెట్టుతూ లక్ష్మీవరస్వామిగారు చెప్పారు ఆ ప్రపోజల్ సెంట్రల్ గవర్నమెంటు ఉపసంహరించుకున్నదా? అప్పుఇచ్చే విషయంలో

సెంట్రల్ గవర్నమెంటు ఖచ్చితంగా ఉన్నప్పుడు మళ్ళీ దానిని అమ్మాలని ఎందుకు ఆలోచించవలసి వచ్చింది ?

శ్రీ యన్ సంజీవరెడ్డి —I do not know, sir, whether he has verified సెంట్రల్ గవర్నమెంటు ప్రత్యేకంగా అసిస్టెన్స్ ఇస్తుందని లక్ష్మీనరసయ్యగారు చెప్పినట్లు అంటున్నారు చెప్పారో, లేదో, నాకు తెలియదు అ విధంగా చెప్పిఉండరని అనుకుంటాను పంచవర్ష ప్రణాళికలకు సెంట్రల్ గవర్నమెంటు అసిస్టెన్సు ఇస్తుంది దానిలో ఇదికూడా చేరియుంటుంది అంతేగాని దీనికి స్పెషల్‌గా అసిస్టెన్స్ ఇస్తుందని లక్ష్మీనరసయ్యగారు చెప్పియుండరని నా ఉద్దేశం

శ్రీ టి. కె ఆర్. శర్మ (కర్నూలు) —ముఖ్య మంత్రిగారు ప్రత్యుత్తరం ఇవ్వడంలో "knowledge" గురించి reflect అయ్యేట్లు విశ్వనాథం గారికి హెచ్చు knowledge ఉన్నదని, వారికి ఎక్కువ లెక్కల ప్రకారం తెలుసునని reflect చేసిపద్ధతిన మాట్లాడారు —

*Mr Speaker* Mr. Viswanatham himself had not taken objection to it

శ్రీ టి కె ఆర్. శర్మ —విశ్వనాథంగారు objection తీసుకొనక పోవడంకాదు వారు ఆన్సర్ చెబుతుంటే reflect అయ్యేపద్ధతిని ముఖ్యమంత్రిగారు జవాబు ఇవ్వడం ప్రారంభిస్తే ఏ విధంగా ఉంటుందో ఆలోచించాలని కోరుతున్నాను

*Mr Speaker* I do not see any impropriety in the answer nor did the Chief Minister mean any disrespect towards the Member "With my little knowledge" . That is what I know" That is what the Chief Minister has said

*Sri N Sanjeeva Reddy* I repeat it, Sir Compared to Mr Viswanatham's greatness, his knowledge, his eminence, I am not ashamed to say that I am an inferior in my knowledge of English and all that His experience is much better and wider There is absolutely no doubt. Not to-day, I have been feeling for decades, there is no doubt about it

శ్రీ టి. కె ఆర్. శర్మ —వారు చెప్పిన గ్రౌండ్‌నుబట్టి నేను చెబుతున్నాను

*Mr Speaker* Mr Viswanatham himself had not taken any objection to it I do not see any impropriety in the answer nor did the Chief Minister mean any disrespect towards the Member

శ్రీ తెన్నేటి విశ్వనాధం —ఈ సామాను ఇప్పుడు ఉన్న మిల్లుదగ్గర లేదు ఈ సామాను రెండు మూడు మైళ్ళ ఆవతల ఉంది ఆక్కడొక చిన్నఇల్లు, పెద్ద కాంపౌండ్‌ను అద్దెకు పుచ్చుకొన్నారు, చిన్న ఇంటిలో కొంత ఎలక్ట్రిక్ సామాను పెట్టారు మిగిలినదంతా—బాగా మేజర్ పోర్షన్—బయట కాంపౌండ్‌లోనే ఉంది ఒక షెడ్ కట్టటానికి పాతమిల్లుప్రాంతంలో పొండేషన్స్ వేశారు ఆది జేన్ మెంట్ వరకుకూడ రాలేదు దానిని గురించి ముఖ్యమంత్రిగారితో ఆలోచించాలి ఆ సామానుకు ప్రొటెక్షన్ ఇవ్వవలసి ఉంది

*Sri N Sanjeeva Reddy* I take the information from the hon Member దానికొరకు ఆర్డర్ వేశాను.

శ్రీ ఎస్ ప్రసాదరావు —ప్రణాళికకు మొత్తం ఇచ్చే అప్పుగా మాత్రం ఆది చెప్పలేదు మంత్రిగారు బడ్జెట్ డిమాండ్స్ ప్రవేశపెట్టిన సందర్భంలో ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో రాజమండ్రి పేపర్ మిల్లుకు 4 96 కోట్లు అవుతుందని, యీ డబ్బు కేంద్రప్రభుత్వం అప్పుగా ఇస్తానుని చెప్పినట్లు స్పష్టంగా అందులో వ్రాశారు అందువల్ల ఏళ్ళో జనరల్ ప్లాంకు ఇచ్చే అప్పులోమాత్రం అది ఎమీ స్పెసిఫిక్‌గా వ్రాయలేదు అందువల్ల యీ విషయం విచారించి, దాని పొజిషన్ హౌస్‌కు క్లియర్ చేయాలని కోరుతున్నాను

*Mr Speaker* The Chief Minister has said that he will get it verified

## *Loan on Fertiliser Permit to Sri Venugopala Multi-purpose Co-operative Credit Society, Salepadu*

173—

* 1242 *Q —Sri Vavilala Gopalakrishnayya* — Will the hon Minister for Finance and Co-operation be pleased to state

(a) whether any amount of loan on fertiliser permit was given to Sri Venugopala Multi-purpose Co-operative Credit Society, Salepadu, hamlet of Sekuru Guntur taluk Guntur district and

(b) when was the said society organised and registered?

*The Minister for Finance and Co-operation (Sri K Brahmananda Reddy)* (a) The answer is in the negative

(b) The society was organised during the year 1959 and was registered on 22-4-1960

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – అస్సి కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు ఇచ్చి నట్లుగా, వారికి ఫర్టిలైజర్స్ పర్మిట్ ఏదన్నా ఇచ్చారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి – లేదండి అసలు ఈ సొసైటిని ఆర్గనైజ్ చేసి నప్పుడే కొంతమంది మెంబర్స్‌ను ఎడ్మిట్ చేసుకోమని చెబితే, ఆ సలహాపైన, ఆ అండర్ స్టాండింగ్ పైన, సెంట్రల్ బ్యాంక్ వారు పర్మిషన్ ఇచ్చినారు తర్వాత అయన ఎడ్మిట్ చేసుకోటానికి ఒప్పుకోలేదు ఆ ప్రక్కన ఊళ్లో ఒక సొసైటీ ఉన్నదండి ఆ సొసైటీకి ఇచారు ఆ సొసైటీద్వారా వీరుకూడ తీసుకో వచ్చునని చెప్పారు

శ్రీ ఎం పిచ్చయ్య (పాయకరావుపేట్) – ఈ సొసైటీస్‌కి ప్రభుత్వం ఇచ్చే ఎరువులన్నీ, ఆ సొసైటీల ప్రెసిడెంట్స్ బ్లాకుమార్కెట్‌లో అమ్ముకొన్నారనే విషయం ప్రభుత్వానికి తెలుసునా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి – తెలియదు

*Agricultural Implements Co-operative Society at Phydi Bhimavaram*

174—

* 1121 (4933) Q – *Sri B Sreerama Murthy (Put by Sri Appala Naidu)* Will the hon Minister for Finance and Co-operation be pleased to state

(a) whether it is a fact that the Registrar of Co-operative Societies was presented a representation during February 1963 to organise an Agricultural Implements

Co-operative Society at Phydi Bhimavaram in Srikakulam district, and

(b) if so, what action was taken in the matter ?

*Smt K Brahmananda Reddy* (a) Yes, Sir

(b) The Registrar of Co-operative Societies examined the representation and sent a report to Government informing that there was no need for a separate society for the purpose indicated in the representation, since the villagers could obtain a joint loan (medium-term-loan) for the purchase of machinery and modern agricultural implements through the existing Phydibhimavaram Service Co-operative Society The petitioner has accordingly been informed by Government

*Fisheries Societies*

175

*1183 (5279) Q —*Sri A Ramachandra Reddy (Put by Smt A Kamala Devi (Alair)* — Will the hon Minister for Finance and Co-operation be pleased to state

(a) the number of Fisheries Societies registered in Andhra, Rayalaseema and Telangana and are functioning up to 31st March 1963, and

(b) the various shapes in which the Government are rendering aid to the said societies?

*Sri K Brahmananda Reddy* (a) and (b) A statement is placed on the Table of the House.

*Statement placed on the Table of the House*
*Food and Agriculture Department*

(a) The number of Fisheries Societies registered in Andhra, Rayalaseema and Telangana upto 31-3-63 are as shown below

| Andhra | Rayalaseema | Telangana |
|---|---|---|
| 305 | 23 | 125 |

(b) The State Government is rendering aid to these societies as indicated below

(i) Financial assistance in the share of working capital loan, share capital loan or share capital contribution

(ii) Subsidy for purchase of furniture and equipment and to meet recurring expenses

(iii) Sanction of departmental staff like Inspectors of Fisheries, Senior Inspectors of Co-operative Societies, etc

(iv) Preferential treatment in the matter of leasing out of tanks by the Fisheries Department Revenue, Public Works Department and Local Bodies

*Syed Ghulam Rasool,*
*Deputy Secretary to Government*

శ్రీ ఎస్ ఆర్ దాట్ల (అశ్వారావుపేట) –సబ్సిడిగా ఎంత ఇచ్చారు వర్కింగ్ కేపిటల్‌గా ఎంత ఇచ్చారో చెప్పగలరా?

*Sri K. Brahmananda Reddy* There are two Fishermen's Co-operative Societies functioning, one for Andhra and the other for Telangana The Andhra Fishermen's Co-operative Society ఆంధ్ర ఫిషర్‌మెన్ సెంట్రల్ కో –ఆపరేటివ్ సొసైటీకి షేర్ కేపిటల్ కంట్రిబ్యూషన్ పది వేల రుపాలు ఇచ్చారు. తెలంగాణాకు 10 వేల రుపాలు ఇచ్చారు వర్కింగ్ కేపిటల్ లోన్ ఆంధ్రకు లక్ష 70 వేలు ఇచ్చారు తెలంగాణాకు లక్ష 30 వేలు ఇచ్చారు సబ్సిడీలు మీట్ది కాస్ట్ ఆఫ్ ఎస్టాబ్లిష్‌మెంట్ వగైరా—83 వేల రుపాలు ఆంధ్రకు ఇచ్చారు 3 వేలు, హైదరాబాద్ ఫిషరీస్ సొసైటీకి ఇచ్చారు. ఇంకా కొన్ని సొసైటీలకు — ఈత మొక్కల ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీ, నిజాంసాగర్ ఫిషర్‌మెన్ కో-ఆపరే

టిప్ సొసైటీలకు షేర్ కేపిటల్ లోన్సు ఇచ్చినారు ఇంకా అవేక రకాల హెల్ప్ చాలా సొసైటీలకు ఇచ్చారు

శ్రీ కె. రామచంద్రారెడ్డి – రాయలసీమలో 25 సొసైటీలే—ఇంత తక్కువ స్థాపించడానికి కారణమేమిటి ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి —ఇవి ఫిషర్‌మెన్ సొసైటీలండి నీళ్లు, పాండ్స్, ఉంటే, చేపలు పట్టటానికి అవకాశాలుంటాయి రాయలసీమలో సముద్రములేదు

శ్రీ కె రామచంద్రారెడ్డి – (రామన్నపేట) రాయలసీమలో ఆ 25 సొసైటీలే సరిపోతాయా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి .– సరిపోతాయనికారు ఇప్పటి పరిస్థితిలో ఉన్నవి ఆవని చెప్పాను ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమలో కూడా ఇంకా వీటిని ఎక్కువ చేయాలి

శ్రీ డి వెంకయ్య (మధిర) –రాయలసీమలో 25 సొసైటీస్ ఉన్నవన్నారు అనంతపురంజిల్లాలో ఎన్ని ఉన్నవి ? ఎక్కడ ఉన్నవి ? వారి ఆర్థిక పరిస్థితి ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ – సెపరేట్ క్వశ్చన్ వేయండి.

శ్రీ పి గున్నయ్య (కోత్తూరు) – మనం అన్ని పనులు సమితులకు అప్పగిస్తున్నాము ఈ ఫిషర్‌మెన్ సొసైటీల కుటుంబాలవారిని పోషించటానికి, ప్రభుత్వం ఇస్తున్న ధనాన్ని సమితుల ద్వారా సముద్రప్రాంతాల్లో ఇచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి – లేదండి

శ్రీ జి శాపనయ్య (నిడుమోలు) – అధ్యక్షా, ఈ ఫిషర్‌మెన్ కోఆపరేటిప్ సొసైటిలకు ఇతర సహాయాలు చేయిడంతోబాటు చేపలు పట్టుకొనే హక్కు ఇస్తున్నారా ? లేక పంచాయతీలకు ఇస్తున్నారా ? లేక, ప్రయివేట్ ఇండివిడ్యువల్స్‌కు ఇస్తున్నారా ? ఆ సొసైటీస్‌కు ప్రిఫరెన్స్ ఇవ్వాలని ఉన్నది ఇప్పుడు ఆమలులో ఉన్నదా ?

*Sri K Brahmananda Reddy* —Yes Sir According to G. O 2311, Agriculture dated 6-12-1962, the leases of tanks will be on a long range basis for three years at a

time and the Co-operative Societies of Fishermen or Harijans engaged in fishing shall be entitled to first preference in the matter of leases on the basis of average five year's rental

శ్రీ ఎ పి వజ్రవేలుచెట్టి (కుప్పమ్) – అధ్యక్షా, వీటిని లీజ్‌కు ఇచ్చేటప్పుడు—ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు ప్రిఫరెన్స్ ఇవ్వాలనో జి ఓ ఆచరణలో వమ్ము అవుతున్నది ఈ లీజ్‌లన్నీ కో-ఆపరేటివ్ సొసైటీలవారు బిడ్ చేస్తున్నప్పుడు ప్రయివేట్ పార్టీవారు వచ్చి, ఎట్లాగైనాసరే ఆ లీజెస్ కో-ఆపరేటివ్ సొసైటీలవారికి దక్కకూడదనే ఉద్దేశ్యంతో అబ్‌నార్మల్‌గా అన్‌రీజనబుల్‌గా బిడ్ చేస్తున్నారు ఆ జి ఓ ప్రకారం కలెక్టర్‌గారు ఫిషరీస్ సిపార్టుమెంట్ వారిని కన్‌సల్టు చేసి దీని విషయంలో నిశ్చయించ వలసివస్తుంది కాని కలెక్టర్ ఫిషరీస్ డిపార్టుమెంట్ వారు ఇచ్చిన సలహా తీసుకోవటంలేదు వారిచే ఎకౌంట్ కంపెకూడ కలెక్టర్‌గారు ఎక్కువగా ఫిక్స్ చేస్తున్నారు అది ఆరికిట్టటానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి – గౌ సభ్యులు చెప్పే, డిఫికల్టీ, ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం ఏదైనా ఒక టెండర్ పెడితే, ఆ టెండర్‌పైన 5 పర్సెంట్ కో-ఆపరేటివ్స్‌కు తక్కువ ఇవ్వనున్న సందర్భాలలో వస్తుంది ఇది అట్లాకాదు గత ఐదు సంవత్సరాల రెంటల్ తీసి యావరేజ్‌న ఇవ్వడం అన్న సందర్భం వచ్చినప్పుడు — గౌ సభ్యులు చెప్పిన సిట్యుయేషన్ ఎరయిజ్ కాదు

శ్రీ పి గున్నయ్య – అధ్యక్షా, యీ కో ఆపరేటివ్ ఫిషర్‌మెన్ సొసైటీలకు సముద్రతీరప్రాంతంలో ఉన్న జాలరులకు ప్రభుత్వం లారీలుగాని చిన్న వాన్సుగాని ఇస్తే, వారు ఉదయం పట్టే చేపలు, సాయంత్రం పట్టే చేపలు పది పదిహేనుమైళ్ల దూరంలోకల పల్లెలలో అమ్ముకొనే అవకాశం కలుగుతుంది చేపలు ఆహారపదార్థాలలో ఒక ప్రధానమైన ఆహారపదార్థమని మన డాక్టర్స్ చెబుతున్నారు ఈ చేపలను అన్ని గ్రామాలకు తీసుకువెళ్లి అమ్ముకొనేందుకు ఆ సొసైటీలకు తగినటువంటి వాన్సు, బస్సులు ఇచ్చే ఏర్పాటు చేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి – ఇప్పుడు కొన్ని సొసైటీలకు మెకనైజ్డ్ బోట్స్ ఇస్తున్నారు. ఈత మెక్కల కో-ఆపరేటివ్ సొసైటీకి ఇచ్చినారు వెస్ట్ గోదావరి జిల్లా పేరుపాలెం ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటీకి ఇచ్చినారు ఇంకా 18 మెకనైజ్డ్ బోట్స్ ఆంధ్ర ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ సొసైటికి ఇవ్వాలని డిసైడ్ చేసి

నారు హైదరాబాద్‌కు చేపలు ట్రాన్స్‌పోర్ట్ చేయటానికి నిజాంసాగర్ ఏరియాలో ఫిషర్‌మెన్ కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీకి డిపార్ట్‌మెంటల్ డీసిల్ వెహికల్స్ రెండు ఇచ్చినారు కోనసీమ ఫిషర్‌మెన్ (సొసైటీ) ఏరియాకు 56 లక్షల రు లు ఎలాట్ చెయాలని ఒక స్కీము పెట్టినారు అందులో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా 5 లక్షల రు లు ఇస్తామన్నారు

We are awaiting that order from the Government of India We are taking active steps to promote this

శ్రీ జె మల్లారెడ్డి (సుల్తానాబాద్) -చేపలు పట్టేవారు సంఘాలు ఏర్పాటు చేసుకొని గవర్నమెంటులో లాభపడుతున్నారు మనరాష్ట్రంలో దాదాపు ఎంత మంది సభ్యులు దీనిలో చేరినారు?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి ,-చాలమంది ఉన్నారు

శ్రీ కె సత్యనారాయణ (రేపల్లె) – ఈసొసైటీలు ఆంధ్రప్రాంతంలో 305, రాయలసీమలో 29, తెలంగాణలో 125 ఉన్నాయని చెప్పినారు వీటిల్లో పని చేస్తున్న సొసైటీలు ఎన్ని ? పనిచెయనటువంటి సొసైటీలెన్ని

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి – నాదగ్గర information లేదు. They must be presumed to be functioning

శ్రీ బి ధర్మభిక్షం (నల్గొండ) – మంత్రిగారు చెప్పిన bonafide fisherman అనే పేరుతో fishing వృత్తిలో ఉన్న బెస్త, ముతరాసి మొదలైన కులాల వారు ఒకరికొకరు పోటీపడడం జరుగుతున్నది అట్లా జరగకుండ fisherman వృత్తి కలిగినవాళ్లు ఈ సూచనలాలకు చెందినవారు కాబట్టి వారి పేరుమీద G O లో స్పష్టంగా instructions issue చేస్తారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి -Fishermen or Harijans engaged in fishing ఈ two categories ఎవరైతే చేపలు పట్టే వృత్తిపైన ఉన్నారో వారు fishermen particular గా ఒక communityకే confine అయి ఉన్నదని నేను అనుకోను

శ్రీ జి శాపనయ్య – Average rent fix చేసినప్పుడు తక్కువగా ఉన్నదని, పంచాయితీ area ఉన్న చెరువును పంచాయతీకి యివ్వాలని పంచాయితీ బోర్డు ఒత్తిడి తీసుకొని రావడంవల్ల పంచాయితీ యిస్తపడితేనే యివ్వరాలెనని ఒక G O వచ్చినట్లుగా ఉన్నది అది నిజమేనా ? వృత్తి పట్టేవారికి preferance యిస్తారా ? ఆ G O ఉంటే రద్దు చేస్తారా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి – అవన్నీ యిప్పుడు off-hand గా చెప్పలేను పంచాయితీలనుంచి కూడ demand ఉంటుంది ఏదైనా tank ఉంటే అందులో చేపలు పట్టి పంచాయితీకి ఎక్కువ ఆదాయం సంపాదించుకోడానికి అవకాశం ఉంటుం దని చాల చోట్లనుంచి, especially coastal Districts నుంచి representation ఉన్నది A decision has to be taken in consultation with the Panchayats

శ్రీ టి వి ఎస్ చలపతిరావు (విజయవాడ-సౌత్) - ఈ Fisheries Societies కు మన ప్రభుత్వం కొన్నిలక్షల రూపాయలు సహాయం చేస్తున్నారు చాల సంతోషం, దాని ఫలితాలు కొన్నిటిలోనైనా evaluate చేసి fisheries societies members కు ఆర్థికంగా ఏమైనా అభివృద్ధి జరుగుతుందేమో ప్రభుత్వం పరిశీలించారా? లేకపోతే పరిశీలిస్తారా?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి – పరిశీలిద్దాము Wider scale పైన మనం కొన్ని స్కీమ్సు పెడుతున్నాము Rs 56 lakhs schemes పెడుతున్నాము Fourth plan కూడ coastal belt గాని వేరేచోటగాని అదనంగా పెట్టాలని, వారి ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచడానికి ప్రయత్నం చేస్తున్నాము కొంత active stage కి వచ్చిన తరువాత evaluation కూడ చేద్దామనే అభిప్రాయం,

శ్రీ సి హెచ్ మల్లిఖార్జున (ఎల్లవరం) - ఆంధ్ర ప్రాంతంలో గిరిజన ప్రాంతాలలో చేపపిల్లలను ఉచితంగా యిచ్చే ఏర్పాట్లు ఉన్నవా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి – చేస్తున్నారు అక్కడక్కడ యివి ఉన్నాయి, Finger-lings అని అంటారు Supply చేస్తున్నారు

*Unhealthy Locality Allowance to Employees at Muthukur*

176—

* 1150 (5156) Q —*Sri S Vemayya* (*Put by Sri M Pitchayya*) —Will the hon Minister for Finance and Co-operation be pleased to state

(a) whether it is a fact that the Government discontinued the payment of unhealthy lacality allowance to the personnel working at Muthukur of Nellore district with effect from 1st September 1962 ,

(b) if so, the reasons therefor, and

(c) whether it is a fact that Muthukur Coastal area is an unhealthy locality ?

*Sri K Brahmananda Reddy* —(a)—Unhealthy locality Special pay was never paid to employees at Muthukur and as such there is no question of its discontinuance from 1-9-1962

(b) Does not arise.

(c) No

*Public Debt Position of the State*

177—

* 1156 (5208) Q —*Sri A SarveswaraRao* —Will the hon Minister for Finance and Co-operation be pleased to state

(a) the total public debt position of the State as on 31st March 1963 together with the interest thereon, and

(b) the amount of loan due from the State Government to the Central Government by the end of March 1963 and the amount of interest due thereon ?

*Sri K Brahmananda Reddy* —(a) The total public debt liability of the State Government including loans received from the Central Government as on 31-3-1963 was Rs 290 69 crores and the total amount paid as interest on the Public Debt in 1962-63 was Rs 7 72 crores

(b) The amount of loan due from the State Government to the Central Government as on 31-3-1963 was Rs 222 29 crores and this Government have paid during the year 1962-63, Rs 5 02 crores towards interest on these loans

శ్రీ ఎ సర్వేశ్వరరావు – అప్పులబాధ చాల ఎక్కువగానే కన్పిస్తున్నది Will the Government be pleased to examine whether we can pass a Debt Relief Act so that we can be relieved of this great burden ?

(No answer)

శ్రీ జె మల్లారెడ్డి – 1st March 1963 తరువాత ఈ సంవత్సరం తీసుకున్న అప్పు ఎంత ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి – ఈ సంవత్సరం taken loans, repaid loans అన్నిపోతే about Rs 33 crores ఉంటుంది అనుకుంటాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – ఇప్పుడు loans కు వడ్డీ exemption ఆడిగాము లేకపోతే interest యివ్వడానికి loan ఆడిగాము ఆ రెండింటిలో ఏ position ఎట్లా ఉన్నది ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి – నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు interest ఎక్కువ అయింది 4-1/2% వగైరా ఉన్నది ఇది ఎక్కువని మాకు స్కీము యిప్పుడే పూర్తికాదు, interest liability ఎక్కువ అవుతుందని, ఆ interest వరకు దానిని cover చేయడానికి loan యివ్వవలసిందని, లేకపోతే defer అయినా చేయవలసిందని request చేసినాము మొట్టమొదట five years వరకు ఒప్పుకున్నారు 1955 December లో మొదలు పెట్టాము 5 years తరువాత consider చేసి 1st April 1962 వరకు ఒప్పుకున్నారు Interest కూడ loans గా యిచ్చేటట్లుగా తరువాత examine చెసి, "Third Finance Commission వారు మా land revenue gap, interest liabilities వగైరాలు consider చేసి Rs 9 crores యిస్తున్నాము కాబట్టి దీనికి special గా ఇవ్వడం అయితే double advantage ఉంటుందని వారు reply యిస్తే మేము చెప్పినాము —Representation చేసినమాట వాస్తవమే అంతేకాదు మీరు consideration లోకి తీసుకోలేదు కాబట్టి reconsider చేయవలసిందని వ్రాసినాము ఉత్తర ప్రత్యుత్తరాలలో ఉన్నది

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య – ఇప్పుడు Provincial Government loans float చెయడ మనేది తీసివేశారు మొత్తం Central Government, loan float చేస్తున్నది దానిలో మన Government

ఈ share యిచ్చారా ? specificగా యింత amount అని earmark చేశారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి – వెనక ఒకసారి Central Government loan float చేశారు తరువాత States ను loan float చేసుకోమన్నారు పోయిన సంవత్సరం Central Government loan float చేసినప్పుడు previous year మన budgetలో Rs 11 crores or Rs 10½ crores వేసుకొన్నాము ఆంత మొత్తము యిస్తాము అన్నారు ఈ సంవత్సరం మళ్లీ యిది centralise చేయవలెనా లేక States ను loan float చేసుకోవలెనా అనేది Central Government యొక్క consideration లో ఉన్నది

శ్రీ టి వి ఎస్. చలపతిరావు – మొత్తం అప్పు Rs 290 69 crores అన్నారు Central Government యివ్వవ సింది 220 కోట్లు అన్నారు రు 70 కోట్లు మాత్రమే మనం ప్రజల దగ్గర నుండి అప్పు తీసుకున్నామా ? 7 70 crores interest కట్టాము అన్నారు ఇన్ని సంవత్సరాలుగా కట్టిన వడ్డీయా అది ? సంవత్సరానికి ఎంత వడ్డీ మొత్తం అప్పుమీద చెల్లిస్తున్నాము

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి – చెప్పానుగదా ! Interest 7 72 crores అని చెప్పాను పోయిన సంవత్సరం Rs 5 02 అని చెప్పాను

శ్రీ టి. వి. ఎస్ చలపతిరావు – ఇన్ని సంవత్సరాలుగా మొత్తంమీద కట్టిన వడ్డీయా, లేక ఒక సంవత్సరానికి అంత కడుతున్నామా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి – సంవత్సరానికి

శ్రీ యన్ ప్రసాదరావు —మంత్రిగారు చెప్పిన ప్రకారం యీ 291 69 కోట్లలో మూడవ ప్రణాళికాంతమలోగా మన రాష్ట్రప్రభుత్వం ఎంత తీర్చవలసి ఉంటుంది ? క్రమంగా ఎంత ఎమవుంట్ డ్యూ అవుతూ ఉంటుంది మూడవ ప్రణాళికాంతములోగా ఎంత తీర్చడమవుతుందో మంత్రిగారు చెప్పగలరా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —ప్రస్తుతం నా వద్ద ఆ సమాచారం లేదు. అయితే ఒక విషయం ఉదాహరణకు - నాగార్జునసాగర్ లోనకు సంబంధించిన లోన్ తీసుకోండి- ఇంటరెస్టు అలా వుండగా– అసలు మొత్తం అసలును నలభై సంవత్సరాలలో 21వ సంవత్సరంనుండి pay చేయవచ్చునని కండిషన్ వున్నది అయితే ప్రతి సంవత్సరం ఎంత పే చేస్తున్నామనే సమాచారం నా వద్ద లేదు

శ్రీ కె యల్. నరసింహారావు (ఎల్లందు) —మంత్రిగారు ప్రశ్నలో (ఎ) భాగానికి సమాధానం 290 కోట్ల 69 లక్షలు అని చెప్పారు రెండవ భాగానికి 22 కోట్ల చిల్లర అని చెప్పారు ఆ 22 కోట్లు దానిలో కలిపి వున్నవా, లేక వేరు వేరుగా యివ్వవలసినవా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి —వేరే కాదు దాంట్లో చేరినవే సెంట్రల్ గవర్న మెంటునుండి తీసుకున్నవి, తతిమ్మా ఓపెన్ మార్కెట్ లోన్స్- ఇదివరకు సైజాం వద్దనుండి హైదరాబాద్ గవర్న మెంటు తీసుకున్న లోన్ మొదలైనవి వున్నవి అలాగే రిజర్వ్ బ్యాంకు floating debt వున్నది

*Site for Polytechnic School at Srikakulam*

178—

* 1314 (3587-K) Q —*Sri A Tavitayya (Put by Sri P Gunnayya)* —Will the hon Minister for Education be pleased to state

(a) whether the Government have acquired site for the Polytechnic School at Srikakulam, Srikakulam district, and

(b) if so, when the construction work of the said school will be taken up and when it will be completed ?

*The Minister for Education (Sri P V G Raju)* —

(a) Yes, Sir

(b) Necessary action is being taken to sanction the estimates for the construction of permanent buildings to the Polytechnic The Land Acquisition Officer has passed the award relating to the acquisition on 5th October 1963 The construction work is likely to be taken up as soon as possession of the land is taken It is not possible to say now as to when the construction work will actually be completed It will be completed as early as possible

శ్రీ పి. గున్నయ్య —అధ్యక్షా, పూజ్యులు మంత్రిగారిని తెలుగులో సమాధానం ఇవ్వవలసినదిగా చెప్పండి.

మిస్టర్ స్పీకర్ ——మీకు ఇంగ్లీషు వచ్చునా

శ్రీ పి. గున్నయ్య ——కొద్దిగా వచ్చునండి, మహారాజావారి ఇంగ్లీషు తెలుసుకొనడం కష్టం

శ్రీ పి వి జి రాజు ——ఎ) అవును

బి) ల్యాండ్ రెవిన్యూ ఆఫీసర్ గారు అక్టోబర్ అయిదవ తేదీన యీ కేసును పూర్తిచేసి వున్నారు లాండ్ ఎక్విజిషన్ ప్రొసీడింగ్స్ అయిపోయి వున్నవని తెలిపారు

శ్రీ పి గున్నయ్య ——ఇది జిల్లా హెడ్ క్వార్టర్స్ పైగా మాది చాలా వెనుకబడిన జిల్లా ఏ తేదీన యీ పని ప్రారంభించబోతున్నారో మంత్రిగారు చెబుతారా ?

*Sri P V G Raju* It will be started immediatly

మిస్టర్ స్పీకర్ ——తెలుగులో చెప్పండి

శ్రీ పి వి జి రాజు ——కన్‌స్ట్రక్షన్ త్వరలో జరుగుతుంది.

## *Girls Polytechnics*

179—

* 392 (4461) Q —*Sri A P Vajravelu Chetti* —Will the hon Minister for Education be pleased to state

(a) how many Girls Polytechnics are there in the State, and

(b) their present strength ?

*Sri P V G Raju* —(a) Two, Sir

(b) (1) Girls Polytechnic, Kakinada

| First year | Second year |
|---|---|
| 115 | 74 |

(2) Girls Polytechnic, Hyderabad (Private)

| First year | Second year |
|---|---|
| 160 | 119 |

*Sri M Pitchayya* Mr Speaker Sir, May I know the precentage of passes among the girl students.

*Sri P V G. Raju* It is only two years since we started The first examination has not yet been held Let it be held

శ్రీ జి బాపనయ్య —పాస్ అయిన విద్యార్థులకు వెంటనే ఉద్యోగం చూపించే ప్రణాళిక ఏదియినా ప్రభుత్వంవద్ద వున్నదా ?

*Sri P V G Raju* They have not yet finished the course. There are two courses that are being held One in Commercial Practice like Stenography and typing, then there is the course in architecture i e, designing of houses and furniture and things like that and then there is institutional management, business administration and management and how to keep accounts I cannot say how they will be employed They must pass the examinations and then only we can tell

శ్రీ సి హెచ్ మల్లికార్జున —త్వరలో యీ గరల్స్ పాలీటెక్నిక్ పెంచడానికి ప్రభుత్వం ఆలోచిస్తున్నదా, అయితే అందుకు ఏమి ఏర్పాట్లు చేస్తున్నారు ?

*Sri P V G Raju* No proposal now, Sir. We want to see how they work and how far they are successful and then we will take more in the Forth Plan

శ్రీ కె గోవిందరావు (అనకాపల్లి) - ఈ పాలిటెక్నిక్స్‌లో పాస్ అవుతున్న విద్యార్థులకు అప్రెంటిస్‌షిప్ దొరకడం, తరువాత ఉద్యోగం దొరకడం చాలా కష్టంగా ఉన్నది కనుక, ప్రభుత్వంవారు పాస్ అయినవెంటనే అప్రెంటిస్‌షిప్ ఆ తరువాత ఉద్యోగం స్థిరపరిచేటందుకు ఒక స్కీమ్ వేస్తారా ?

*Sri P V G Raju* This is only Women's Polytechnic, Sir, This has nothing to do with Men's Polytechnic There is no question of apprenticeship. It has nothing to do with industries after their passing the examinations They have to pass, It is a complete course. It has nothing to do with industries as such

శ్రీ కె సత్యనారాయణ —గుంటూరు కలెక్టరుగారు గుంటూరులో సైక్లోరియట్ కోర్సులవంటివాటిని పాలిటెక్నిక్స్‌లో చెప్పేవాటిలో ఒక భాగంగా ప్రారంభించాలని ప్రభుత్వాకేమైనా రికమెండ్ చేశారా ?

*Sri P V G Raju* I want notice I do not know about Guntur Collector

*Establishment of Centres of Advanced Study*

180—

* 460 (4845) Q —*Sri Tenneti Viswunatham* —Will the hon Minister for Education be pleased to state

whether the Central Government propose to establish centres of advanced study in any of the Universities in Andhra Pradesh. for Radio-Wave Propagation, Radio-Astonomy, Theoretical Physics, Astro Physics, Organic Chemistry and Pure Mathematics ?

*Sri P. V G Raju* The Central Government has not proposed to establish centres of advanced study in any of the Univercities in the State in (1) Radio Wave Propagation (2) Radio Astronomy (3) Theoretical Physics (4) Astro Physics (5) Organic Chemistry or (6) Pure Mathematies But the University Grants Commission proposes to establish a cen re for advanced study and research in Optional Astronomy at the Osmania University, Hyderabad

శ్రీ తెన్నేటి విశ్వనాథం —ఇతర యూనివర్సిటీలలో ఎక్కడైనా ఎస్టాబ్లిష్ చేయడానికి కేంద్రప్రభుత్వంవారు ప్రపోజ్ చేశారా ?

*Sri P V G Raju* —There are some courses in other Universities but in our Universities they have not established it Only Optional Astronomy will be established in Osmania University and the others are being established in the other Universities in the country

*Assistance to the Individual Research Workers in Science Subjects.*

181—

* 462 (4847) Q —*Sri Tenneti Viswanatham* —Will the hon. Minister for Education be pleased to state

(a) whether the Government have any scheme to provide suitable assistance to individual research workers in science subjects, and

(b) if so, what are the particulars of the scheme ?

*Sri P V. G Raju* —(a) No, Sir.

(b) Does not arise

*Misuse and Illegal Sale of Milk Powder*

182—

* 354 (4297) Q.—*Sri A Sarveswara Rao* —Will the hon Minister for Education be pleased to state

(a) whether there is any proposal with the Government to provide legislation for deterrant punishment for the persons indulging in misuse and illegal sale of milk powder and other gift commodities given by foreign countries for distribution among the poor and the needy, and

(b) if any such cases were brought to the notice of the Government during 1962-63 ?

*Sri P V. G Raju* —(a) Yes, Sir

(b) Yes, Sir

I may also say that we have just introduced a bill about three days ago.

శ్రీ కె లక్ష్మీనరసింహారెడ్డి (వరదన్నపేట) — ఈ చట్టం చేసేలోగా వారు అక్రమంగా అమ్ముకొని లాభపడటానికి అవకాశముంటుంది దానిపై ఇన్వెస్టిగేట్ చేసి, కఠినమైన శిక్ష వేయడానికి ప్రభుత్వం వెంటనే ఆలోచిస్తుందా ?

*Sri P V G Raju* -- Unless I am armed legally, I cannot take action Therefore, you can pass the bill in the House, tomorrow, if you like

శ్రీ ఎ సర్వేశ్వరరావు —ఈ సెషన్ మిగిస్తేలోపలనే యీ బిల్లును తీసుకురావడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుందా ? Will the Government be pleased to take steps to see that the Bill is made into law even in this Session only

*Sri P V G Raju* I have already introduced it. It is for the hon Speaker to give the time If you have time you can pass it

శ్రీ జె మల్లారెడ్డి —ఇటువంటి కేసులేమైనా వుంటే విచారించి వారిపై తగు చర్యలు తీసుకొనడానికి ఇప్పుడున్న ఫీనల్ కోడ్ సరిపోతుందనుకుంటాను కనుక మళ్ళీ వేరే చట్టం దేనికి ?

*Sri P V G Raju* We are not legally justified, now under the present law Therefore we have introduced the bill

శ్రీ సి భాల్‌రెడ్డి (పులివెందల) --మనకు పాలు సమృద్ధిగా వున్నవని యీ మధ్య వ్యవసాయశాఖామంత్రిగారు ఒక ప్రశ్న సందర్భంలో చెప్పారు అటువంటప్పుడు యింకా యీ పాలపొడి అవసరమేమి వున్నది ? దీనిని దుర్వినియోగం చేయడం దేనికి ?

*Sri P V G Raju* Yes Sir, I think so

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —మంత్రిగారు 'yes' అనేదానికి అర్థం ఏమిటి ?

మిస్టర్ స్పీకర్ —'necessary' అని

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య .—పాలు ఎక్కడబడితే అక్కడ సమృద్ధిగా ప్రవహిస్తున్నాయని వ్యవసాయమంత్రిగారు చెబుతున్నారుగదా మరి యీ పాలపొడి అవసరమేమిటని వారు అడుగుతున్నారు.

*Sri P V G Raju* —It is 'Yes' for the particular programme of CARE mid-day meals programme and UNICEF programme We must distribute according to our programme I have nothing to do with the Agricultural Minister He may have a different programme

*Mr Speaker* The point is, instead of distributing milk powder, you can well distribute fresh milk Where is the need for distributing milk powder when there is enough of fresh milk. That is the question

*Sri P V. G Raju* We cannot do it How can we distribute milk, Sir That is the question

*Hospital in Tanuku town*

183—

* 225 (3511) Q —*Sri Y Satyanarayana* —Will the hon Minister for Health and Medical be pleased to state

(a) whether the Government propose to to upgrade the hospital in Tanuku town, West Godavari district into a District Headquarters Hospital, and

(b) if so, when ?

*The Minister for Health and Medical* (*Sri Y Sivarama Prasad*) —(a) The answer is in the negative There is one District Head-quarters Hospital at Eluru, West Godavari District It is not possible to have two District Headquarters Hospitals in one District

(b) Does not arise

*Local Fund Hospital at Pulivendala*

184—

* 292 (3960) Q —*Sri C Bali Reddy* —Will the hon Minister for Health and Medical be pleased to state

(a) when did the Government take over the Local Fund Hospital at Pulivendla, Cuddapah district,

(b) whether the Government are aware of decaying condition of the buildings of the hospitals, and

(c) if so, what steps the Government have taken to improve the condition of the hospital ?

*Sri Y Sivarama Prasad* —(a) On 1-7-1959

(b) The answer is in the affirmative

(c) The buildings are being taken over by the Public Works Department and necessary minor repairs will be carried out hereafter

శ్రీ సి బాలిరెడ్డి —1959లో పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంటుకు తీసుకున్నారన్నారు ఇంతవరకు తయారుకాకుండా వుండడానికి కారణం ఏమిటి ?

శ్రీ వై శివరామప్రసాద్ —లోకల్ ఫండ్ డిస్పెన్సరీ లోకల్ అథారిటీస్ నుంచి ఆ ప్రాపర్టీ అంతా conveyance కాలేదు పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంటువారు ఆ బిల్డింగును చార్జిలోకి తీసుకొని రిపేర్సు మొదలుపెడతారు

శ్రీ వి వెంకటరెడ్డి (కమలాపురం) —లోకల్ ఫండ్ ఆయుర్వేద వైద్యశాలలన్నీకూడ సమితులకిచ్చారు ప్రభుత్వంనుంచి గ్రాంటులు యివ్వడానికి అనుమతి లేదు సమితి జనరలు ఫండ్సునుంచి ఖర్చుపెట్టుకోవాలంటే కొన్ని సార్లు వారికి జీతాలు యివ్వలేని పరిస్థితి, మందులు యివ్వలేని పరిస్థితి వస్తున్నది మొన్న రీజినలు కమిటీ కూడ సిఫార్సు చేసిందికాబట్టి ప్రభుత్వం గ్రాంటు యివ్వడానికి ప్రయత్నం చేస్తుందా ?

శ్రీ వై శివరామప్రసాద్ —దానినిగురించి ఆలోచిస్తాము

శ్రీ ఎం పిచ్చయ్య —తాలూకా కేంద్రాలలోవున్న హాస్పిటల్స్‌లో సున్నం కొట్టడంగాని, చెడిపోతే మరమ్మతులు చేయడంగాని లేదు ఎలక్ట్రిసిటీ సౌకర్యాలుకూడ లేవు క్రింద ఆపరేషను చేస్తుంటే బెత్తికలు పైనుంచి వచ్చి పడుతూ వుంటాయి మరమ్మతులు చేయించడానికి ప్రభుత్వం వెంటనే పూనుకుంటుందా ?

శ్రీ వై శివరామప్రసాద్ —మరమ్మతులు చేయించుతున్నాము. లోను లోవుండి హాస్పిటల్సులో ఎలక్ట్రిసిటీ లేకపోతే అటువంటివాటికి వెంటనే యివ్వాలని మొన్ననే ఆర్డర్సు జారీచేశాము

శ్రీ పి గున్నయ్య —తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సులోకి, జిల్లా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సులోకి పేషెంట్సు ఎక్కువగా వస్తున్నారు మంచాలు తక్కువగా వుంటున్నాయి ప్రభుత్వంవారు దయచేసి స్పెషలు గ్రాంటు యిప్పిస్తారా? రెండు రూపాయలకు ఒక మంచము దొరుకుతుంది కర్నూలులో కొత్తగా గుడారాలు వేసినప్పుడు చూచాము ఉష్ణం వచ్చినవారినికూడా డాక్టరులు యింటిదగ్గర పరీక్ష చేసి క్రింద ఎడుకోబెట్టుతున్నారు నేను రెండుసార్లు పేషెంటుగా వున్నప్పుడు అన్నీ చూచాను స్వల్ప ఖర్చుతో రోగులను బాగుచేయడానికి ఏర్పాటు చేస్తారా?

శ్రీ వై శివరామప్రసాద్ —కొద్దిఖర్చుతో రోగులబాధ తీర్చడానికి ఎప్పుడూ ప్రయత్నం చెస్తాము

*Government Hospital, Guntur*

185—

* 382 (4443) Q —*Sri A Sarveswara Rao* —Will the hon Minister for Health and Medical be pleased to state

(a) whether the operation theatres in Government Hospital at Guntur were air-conditioned

(b) whether it is a fact that operations were stopped by the doctors as they found it unsafe in summer to do it in the absence of air-conditioning,

(c) whether the Government received any communication from the hospital authorities regarding the difficulties in the matter,

(d) whether the third floor or new block or old out-patient block of the hospital is kept vacant for want of services of the Nurses, and

(e) whether the surgical ward is fitted with fans ?

*Sri Y Sivarama Prasad* —(a) The answer is in the negative

(b) No, Sir

(c) Representations have been made and they are under consideration of the Government

(d) There is no third floor in the new block or in the old out-patient block of the Government Hospital Building The second floor of the administration block was vacant till recently and it has been put into commission on 15-6-63 The vacant wards are also put to commission now

(e) The old Surgical Ward is not fitted with fans

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —పాత అవుట్ పేషెంట్ వార్డ్ కాళీగా వున్నది Strengthను 600 నుంచి 700 వరకు చేయడం జరుగుతోంది ఇంకా accommodation వున్నది ఇవ్వడానికి అవకాశం వున్నది నర్సుల సంఖ్య తక్కువగావుండి యిబ్బందిగా వుంటున్నది మంత్రిగారికి రిప్రజెంట్ చేశారు వారు వచ్చి స్వయంగా చూచినప్పుడుకూడ రిప్రజెంట్ చేయడం జరిగింది మంత్రిగారు దానినిగురించి ఆలోచిస్తారా ?

శ్రీ వై శివరామప్రసాద్ —పాత పేషెంటు వార్డులో వంకాలు లేవని చెప్పాను ఫాన్స్‌కోసంకూడ ప్రయత్నం చేస్తున్నాము నేరుచెళ్ళి చూచాను ఇంకొక వార్డుకూడ కమిషన్ చేశాము ఇదివరకు కాళీగా వున్నవాటినికూడా కమిషన్ చేశాము ఫాన్స్ యివ్వడానికి ప్రయత్నం జరుగుతోందని మనవిచేస్తున్నాను

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —హాస్పిటలు మొత్తంలో పేషెంట్సు ఎక్కువగా వుంటున్నారు ఆ ప్రపోర్షనులో నర్సులు లేరు చాల తక్కువమంది వున్నారు ప్రభుత్వానికి రిప్రజెంటు చేశారు మంత్రిగారు అక్కడకువచ్చి చూశారు, అక్కడకూడ రిప్రజెంటు చేయడం జరిగింది నర్సులను ఎక్కువ చేసే విషయం ఆలోచిస్తారా ?

శ్రీ వై శివరామప్రసాదు —అన్ని హాస్పిటల్సులోకూడ వున్న బెడ్స్ కంటే పేషెంట్సు ఎక్కువగా నే వుంటున్నారు ఈ హాస్పిటలు పరిస్థితికూడ అంతే. శాంక్షన్ strength 600, ఇప్పుడు 700 రెయిజ్ చేయాలని ఏర్పాటు జరుగుతున్నవి.

శ్రీ సి మల్లికార్జున —తూర్పుగోదావరిజిల్లా యల్లమరం తాలూకా అడ్డతీగెల హాస్పిటల్‌కు 1961-62లో 1500 రూపాయలు గ్రాంటు యిచ్చారు. 62-63లో 500 రూపాయిల గ్రాంటు యిచ్చారు మొదటి సంవత్సరం యిచ్చిన

దానికంటే తరువాత సంవత్సరం చాల తక్కువ యిచ్చారు దయచేసి ఏజెన్సీ ప్రజలకు మందులు ఎక్కువగా సప్లయిచేస్తారా ?

శ్రీ వై శివరామప్రసాద్ —ప్రశ్న గుంటూరు హాస్పిటలు గురించి అడ్డతీగెల హాస్పిటలుగురించి కావాలంటే సమాచారం తెప్పించవలసివుంటుంది కాబట్టి వేరే ప్రశ్నవేస్తే చెబుతాను

శ్రీ టి వి ఎస్. చలపతిరావు —గుంటూరు హాస్పిటలు ఆపరేషన్ థియేటర్ ఎయిర్-కండిషన్ చేయలేదని మంత్రిగారు సెలవిచ్చారు మన రాష్ట్రంలో ఏ జనరల్ హాస్పిటలు ఆపరేషన్ థియేటర్ నైనా ఎయిర్-కండిషను చేశారా ?

శ్రీ వై శివరామప్రసాద్ —కాకినాడ హాస్పిటలులో ఆపరేషన్ థియేటర్ ఎయిర్ కండిషన్ చేయబడింది

శ్రీ జి. బాపనయ్య ,—గుంటూరు హాస్పిటలు ఆపరేషన్ థియేటర్ ఎయిర్ కండిషన్ చేయలేదంటున్నారు అప్-టు-డేట్ గానైనా వుందా ? కొన్ని కేసులు సెప్టిక్ అవడం, ఆ థియేటర్ ఆగిపోవడం మంత్రిగారికి తెలుసా ?

శ్రీ వై శివరామప్రసాద్ —థియేటరు అప్-టు-డేట్ గానే వున్నది కొన్ని కేసులు ఎక్కడైనా సెప్టిక్ అయినాయేమో నేను చెప్పలేను స్టెరిలైజేషను మున్నగు చర్యలు తీసుకుంటారు

శ్రీ ఎం. పిచ్చయ్య —రెండు మూడు జిల్లాలలో చాలా ముఖ్యమైన హాస్పిటల్సులోనైనా ఆపరేషన్ థియేటర్ ను యిమ్మీడియట్ గా ఎయిర్ కండిషన్ చేయడానికి ప్రభుత్వానికి వున్న ఇబ్బంది ఏమిటి ?

శ్రీ వై శివరామప్రసాద్ —ఆర్థిక యిబ్బంది అంతకంటే ఏమీ లేదు సమకూడగానే చేస్తాము

శ్రీ ఎ సర్వేశ్వరరావు —ఎయిర్ కండిషను లేకపోవడంవల్ల కొన్ని ఆపరేషనులు ఆగిపోయాయనే వార్త వచ్చిందా, లేదా ? కనీసం యీ వేసవికాలంలోనైనా ఎయిర్ కండిషన్ చేస్తారా ?

శ్రీ వై శివరామప్రసాద్ —ఎయిర్ కండిషను కాకపోవడం వల్ల ఆపరేషనులు ఆగిపోలేదు కొన్ని రోజుల తరువాత చేయడానికి వీలుండేవి, వేడిలో చేయడానికి వీలుకానివి కొన్ని కేసులు పోస్టుపోన్ చేయబడ్డాయి మిగతావి జరుగుతున్నాయి దానినిగురించికూడ ప్రయత్నాలు జరుగుతున్నాయి

శ్రీ సత్యనారాయణ —ఆపరేషన్ థియేటరును ఎయిర్ కండిషను చేయడంఅవసరమని, ఆపరేషన్లు ఆపకపోయినా నష్టం అని డాక్టరులు సూచరించెండెంటుకు రిపోర్టు చేశారు వ్రాతపూర్వికంగా జరిగింది ఆ సంగతి ప్రభుత్వానికి తెలుసా ?

శ్రీ వై శివరామప్రసాద్ —తెలుసని చెప్పాను చేస్తామనికూడా చెప్పాను

శ్రీ కె. రాఘవులు —జనగాం తాలూకాలో ఒకే హాస్పిటలు వున్నది చెర్యాల అక్కడకు 30 మైళ్ళ దూరంలో వున్నది ఆ రెండుచోట్లకు ఒకేడాక్టరు వున్నాడు చెర్యాల హాస్పిటలుకు ఒక ప్రత్యేకి డాక్టరును పంపిస్తారా ?

శ్రీ వై శివరామప్రసాద్ —సెపరేట్ క్వెశ్చన్ వేస్తే చెబుతాను కాని చాలచోట్ల డాక్టర్ల కొరతవల్ల లేకపోవడం జరుగుతోంది కొద్ది రోజులలో ఆ కొరత తీరుతుంది, తప్పకుండా వస్తారు

శ్రీ టి కె ఆర్. శర్మ — సర్జికల్ వార్డులో ఫాన్ వేయలేదన్నారు గుంటూరు హాస్పిటలులో ఎక్జిస్టిటివుంటూ సర్జికల్ వార్డులో ఎందుకు లేదు ? దాని కేమైనా ప్రత్యేకకారణాలున్నాయా ?

శ్రీ వై శివరామప్రసాద్ —ఆర్థికమైన కారణాలే అని చెప్పాను ఓల్డు సర్జికల్ వార్డులోను, మిగతాచోట్ల వున్నది అక్కడకూడ వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

శ్రీ పి గున్నయ్య —తాలూకా హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సులో ఎయిర్ కండిషన్సు లేకుండానే ఆపరేషన్సు చేస్తున్నారు అవి పక్షెన్ అవుతున్నాయా ? గుంటూరు హాస్పిటలులో బ్రతికిన పిల్లలనే చనిపోయినవారిని పెట్టేచోట పెట్టడం వంటివి చాల ఎలిగేషన్స్ వస్తున్నాయి అవి ప్రభుత్వానికి మంచిదికాదు కాబట్టి పూజ్యులు మంత్రిగారు డాక్టర్ చలపతిరావుగారిని, శ్రీ తెన్నేటి విశ్వనాధం గారిని, శ్రీ సుందరయ్యగారిని— యీ ముగ్గురుని ఒక కమిటీగావేసి హెడ్ క్వార్టర్సు హాస్పిటల్సులోవుండే లోపాలను పరిశీలించి ఒక సంవత్సరంలోగా ప్రభుత్వానికి అందజేసేటట్లుచేస్తే బాగుంటుంది ఆ విధంగా చేస్తారా ?

శ్రీ వై శివరామప్రసాద్ —దీనికోసం స్పెషలు కమిటీ అవసరంలేదు లోపాలు వుంటే గౌరవ సభ్యులు ప్రభుత్వదృష్టికి తెస్తూనేఉన్నారు అట్లా తీసుకవస్తుంటే లోప్లు ఏమైనా వుంటే సరిచేస్తామని మనవి చేస్తున్నాను.

శ్రీ సి గంగిశెట్టి (అల్లవరం) —సెంట్రల్ డెల్టాకు ముఖ్యమైన అమలాపురంలో ఒకే ఒక హాస్పిటలు వున్నది. అక్కడ ఆపరేషనులుకూడా ఎక్కువగానే వున్నాయి ఆ ఆపరేషను థియేటరును ఎయిర్ కండిషను చేసే ఆలోచన వున్నదా?

శ్రీ వై. శివరామప్రసాద్ —ముందు జనరల్ హాస్పిటల్సులో, లీడింగ్ హాస్పిటల్స్‌లోనే ఎయిర్ కండిషను జరుగలేదు చిన్న హాస్పిటల్సు విషయము నెమ్మదిగా ఆలోచిస్తామని వినవి చెస్తున్నాను

శ్రీ టి వి ఎస్. చలపతిరావు —గుంటూరు జనరల్ హాస్పిటలులో bed strengthకు మించి admissions వుంటున్నాయని డాక్టర్లు పదేపదే రిపోర్టులు పంపుతున్నారు Bed strength పెంచడానికి ప్రయత్నాలేవైనా జరుగుతున్నాయా? ఎంతకాలంలో పూర్తి చేస్తారు?

శ్రీ వై శివరామప్రసాద్ —ఆరువందలనుంచి 750కు beds పెంచడానికి ఆలోచిస్తున్నామని ఇదివరకే చెప్పాను

శ్రీమతి రోడామిస్త్రీ (జూబ్లిహిల్స్) —అన్ని హాస్పిటల్సులోని operation theatresను air condition చేయాలనేది ఒక general policy పెట్టుకుంటే బాగుంటుంది కదా?

శ్రీ వై శివరామప్రసాద్ —తప్పకుండా బాగుంటుంది డబ్బువుంటే

*Block marketing of Controlled commodities*

186 –

* 985 (3811) Q –*Sri A Sarveswara Rao* —Will the hon Minister for Industries be pleased to state

the number of cases brought to the notice of the Govenment wherein the quotas of controlled commodities like stainless steel and other materials allotted to permit holders to develop small scale industries, are diverted to black market and sold during the years 1961-62 and 1962-63 and the action taken on them by the Government?

*The Minister for Industries (Sri M N Lakshminarasayya* —During the years 1961-62 and 1962-63, 32 cases

have been brought to the notice of the Director of Industries Department Investigation have been completed in ten cases and the remaining 22 cases are still under investigation Out of the ten cases investigated six cases proved false and the firms in the remaining 4 cases were suitably punished by stopping further allocations

శ్రీ ఎ సర్వేశ్వరరావు —Suitable punishment ఇచ్చాము, తరువాత cancel చేశాము అంటున్నారు ఇది చాలా ముఖ్యమైన material పరిశ్రమలకు చాలా ఆవసరం ఈ విధంగా misuse చేసి పరిశ్రమలకు నష్టం కలుగ చేసినవారిని గట్టిగా శిక్షించాడానికి చట్టంలో మార్పులు చేస్తారా ?

శ్రీ ఎమ్ ఎన్ లక్ష్మీనరసయ్య —చెప్పాను కదా – వారికి ఇచ్చే కోటాలు stop చేస్తున్నాము అని

శ్రీ ఎమ్ పిచ్చ య్య —శిక్షించబడినవారిలో ప్రభుత్వోద్యోగులున్నారా ఈ విధంగా బ్లాక్ మార్కెట్ జరగడానికి ప్రభుత్వోద్యోగుల సహకారం హెచ్చు స్థాయిలో లభిస్తోంది కాబట్టి దానిని అరికట్టడానికి ఏమైనా చర్యలు తీసుకుంటారా ?

శ్రీ ఎమ్ ఎన్ లక్ష్మీనరసయ్య — ప్రభుత్వోద్యోగులున్న విషయం ఏమీ లేదు బ్లాక్ మార్కెటు కొంత జరుగుతోంది, misuse అవుతోందని నోటీసు లోనికి వచ్చినతరువాత చర్య తీసుకున్నాం అంటే కోటాలు ఆపుచేయడం వగైరాలు చేసాము ప్రభుత్వోద్యోగులు involve అయినారని ఒప్పుకోను

శ్రీ వి సత్యనారాయణ —మూడు కేసులు రుజువైనవని పర్మిట్లు ఇవ్వడం ఆపామని అన్నారు అంతవిలువైన సామానులు బ్లాక్ మార్కెటులో అమ్మారని రుజువైనపుడు పర్మిట్లు ఆపివేయడం మాత్రమే కాకుండా ఆదనంగా జరిమానావేసి వసూలుచేయడానికి వీలులేదా ?

శ్రీ ఎమ్ ఎన్ లక్ష్మీనరసయ్య —ఎంత quota misuse చేసారో details నావద్ద లేవు వాటికి suitable punishment allocation stop చేయడమే, furtherగా business stop చేయడం

శ్రీ కె రాజమల్లు (చిన్నూర్) —కొన్ని cases ఇదివరకే investigate చేస్తామని అన్నారు వారిపేర్లు చెబుతారా ? బ్లాక్ మార్కెటులో stock

రోజురోజూ పెరుగుతోంది తొమ్మిది, పదివేలు బస్తాలనైనా ఇవ్వడానికి వారు సిద్ధంగా ఉన్నారు రాత్రిపూట లారీలలో ఎంతైనా తీసుకపోవడానికి దొరుకుతోంది వారివద్ద stock పెరగడానికి కారణం ఏమిటి ?

శ్రీ ఎమ్ ఎన్ లక్ష్మీనరసయ్య — పేర్లు వివరాలు నావద్దలేవు ఎక్కడో తెచ్చుకుని బ్లాకుమార్కెట్ చేస్తూనే ఉన్నారు దానిని అరికట్టడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి

శ్రీ ఎన్ ప్రసాదరావు —Controlled commodities బ్లాక్ మార్కెట్ చేస్తున్నారని కొన్ని cases ప్రభుత్వదృష్టికి వచ్చాయని కొందరిని ప్రభుత్వం శిక్షించింది అని అంటున్నారు లైసెన్సు రద్దుచేయడమే కాకుండా అదనంగా శిక్షపడ్తేతప్ప ఈ జాడ్యం వదలే అవకాశం లేదు ప్రభుత్వం ఆలోచిస్తుందా?

శ్రీ ఎమ్ ఎన్ లక్ష్మీనరసయ్య —శిక్ష వేయటానికి హక్కు ఉన్నదో లేదో legalగా examine చేయాలి Industries Department వారు కోటాను stop చేస్తున్నారు

శ్రీ టి వి ఎస్ చలపతిరావు —రుజువైన ఆరు కేసులలో పర్మిట్లు రద్దుచేయడమైనది కోర్టులో Prosecute చేశారా ?

శ్రీ ఎమ్ ఎన్ లక్ష్మీనరసయ్య —Prosecute చేయలేదు Further allocation stop చేసినట్లు ఉన్నది

శ్రీ జి సి వెంకన్న —22 కేసులు ఇన్క్వయిరీ చేయాలన్నారు అందులో ఏ ఏ కేసులలో ఎంతెంత property పోయిందో సెలవిస్తారా ?

టినీకూడా యెంతో దూరంగా వున్నటువంటి Munsif Courtలకు రానక్కర లేకుండా పంచాయితీలకు యిచ్చాము మొట్టమొదట పంచాయితీబిల్లు 1938లో Composit Madras Stateలో యేర్పాటు చేసుకున్నాం చిన్నచిన్న గ్రామాలకే పంచాయితీ అధికారం యిచ్చే వుద్దేశం మాకుకూడా వున్నమాట వాస్తవమే కానీ యిప్పుడు యేమిచేశారంటే న్యాయపంచాయితీలని చెప్పి న్యాయశాస్త్రంతో సంబంధం లేనటువంటివారిని న్యాయపంచాయితీలకు యెన్నుకునేట్లు యీ బిల్లులో రూపొందించారు న్యాయశాస్త్రంలేమీద వారికి నమ్మకం లేదు న్యాయంమీద కూడా నమ్మకం లేదు ప్రతిదానికీ కూడా qualification వుండాలి కాని న్యాయపంచాయితీలకుమాత్రం qualificationsతో సంబంధం లేకుండా elections పెట్టడం అన్యాయం న్యాయశాస్త్రం తెలిసినవారిని యెన్నుకున్నట్లయితే బాగుంటుంది కాని న్యాయశాస్త్రంతో సంబంధం లేనటువంటివారిని న్యాయపంచాయితీలకు నియమిస్తే చాలా కష్టం అయిపోతుంది గ్రామాలు తగవులాటకు గ్రామాలలో కక్షలు సాధించుకోడానికి మూలం అవుతుందేగాని మరొకటికాదు న్యాయం అనేటటువంటిది న్యాయస్థానాలకు పార్టీ కక్షలతో సంబంధం లేకుండా వుండాలి దీనిని గురించి ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు యీవన్నందీకూడా ఒప్పుకున్నటువంటిది ప్రజలకు అందుబాటులో వుండేందుకు న్యాయస్థానాలకు కొన్ని powers తప్పకుండా యేర్పాటు చేయవలసినదే కాబట్టి 7, 8 పంచాయితీలకు కలిపి ఒక court ఏర్పాటు చెసుకోవాలి ఆ court అధిపతులు మాత్రం Law Degree పొందినటువంటి Advocate అయివుండాలిగాని అసలు lawతో సంబంధం లేనటువంటివాళ్ళను న్యాయస్థానంలో స్థానం యేర్పాటు చేయడం అనేపద్ధతిని Government మానుకోవాలని మనవిచేస్తున్నాను ఇప్పుడు నేను ఒక కొత్తమాత్రం చెబుతున్నాను మంత్రిగారు వినినట్లయితే బాగుండును న్యాయస్థానాల యేర్పాటులో ప్రజలకు కోర్టులోనే న్యాయం చేకూర్చడం మంచిది అనే మీ అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను చిన్న చిన్న వ్యవహారాలు అన్నీకూడా అక్కడనే settle అవడం మంచిదని మీతో ఏకీభవిస్తున్నాను కానీ law తెలియనటువంటివారిని elections లో నిలబెట్టి న్యాయస్థానాలకు పంపడం అనేది చాలా పొరబాటని వా అభిప్రాయం ఇప్పుడు యేర్పాటు చేసుకున్నటువంటి 6, 7 పంచాయితీలకు కలిపి ఒక law degree వున్నటువంటి ఒక judgeని appoint చేసుకునే power

ఆ presidentsకు యిచ్చినట్లయితే చాలా బాగుంటుంది ఒక 7 పంచాయితీలు వున్నాయనుకోండి ఏడు పంచాయితీల presidents ఒక selection committeeగా ఏర్పడి law degree ఉన్నటువంటి ఒక advocateని judgeగా ఏర్పాటు చేసుకున్నట్లయితే యీ powers కాకుండా మరికొన్ని powers యిచ్చినా తప్పులేదు లేకపోతే మనం యిప్పుడు యిచ్చే powersనుబట్టి, బిల్లులో వున్నటువంటి law qualifications లేనటువంటివారికి యీ powers అన్నీ యిచ్చినట్లయితే గ్రామంలో బుర్రలు బ్రద్దలుగొట్టుకునే స్థితి వస్తుంది. న్యాయం అనేది న్యాయస్థానాలలోమాత్రం వుండదు

కొంచెం దీర్ఘముగా ఆలోచించవలసి ఉంది ఈ కారణములచేతనే నేను మనవిచేసేది, బిల్లులో ఉన్నటువంటి విధానాలకు హెచ్చుమార్పులు లేవుకాబట్టి కొత్తగా ఉన్నటువంటివే మనవిచేశాను మొదటినుంచి సమ్మైజ్ చేస్తాను మొదటలో గ్రామంలో ఎలెక్షన్ విషయం చెప్పాను వార్డులుగా విడిదీయటం మానివేసి మొత్తం అంతకు ఎలెక్షన్ చేసుకొని ఆ ఎలెక్షన్‌లో మొదట వచ్చినటువంటివానిని ప్రెసిడెంటుగాను, రెండవవానిని ఉపాధ్యక్షునిగాను చేసుకోవలసినదని ఒక సూచన కాన్‌ఫిడెన్స్ విషయమైన గవర్నమెంటుకు పవర్స్ ఉన్నాయి పంచాయితీ ప్రెసిడెంటును తీసివేయడానికి గవర్నమెంటుకు ఎవర్ అంటే నా అభిప్రాయం మినిస్టర్‌కు పవర్ అని అంతేకాని ఆఫీసర్‌కు కాదు Elected officerను, paid officer ఎన్నడూ తీసివేయడమనేటటువంటి పద్ధతిని ఘనము ప్రోత్సహించకూడదని మనవి చేస్తున్నాను అందువల్ల no-confidence motionను move చేసే అధికారం వాళ్లకే ఉంచండి ఒక్కొక్కప్పుడు ఏదైనా మిస్ బిహేవియర్ ఉన్నట్లయితే గవర్నమెంటు ఆతనిని remove చేయడానికి పవర్‌మాత్రం ఉంచుకోండి Officerకు డెలిగేట్ చేయడం ఎంతమాత్రం తీసుకోవద్దని మనవిచేస్తున్నాను నా పద్ధతి ప్రకారంగా మీరు పంచాయితీ రాజ్యం establish చేయాలనేటట్లయితే సమితులు, పరిషత్తులు లేకుండా చేయాలి అది చాలా పెద్దసమస్య ఇప్పుడు ఇంగులో మీరు ఆలోచిస్తారో లేదో తెలియదుకాని ఇది మీముందు పెట్టటం నా బాధ్యత చివరకు నేను చెప్పినటువంటి కారణాలవల్ల లా డిగ్రీతో సంబంధం ఉన్నటువంటివారిని జడ్జీలుగా ఆక్కడ వేయవలసినదని, ఎలెక్షన్ పద్ధతి మానుకోవలసినదని నాయొక్క సూచన

శ్రీ టి హయగ్రీవాచారి (ధర్మసాగర్) — అధ్యక్షా, చాల సంవత్సరముల తరువాత ఈ పంచాయతీ బిల్లులోపల మార్పులు తేవాలని అనుకొంటుండగా ఇప్పుడు తీసుకొని వచ్చినందుకు చాల సంతోషము ఈ పంచాయతీబిల్లు తెలంగాణా లోపల మద్రాసు లోపల వివిధ రూపములలో చాల కాలము నుంచి అమలులో ఉండి, అందులో వున్న లోపాలు సవరించాలని చెప్పి చాల కాలము నుంచి అనుకోవడం జరుగుతున్నది ఈ లోపాలన్నిటిని దూరముచేసే దాని కొరకు ఈబిల్లులో ప్రొవిజన్స్ పెట్టినారని అనుకొంటున్నాను అయినా అనుభవంలో కనుపించే కొన్ని ఇతర లోపాలను తొలగించే దానికొరకు ప్రయత్నించడంలో మంత్రిగారు అనేక అంతస్తులలో అనేక మందితో చర్చించి సెలెక్ట్ కమిటీలో, రీజినల్ కమిటీలో, తరువాత ఇతరసభ్యులతోటి విపులంగా శ్రద్ధతోటి చర్చించి తీసుకొని వచ్చినందుకు నేను వారిని అభినందిస్తున్నాను అయినా అనుభవములో కనుక కొన్నిలోపాలు ఉన్నట్లయితే వాటినిసవరించుకోవచ్చు ఒకనాడే సరిచేసుకొంటారని కాదు ఇది ఆసాంతమని కాదు ఎప్పుడూ కూడ పరిపూర్ణం అని చెప్పడానికి వీలులేదు మన అవసరాన్ని బట్టి పరిస్థితులనుబట్టి వీటిని అప్పుడప్పుడు సవరణ చేసుకోవచ్చు అయితే ఈ ప్రజాస్వామ్యంలో మన జనరల్ ఎన్నికలలోగాని, లేక పంచాయతీ ఎన్నికలలోగాని, మరే ఎన్నికలలోగాని, ఎన్నికల విధానానికి చాల ప్రాముఖ్యత ఉన్నది ఎన్నికలు సక్రమముగా జరిగినట్లైతే, ఎన్నికలు నిర్వహించే అధికారులు సరైనవారు కనుక అయినట్లైతే ఆ వ్యవస్థ చాలకాలము నిలుస్తుంది ప్రజామోదం పొందుతుంది అనడంలో సందేహంలేదు ఇప్పుడు మనకు జనరల్ ఎలక్షన్స్ 3 పర్యాయాలు జరిగినవి అన్ని పార్టీలవారు కూడ చాల వరకు నిష్పక్షపాతంగా జరిగాయని—అక్కడక్కడ కొన్నిలోపాలుండవచ్చునని — చెబుతూ ఈ ఎన్నికల విధానాన్ని చాలమంది హర్షించినారు అదేవిధముగ ఈవాళ ప్రజాస్వామ్యానికి పునాది అయిన ఈ పంచాయతి కమిటీల ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిపించడానికి ఒక వ్యవస్థ కావాలి అయితే జనరల్ ఎన్నికలలో అక్కడక్కడ లోపాలు ఉన్నాయికదా అని అనవచ్చు ఎక్కడో కొద్దిగా పొరబాటు జరిగినప్పటికైనా ఎక్కువమంది హర్షించేటట్లు జరిగినవికాని, ఈవాళ పంచాయతీ ఎన్నికలు జరుగడానికి వ్యవస్థ సక్రమంగా లేదనినా సందేహం ఆ సందేహం మాత్రం జనరల్ ఎన్నికలలో ఎంతమాత్రం లేదు ఈ పంచాయతీ ఎన్నికలకు ప్రత్యేకంగా ఎలెక్షన్

కమిషనర్ ఏవిధముగా జనరల్ ఎలక్షన్స్ కొరకు చేయబడ్డారో అదే విధముగా ఉండాలని కొంతమంది యొక్క అభిప్రాయం ఆంధ్రప్రదేశ్ రీజియనల్ కమిటీలో ఈ విషయం చర్చించబడి ప్రభుత్వానికి ఈ సూచన ఇవ్వబడినది ఇంకా ఒక నిర్ణయానికి రావడం జరుగలేదు ఎలక్షన్ను ప్రత్యేకంగా ఎలక్షన్ జరిపే అధికారులు వేరే ఉండాలని అనేదానికి కారణం ఏమిటంటే, ప్రభుత్వంయొక్క అధీనంలో కనుక ఎన్నికలు జరిపే అధికారులు ఉన్నట్లైతే ఆ ఎన్నికలు సక్రమంగా, నిష్పక్షికంగా జరుగుతాయని చెప్పటానికి నాకు మాత్రం సందేహంగా ఉన్నది ముఖ్యంగా రెవిన్యూ అధికారులకు ఇందులో ఎలెక్షన్ అధికారులుగా చేయడం జరుగుతుంది ఇప్పుడు మనము అనేక పంచాయతీ ఎన్నికలలో, నో-కాన్ఫిడెన్స్ మోషన్ పెట్టినప్పుడుగాని, లేక ప్రెసిడెంటు ఎన్నికల విషయం వచ్చినప్పుడుగాని, లేకుంటే ఇతర ఎన్నికలు జరిగినప్పుడు కాని ఎప్పుడు ఎక్కడ నుంచి స్టేఆర్డర్స్ వస్తాయో ఎప్పుడు ఏ అధికారులకు ఇష్టముంటే ఎవరి ఒత్తిడి పైన ఉంటే ఆ ఎన్నికలు ఆగిపోతాయో తెలియకుండా ఉన్నది అనేక పర్యాయములు ఈనాడు ఎన్నికలు జరుగుతాయని అక్కడకు వెళ్ళిన తరువాత ఆ అధికారి రాకపోవడం జరుగుతున్నది ఇందుకు కారణాలేమని అడిగేవాడు ప్రశ్నించేవాడు ఉండడు ఎందుకంటే ఎక్కడనుంచో పైనుంచి ఎవరైనా ఒక అప్లికేషన్ కనుక తీసుకొని వచ్చి ఏ మంత్రిగారి దగ్గరకో ఏసెక్రటరీగారి దగ్గరకో వస్తే కారణం లేకుండా కూడా స్టే ఇవ్వడం జరుగుతుంది అందుకొరకే నా అభిప్రాయం ఏమిటంటే ఈఎలక్షన్స్ ప్రభుత్వం అధీనంలో లేకుండా ప్రత్యేకంగా ఎలెక్షన్ కమిషన్ ఒకటి ఏర్పాటు చేయాలని చాల కాలం నుంచి ఉంది ఆది ఉంటేనే బాగుంటుందని అనుకొంటాను లేకపోతే ఈవాళ ప్రజాస్వామ్యం గురించి చాల బాగా చెప్పుకొని, ఈ పంచాయతీ రాజ్యం ఈ ప్రజాస్వామ్యానికి పునాది అని చెబుతూ, వికేంద్రీకరణ కావాలని చెప్పి దేశంలో నవచైతన్యం బాగా కలిగించాలి గ్రామాలు అభివృద్ధి కావాలి గ్రామాలలో ఉండే జనబాహుళ్యానికి ఎక్కువ సౌకర్యాలు జీవనస్థాయి కలిగించాలని అనుకొని తరువాత వారికి అవకాశాలు కలిగించాలి వారికి స్వయంకృషి కొరకు స్వయం ఆలోచన కొరకు వారికి మనము అవకాశం కలిగించాలన్నప్పుడు ఈ ఎలక్షన్ లోపల కనుక ప్రమేయం ఉంటే, దోక్యం కనుక ఉన్నట్లైతే ఆ ప్రజాస్వామ్యంలో, ఆ ఎన్నికల విధానం సక్రమంగా ఉండదనుకొం

టాను తిరువాత వ్యవస్థ సక్రమంగా ఉండదు అందుకనే పదేపదే ఈ విషయాన్ని ఎక్కువగా మనవి చేశాను ఎన్నికలు సక్రమంగా జరిగితేనే కాని ప్రజాస్వామ్య వ్యవస్థ సక్రమంగా ఉండదు ఎలెక్షన్ కమిషన్ వేరే ఏర్పాటు కావాలని చెప్పి నేను సూచిస్తున్నాను

తరువాత ఈ గ్రామాలలో ముఖ్యంగా గ్రామాలలో పంచాయతీ కమిటీలు కానివ్వండి మునిసిపాలిటీలు కానివ్వండి, కన్‌స్ట్రక్షన్ విషయంలో చాల పేచీలు ఉంటాయి అన్నిటికన్న ఎక్కువ పెద్దసమస్య ఈవాళ ఈ నిర్మాణం గురించి ఇందులో ఈ పంచాయతీ బిల్లులో 100 నుంచి 107 సెక్షన్స్ ఏవైతే నిర్మాణం గురించి చేర్చబడ్డాలో అవి కేవలం పబ్లిక్ రోడ్‌పైన నిర్మాణం జరిగినప్పుడుకాని లేకుంటే పబ్లిక్ రోడ్‌పైన మోరీ కడితేకాని, లేకుంటే ప్రొజెక్షన్ వస్తేకాని, లేకుంటే ఇల్లు గాని, ఒక నిర్మాణం గురించి మాత్రం ఇందులో ఏమి చెప్పబడలేదు ఎంతవరకైతే ఒకఇల్లు నిర్మాణం కొరకుగాని, గుడిసేకానివ్వండి గోడపెట్టుకొనే కొరకు అనుమతి తీసుకోవాలని చెప్పి అందులో చేర్చకపోతే అందులో చాలచిక్కులు కలుగుతాయి ఈవాడు పట్టణాలలో, గ్రామాలలో పల్లెలు చేర్చినపుడు కేవలం పంచాయతీ ప్రాపరిటీ గురించి, గవర్నమెంటు ప్రాపరిటీ గురించి విచారించు కుంటుంది కాని పక్కవాళ్లి గురించి ఏమీ ఆందోళన కలుగుతుందో, ఏమి చిక్కులు కలుగుతాయో అని ఆలోచించినట్లు అగపడలేదు అది ఎందుకొరకు omit కాబడ్డదో నాకు అర్థము కావడము లేదు అది ఇప్పటికైనా సవరిస్తే బాగుంటుంది ఒక గ్రామములో ఒక ఇల్లు కట్టుకోవాలని అనుకుంటాడు కట్టుకొనేటప్పుడు ఒకప్లాన్ ఇచ్చి అతను దానికి అనుమతి కనుక పొందకపోతే అతను నిర్మాణము చెసేటప్పుడు ఇంటి ప్రక్కవాని ఇంటిపైన అతను గోడకట్టుకోవడము గాని లేక ఇంటిప్రక్కవాని ఇంటిచూరును కోసివేయడం కాని లేక అతని ఇంటిలోపల నీళ్లుపడడానికి ఆవకాశము కలిగించడముకాని లేకుంటే, ఆతని చోటులో కట్టుకోవడంగాని ఇటువంటి చిక్కులు చాలా వస్తాయి ఒకవేళ ఆపవము) ఇవన్నీ సివిల్ కోర్టుకుపోవాలి, అక్కడచూచుకుంటే బాగుంటుందని, అంటే ప్రతివారు గ్రామాలలోఉన్న ఒక బలహీనుడు మరీ పెద్దవాడు ఈవాళ గ్రామాలలో ఉన్న పరిస్థితులనుబట్టి అతను ప్రతి చిన్నవిషయంలో కూడ నా ఇంటిపైన తీసుకొచ్చి సౌజన్యము చేసి గోడకడుతున్నాడు, లేకుంటే నా చూరునుకోసి చూరును పెడుతుంటే, ఆస్థిల్లు తీసుకొచ్చి నాఇంటిలో పోస్తుంటే గోడపక్కలో నా చోటును అతను ఆక్రమించుకొంటే, నేను పేదవాడను కనుక కోర్టుకు పోవాలంటే సాధ్యమైనదికాదు. అందుకని

ఏర్పాటు చేయడంలో కొంత time తీసుకొన్నప్పటికీ అయిన hamlets విషయంలో వారికి అవకాశాలు ఇవ్వాలి లేకపోతే ఎన్నో hamletsకు ఈ వేళ పంచాయితీ కమిటీలు ఏర్పాటు కాకుండా ఉండిపోతుంది గనుక దీనిని చేర్చాలని నేను కోరుతున్నాను రెండవది, గ్రామాలలో, కొన్ని నిర్మాణ కార్యక్రమములు చేసుకోవాలంటె దానికి ఇంతో అంతో డబ్బు ఉండి, వారు ఒక రోడ్డు వేసుకోవాలన్నా, ఒక కాలవ త్రవ్వుకొనాలనుకొన్నా, మరి ఈవేళ వారికి పంచాయతీ సమితి నుంచి కొంత staff సహాయం రావడానికి అవకాశంలేదు ఇప్పుడు బిల్లు ప్రకారంగా సుమారు 10, 15 వేలు జనాభాగల గ్రామాలకు కూడా పంచాయతీలు ఏర్పడుతున్నాయి అటువంటి వాటిలో లక్షరూపాయలు వారికి ఆదాయం ఉండే అవకాశాలు ఈవేళ లేకపోలేదు 20, 30 వేలు రూపాయలు ఆదాయం ఉన్నప్పటికి కూడా, ఒక 10, 12 వేల రూపాయలు ప్రతి సంవత్సరం నిర్మాణ కార్యక్రమం కొరకు ఖర్చు పెట్టడానికి అవకాశం ఉంటుంది కనుక వారికికొంత engineering staff లభించకపోయినట్లయితే, వారు ఏమీ చేసుకోలేకుండా పోతారు ఈవేళ పంచాయతీ సమితులలో 40, 50 గ్రామాలు ఉంటాయి ఈ 40, 50 గ్రామాలకు, వారికి ఉన్న 1, 2 లక్షల రూపాయలు పెట్టి గ్రామాలనునిర్మాణకార్యక్రమాలు చేసుకొనేకొరకు వారికిఉన్న staff వారికేసరిపోతుంది అందువల్ల ఈ గ్రామ పంచాయితీల కొరకుకొద్దిగా engineering staff ఏర్పాటుచేస్తే, వారికిఉన్న fundsను నిర్మాణ పనులకు ఉపయోగించేదానికి అవకాశం ఉంటుంది దానితో ఎవరికి చిక్కులులేకుండా యుంటుంది ఈవేళ నాకు తెలుసును నాకుచాలా అనుభవముఉన్నది Telangana Reginal Committee funds నుంచి ఒకఊరిలో గనుక ఒకరోడ్డు వేసుకోవాలంటెదానికి survey కావడానికి ఒకసంవత్సరం పడుతుంది Staff లేదనీ, లేక ఉన్న staff సరిగా పనిచేయటం లేదనో, కాని staff మాత్రం చాల తక్కువగా ఉన్నట్లు కన్పడుతుంది అటువంటప్పుడు, గ్రామాలు అభివృద్ధి కావాలి, గ్రామాలకు అనేక విధాలుగా funds ఇవ్వాలి అని అంటున్నప్పుడు, అక్కడ కొంత engineering staff provide చేయకపోతే, ఆ నిర్మాణ పనులు ఆగిపోతాయని అనుకొంటాము తెలంగాణా గ్రామాలలో అంత ఆదాయం లేదు ఆంధ్రప్రాంతములో, ముఖ్యంగా డెల్టాగ్రామాలలో బాగా ఆదాయం పొందవచ్చు అక్కడ ఇళ్లు కూడా పెద్దవి పెద్దవిగా కట్టుకోవచ్చు వాటివల్ల house tax ఎక్కువగా దొరకవచ్చు తరువాత ఒక surcharge మొదలగునవి వారికి ఎక్కువ లభిస్తుంది. తెలంగాణా గ్రామాలలో ఏదో 1, 2 పెద్ద ఇళ్లు ఉంటాయి వాటికి వంద రూపాయలు tax వేసినా, మిగతావారికి 10, 12 రూపాయలు కంటె ఎక్కువ ఉండదు ఎక్కువ గుడిసెలు

ఉంటాయి వాటి నుంచి రూపాయి, అర్ధరూపాయి కంటె ఎక్కువ tax లభించదు అటువంటప్పుడు, గ్రామాలు, ఎక్కువగా అభివృద్ధి కావాలని మనము అంటున్నప్పుడు, వారికి కావలసిన సౌకర్యాలు కలుగ జేయాలి ఈవేళ 20 నయా per head చొప్పున ఇవ్వాలని పెట్టితే, ఈరకంగా 50 సంవత్సరాలైన గ్రామాలు పటిష్టం కావేవు కనిష్టం 15 percent of the revenue చొప్పున కొంతకాలం వరకైన అటువంటి వెనుకబడిన గ్రామాలకు ఇవ్వడం జరగకపోతే, అవి అభివృద్ధి కావడానికి వీలుండదు, చాలాకష్టము

తరువాత ఈ ఎన్నికల విధానంలో marking system చాలా అవసరం For instance, general elections లో చూశాను ఈmarking system వచ్చిన తరువాత corruption కు అవకాశం చాలా తక్కువగా ఉన్నది ఏదో చాలామంది అంటున్నారు Voter ఆ పెట్టెలో వేయకుండా ఇవతలికి తీసుకొని వచ్చి ఇతరులకు ఇవ్వడం జరుగుతుందని, ఆ సందేహం కొంత నివారణ అయిందను కొంటాను అయితే ఇందులో కూడా లోపాలు లేవని చెప్పను కాని comparitively, దీంట్లో లోపము తక్కువగా ఉంటుంది Corruption తక్కువగా ఉంటుంది వారు ballot papers ను out side కు పట్టుకు రావడానికి అవకాశం ఉండదు కాకపోతే, ఒకటిఅవవచ్చును, polling agent లేకపోతే ఆ polling officer గాని presiding officer గాని ఏమైనా తంటాలు చేయడా అని Polling agents ను తప్పకుండా పెట్టుకోవాలి వారు గనుక సక్రమంగా చూస్తే, అక్కడఉన్న presiding officer ఏమీ లోపాలు చేయడానికి వీలుండదు నియడు ఎన్నికలలో 90 percent వరకు ఎన్నికల పద్ధతి జయప్రదంగా జరిగిందని చెప్పుతున్నాను

ఆఖరున, no-confidence విషయం గురించి కొందరు two-thirds majority కంటె simple majority ఉంటె బాగుంటుందని సూచించారు అది కూడా సరిఅయినది కాదు ఎందుకంటె వీటిలో సాధారణంగా 6, 8, 9 సభ్యులు కంటె ఎక్కువ ఉండరు అటువంటప్పుడు, ఆ గ్రామంలో ఎప్పుడూ no-confidance సమస్య తప్ప ఇంకొక సమస్య ఉండదు ఈ వేళ ఒక మునిసిపాలిటీసమస్య వచ్చినది నిజామాబాదులో చూడండి అక్కడ సంవత్సరంలో మూడు సార్లు no-confidence motion వచ్చింది అటువంటి పరిస్థితి మునిసిపాలిటీలలోనే ఉప్పుడు, ఉన్న ఈ గ్రామాలలో కూడా ఈ no-confidence పనితప్పఇంకొకపని లేకుండా పోతుంది కనుక two-thirds majority ఉండడం సరిగా ఉం

టుంది. ఈ విషయం గురించి విశ్వనాధంగారు చెప్పారు కోటిరెడ్డిగారు కూడా కొందరికి ఉత్తరములు వ్రాశారు అదేమిటంటే mulitple constituency areaలో 6, 7 మందిఉంటేఅందరికీ కూడాఒకటే constituency ఉండాలని అ constituency లోఎవరికి majority ఉంటేవారు ప్రెసిడెంటుగాఉండాలని, ఆ సూత్రంఎట్లా వచ్చిందో నాకు అర్థం కావడం లేదు వారుచెప్పింది ఒకరుబాగాచేయ గలుగుతారు ఆ ఊరిలో ఒక్క పెద్దమనిషి ఉంటే, ఆ మొత్తము election అంత సునాయాసంగా నిర్వహించి ప్రెసిడెంటు కాగలుగుతారు ఆ ఊరిలో చిక్కులు లేకుండా పోతుంది తరువాత no-confidence సమస్య కూడా వస్తుంది. ఊరిలో voters అందరు గనుక ఒక అతనిని ఎన్నుకొనిన తరువాత, అతనిపైన no-confidance పెట్టడం గాని అతనిని తీసివేయడంగాని ఎట్లా! కాబట్టి ఇది మాత్రం practical కాదు మరి అది ఏవిధంగా వస్తుందో తెలియదు కోటిరెడ్డిగారు చాలా సేపు మాట్లాడుతూ, మంత్రిగారితో, వారి అనుభవములు చెప్పుతూ ఉంటే, నేను మధ్యలో మాట్లాడడం ఎందుకని ఊరకున్నాను కాని అది నాకు నచ్చలేదు సరి అయినది కాదని చెప్పుతున్నాను కనుక నేను చెప్పిన సూచనలు consider చేయాలని, పంచాయితీల నిర్మాణం గురించి, మరి election commissioner గురించి, ఆ యా clauses లో చేర్చడం గురించి ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

*Sri O P Satyanarayana Raju* (*Kosigi*) - Mr Speaker, Sir, at the outset I wholeheartedly support the Bill by the Hon'ble Planning Minister In the first instance I would like to submit that I feel that the conception of Gram Sabhas is appreciable but in the light of the affairs prevailing in the villages and in the light of the fact that the village panchayats have not come up to the desired expectations I feel that it will be difficult on the part of the people Besides I submit that it will be redundant to have Gram Sabhas when the accredited people and particularly elected representatives of the people are there to vindicate the views of the electorate and safeguard their interests I am afraid that this will affect the unity among the people in the villages I feel it will be better if the Gram Sabhas

are called and opinion is obtained when the Panchayats have to increase any taxes in the villages

Secondly, Sir, there is clause 51 regarding no-confidence motion against Sarpanches The provision of no-confidence against Sarpanch in the Bill, though democratic in nature, will greatly hamper the progress of the Panchayats This will lead to a lot of instability in the institution and every minute will be something like 'Ides of March' to the president or the Sarpanch I feel that sufficient experience is needed in the Panchayats to use the weapon like no confidence

Thirdly the powers vested with the R D Os for removal of presidents need to be altered immediately It will be better if the Government takes over the function or at least vests it with the Revenue Board I would suggest that certain percentage of commercial taxes collected in the area of Panchayats be allotted to the Panchayats to the resources of the Panchayat funds

Next, Sir, Clause 25 sub-clause (d) gives the power to Sarpanch of administrative control over the Executive Officers in the matter of excecuting the resolution of the Panchayat and Committees I feel, Sir, that full administrative control be given to the President, i e , grant of casual leave, writing the pensonal file and other things And another thing, Sir, the provision of an Executive Officer for a group of Class 2 Panchayats is laudable As regards Nyaya Panchayats I submit that it was existing even when the M V P Act of 1950 was there But a specific function has now been vested with the Nyaya Panchayats I submit, Sir, that the provision made is quite laudable and I appreciate the Hon'ble Minister for

giving this opportunity to the villagers to function in the Nyaya Panchayats With these few words, I take my seat

శ్రీ పి వి శివయ్య (వినుకొండ) — అధ్యక్షా, ఇప్పటివరకు ఉంటూ వచ్చిన బిల్లుకంటె, ఇప్పుడు తీసుకువచ్చిన ఈ బిల్లు కొన్ని విషయాలలో కాస్త మెరుగగా ఉన్నదని చెప్పక తప్పదు అన్నిటికంటె ముఖ్యంగా ఇందులో నేరుగా secret ballot ద్వారా ఎన్నికలు ఏర్పాటు చేయడం అనేది చాలా మంచి విషయము ఇప్పటివరకు కూడా బహిరంగంగావచ్చి మేము వోటు వెంకయ్యకుఇస్తాము, పుల్లమ్మకుఇస్తాము అని ఈ రకంగా నోటితో చెప్పేటప్పుడు, చాలా చిక్కులు ఏర్పడుతాయి, ఇబ్బందులకు గురిఅవుతారనే సంగతి అందరికి తెలిసినదే ఆటువంటి బాధ ఒకటిపోయి, ఇప్పుడు ఏదో మనసులో ఉన్నటువంటిది చాటునపోయి వోటు వేయడానికి వీలు కలిగించబడిందనేది ఒక సుగుణము అయితే ఈ voters listలో serial order ప్రకారం wardsను divisionచేసి సాధ్యమైనంతవరకు wardsకు ఒక member చొప్పున ఏర్పాటు చేస్తామని అన్నారు దీనికన్న అసలు గ్రామాన్నంతా ఒకే యూనిట్‌గాచేసి proportional representation ప్రకారం ఎన్నికలు జరిపితే ఇంకా ఎక్కువ బాగుంటుందని, డబ్బుఇచ్చి వోటర్సును లోభపెట్టే అవకాశం కొంచెం తగ్గుతుందని మనవి చేస్తున్నాను ఇప్పుడున్న ప్రకారం 1 వెయ్యి జనాభాఉన్న గ్రామానికి ఒక పంచాయితీ 500 జనాభాఉంటే ఒక పంచాయితీ — అంటున్నారు ఒక యూనిట్‌గా, 500 జనాభా ఉండే ఊరికి తప్పకుండా పంచాయితీ ఏర్పాటుచేసే పద్ధతి బాగుంటుంది అయితే గ్రామాలను విడగొట్టేటప్పుడు ప్రత్యేకం పంచాయితీ ఏర్పాటు చేసేటప్పుడు, విడగొట్టగా మిగిలియుండే గ్రామం 500 తక్కువలేకుండా ఉండేట్లు చేస్తే బాగుంటుంది

ఎలెక్షన్సుకు నిలబడటానికి వీలులేకుండా disability ఏర్పాటు చేసే సందర్భంలో గవర్నమెంటు రెమ్యూనరేషన్ తీసుకునే ఉద్యోగస్థులు, గ్రామాధికారులు, పాల్గొనకూడదని చెప్పారు అయితే పంచాయితీలకు వ్యతిరేకంగా గాని అనుకూలంగా గాని కోర్టులలో వాదించే ప్లీడర్సుకూడ ఉండడానికి వీలులేదని చెప్పటంలో అర్థం ఏమిటో తెలియుటలేదు ఈ రకమైన disability ఉండడానికి వీలులేదు

ఉద్యోగస్థులందరు — Executive Officers, గుమాస్తాలు, sanitary staff, health staff — ఇలాంటివారు పంచాయితీ కంట్రోలులో, general

discipline క్రింద ఉండాలని, వీరిపైన కొన్ని డిసిప్లినరీ చర్యలు తీసుకొనుటకు అవకాశంఉందని ఇందులో mention చేశారు ఇది ఒకవిధంగా ఉద్యోగస్థులుఅంతా కూడకలిసి పంచాయితీ తీర్మానాలు సక్రమంగా అమలుజరపడానికి తగిన ఆదుపు వారి పైన ఉంటుందని వప్పుకొనక తప్పదు అయితే సెక్షన్ 36లో ఇంజనీరింగ్ స్టాఫ్‌ను, సూపర్ వైజర్స్, ఓవర్ సీర్స్ కలెక్టరు అనుకుంటే, గవర్నమెంటు అనుకుంటే రెండు గాని అంతకుమించిన group of Panchayatsకు గాని నియమించవచ్చునని, వారి జీత భత్యాలు ఆ పంచాయితీలు భరించాలని ఇందులో ఉన్నది పంచాయితీలు భరించాలంటూ, వీరు పంచాయితీల కంట్రోలుక్రింద పనిచేయాలనేది ఎందుకు స్పష్టంగా చెప్పలేదో తెలియుటలేదు

క్లాజు 36 (6)లో ప్రెసిడెంటు అధికారాలు నిర్వచించారు. 36 (8)లో ఇంజనీరింగ్ స్టాఫ్ నియామకం గురించి చెప్పారు ఈ స్టాఫ్ పంచాయితీ కంట్రోలులో ఉంటుందా, లేదా, అనే విషయం అస్పష్టంగా ఉన్నది నా ఉద్దేశం ఇంజనీరింగ్ స్టాఫ్ పంచాయితీ కంట్రోలులో తప్పకుండా ఉండాలి సుమారు 9 సంవత్సరాల నుంచి నాకు పంచాయితీ బోర్డులో ఉండే అనుభవాన్నిబట్టి చెబుతున్నాను ఇంజనీరింగ్ స్టాఫ్ మూలంగా మా పంచాయితీ పడే బాధ అంతా ఇంతా కాదు ఒక పనికి ఎస్టిమేటు వేయాలని అడుగుతాము నెలరోజులకుగాని ఆ ఎస్టిమేటు రాదు వేసిన ఎస్టిమేటుకు నెలరోజులవరకు టెక్నికల్ శాంక్షన్ రాదు. ఆ పనిచేయగానే అది మట్టిపని– దానిని వెంటనే కొలిస్తే సరిపోతుంది– ఒక్కరోజుదాటితే 1" లోతుతెగ్గిన్నట్లం వస్తుంది కొలవడానికి రారు, దానికి check measurementకు వెంటనే రమ్మంటే రారు ఈ విధంగా పంచాయితీబోర్డు, కంట్రాక్టర్సు ఇబ్బంది పడుట జరుగుతోంది మామూలుగా ఈ పంచాయితీ బోర్డ్సు చేసే పనులు – రు.500, 1,000, 2,000లకన్న ఎక్కువ ఉండదు ఇట్లాంటి చిన్న పనులలో కంట్రాక్టరు తినేది బహు స్వల్పం జాగ్రత్తగా పంచాయితీబోర్డు ఉండి పనిచేస్తే, కంట్రాక్టర్సు దానిలో తినేది బహు స్వల్పం 5%, 10%, మిగులుతుంది ఈ 10%లో ఇంజనీరింగ్ స్టాఫ్‌కు – సూపర్ వైజర్‌కు 5% cheque ఇచ్చే అధికారం ఉన్నదని, సూపర్ వైజ్ చేసే అధికారం ఉందని, 5, 10, ఇవ్వమని Executive officers ఇటులాగి, ఈవిధంగా ఆయన ఆక్కడికి, ఇక్కడికి తిరుగుటలో 20, 30% ఆఫీసుల్లో నరిగిపోతే ఈ పనులు చేయుడానికివచ్చే కంట్రాక్టరు ఏమి బాగుపడతాడు ? అది కష్టంగా ఉన్నది. సిమెంట్ అంటే ఇసుక, గచ్చు అంటే మట్టి, పోస్తున్నారు గచ్చుకు బదులు మట్టిపైనవోసి పూత పూస్తున్నారు ఆక్కడ ఉద్యోగస్థులు క్రింది స్థాయి వరకు ఉండి, ఈ లంచగొండి పద్ధతి మూలంగా ఇట్లా జరుగుతోంది ప్రెసి

డెంట్లలో, పంచాయితీబోర్డులోకూరు చాలమంది డబ్బుతినాలనే దురాపేక్ష ఉన్నవారున్నారు అలాంటప్పుడు వారు, వీరు, లాలోచి అయితే పంచాయితీబోర్డుపని జరగదు పనిజరగకుండానే జరిగినట్లువాసి డబ్బులు పంచుకునే పద్ధతులు ఉన్నవి

Inspecting Officers సంగతి ఉన్నది ఇది ఒకపెద్ద galaxy కలెక్టర్సు ఆఫీసునుంచి, R D O Office, జిల్లా పంచాయితీ ఆఫీసర్, డివిజనల్ పంచాయితీ ఆఫీసర్, క్రింద Executive Officer, వుసగ Inspecting Officers సంవత్సరానికి రెండుమూడుసార్లు రావడం, ఆడిటర్సు రావడం, ఇట్లావస్తుంటే-మా పంచాయితీకి సంవత్సరానికి కనీసం 1 వెయ్యిరూపాయలు బినామీ ఖర్చులు అవుతున్నవని చెప్పవలసి యున్నది ఇంతమంది inspecting Officers ఉంటే, మధ్యన పోస్టాఫీసులా ఉండేవారున్నారు. డివిజనల్ పంచాయితీ ఆఫీసర్ ఉన్నారు ఆయినకు పంచాయితీమీద inspect చేసి రిపోర్టు వ్రాయడం తప్ప ఏవిధమైన అధికారం లేదు ప్రతి శాగితం ఆ ఆఫీసుద్వారా జిల్లా పంచాయితీ ఆఫీసుకు వెళ్ళాలి ఆయన నిశాని గుద్దాలి ఆది వేయకుండ వెనకకు తిరిగి పంపడానికి అధికారం ఉంది గాని శాంక్షన్ చేయడానికి, approve చేయడానికి, ఏ విధమైన అధికారం లేదు ఇట్లాంటి అనవసర పోస్టాఫీసులు పెట్టి పంచాయితీబోర్డుమీద బరువు వేయుట తప్ప ఇంకొకటి కాదు ఇట్లాంటి ఉద్యోగాలు తీసివేయాల్సిన అవసరం ఉంది

అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అనేది చాల చిక్కు అయినపని అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అంటే చేయబోయే పనికి ఖర్చుపెట్టడానికి శాంక్షన్ ఇవ్వమని జిల్లాపంచాయితీ ఆఫీసరుకు వ్రాస్తే అక్కడనుంచి queries వస్తాయి మేము తారురోడ్డుకు అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌కు పంపితే రెండు వెలను అయినా రాదు మాది దివాలాకోరు పంచాయితీ కాదు - ఖర్చుకు సరిపడే ఆదాయం ఉన్నది అయినప్పటికీ ఆ పని executionలో ఏ స్టేజిలో ఉన్నదో తెలుపమని query పంపాయి Administrative sanction ఇవ్వకుండ work executive చేయకూడదని ఆయనకూ తెలుసు, మాకూ తెలుసు Execute చేయకుండ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్‌కు పంపిస్తే ఆయన ఈ query కోరడం అర్థం ఏమిటి ? కంట్రాక్టరు ఎవరినో మేము ఇక్కడనుంచి జిల్లా పంచాయితీ ఆఫీసుకు పంపితే ఆయనవద్ద చేడో, నాలుగణాలో పుచ్చుకొని అడ్మినిస్ట్రేటివ్ శాంక్షను పంపిస్తారు తప్ప మరొకటి లేదు ఈ విధంగా అనవసరమైన చిక్కులు పెడుతున్నారు కలెక్టర్‌కన్నా, జిల్లా పంచాయితీ ఆఫీసర్‌కన్నా — నా పంచాయితీ దివాళా ఎత్తకుండా, ఓవర్ కమిట్‌మెంట్స్ లేకుండా పంచాయితీ బోర్డునునడిపేబాధ్యత నాదిగాని, జీతం తీసే జిల్లాపంచాయితీ ఆఫీసర్ దా ?

టెక్నికల్ శాంక్షన్ అన్నది కొంతవరకు ఉండటం సబబు అంతేగాని, యీ అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అనేమాట మనం యీ కోడ్ నుండి తీసివేయాలని చెబుతున్నాను. ఉద్యోగస్థులెవరూ పంచాయితీబోర్డు ప్రెసిడెంటుకన్నా ఆ పంచాయితీలపై బాధ్యత కలిగిఉండరు

న్యాయపంచాయితీలు ఏర్పాటు చేయటం అనవసరము మూడు ఊళ్లకు, నాలుగు ఊళ్లకు కలిపి చేసే న్యాయపంచాయితీలు అనవసరము, లేనిపోని చిక్కులకు దారితీస్తుందని మనవిచేస్తున్నాను ఈ ఊరినుండి ఒక మెంబరు, మరొక ఊరినుండి మరొక మెంబరు, ఇంకొక ఊరినుండి ఇంకొక మెంబరు— ఈ విధంగా నలుగురు మెంబర్స్ ఒకచోట చేరి, ఆ నాలుగు ఊళ్లలో అక్కడక్కడ వచ్చే తగాదాలను యీ నలుగురు మెంబర్స్ పరిష్కారం చేయవలసివస్తే — ఆ ఊరి తగవు యీ మెంబర్ నెత్తిన వేసుకొని, ఈ ఊరి తగవు ఇంకో మెంబర్ నెత్తిన వేసుకొని— ఇలా ఒక ఊరి తగవు మరొక ఊరికి పాకి, ఊళ్లకు ఊళ్లకు మధ్యకూడ తగవులు పెట్టే పద్ధతి ఒకటి తయారవుతుంది అందువల్ల ఇప్పుడు ఉన్నటువంటి విలేజ్ కోర్సుయాక్ట్ మంచిది ఇప్పుడు వారికి సివిల్ జ్యూరిస్‌డిక్షన్ 100 రు mutual consent 200 రు అని ఈ విధంగాఉంచి ఆ సివిల్ జూరిస్‌డిక్షన్‌నుంచి యీ క్రిమినల్ జ్యూరిస్‌డిక్షన్ తొలగించమని నేను కోరుతున్నాను

శ్రీ ఎల్. లక్ష్మణదాసు —అధ్యక్షా, పంచాయితీరాజ్ మంత్రిగారు ప్రవేశపెట్టిన గ్రామ పంచాయితీ బిల్లును నేను హృదయపూర్వకంగా సపోర్ట్ చేస్తున్నాను సెలక్టుకమిటీలో నేనుకూడ సభ్యుడిగా ఉండే అదృష్టం నాకు కలిగింది సెలక్ట కమిటీలో కాంగ్రెసుపార్టీవారు, ఆపోజిషన్ పార్టీవారు అందరముకూడ ఎటువంటి పార్టీ విభేదాలు లేకుండా యీ బిల్లు తయారుచేయటం జరిగింది. ఈ బిల్లుపై ఇంత ఆపోజిషన్ వస్తుందనిగాని, ఇంత విమర్శ వస్తుందనిగాని నేను అనుకోలేదు దానిలో ఆపోజిషన్ మెంబర్స్‌గాని, కాంగ్రెస్ మెంబర్స్‌గాని, ఏమైనా మార్పులు లేవాలనుకున్నప్పుడు- అక్కడ ఉన్న ఆఫీసర్స్ కొంత అడ్డంకుగా వస్తున్నా, మంత్రిగారు మెంబర్స్‌తో ఏకీభవించి అనేకమార్పులు యీ బిల్లులో తీసుకు వచ్చినందుకు వారికి నా అభివందనాలు అర్పిస్తున్నాను. ఈ బిల్లువల్ల చాలా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నాము. ఈ పరిపాలనా విధానంలో ఆవసరమైన మార్పులు ఎప్పటికప్పుడు చేసుకోటానికి ఇవకాశం ఉన్నది మనం యీ పంచాయితీ బిల్లు తీసుకవచ్చి, ఒక నూతనమైన అధ్యాయాన్ని యీ దేశంలో ప్రవేశపెడుతున్నామని నాకు అనిపిస్తున్నది పంచాయితీరాజ్యాన్ని క్రమంగా గ్రామ రిపబ్లిక్‌గా స్థాపించు

కోవాలనేది మన ఉద్దేశ్యము ఏ గ్రామ పరిపాలన ఆ గ్రామపంచాయితీ సంపూర్ణంగా నడుపుకొనే అవకాశం ఇవ్వాలని, పంచాయితీ సమితులు, జిల్లాపరిషత్‌లు, ప్రభుత్వము కూడ వాటికి సలహాలు చెప్పే సంస్థగా ఉండి పరిపాలనా విధానాన్ని ఆ గ్రామపంచాయితీలకు అప్పజెప్పాలని ఉద్దేశించ, గాంధీగారు ఆశించిన రామరాజ్యం అనండి, గ్రామరాజ్యం అనండి, యీ పంచాయితీరాజ్యంతో స్థాపించడానికి మార్పులన్నీ యీ బిల్లులో తీసుకువచ్చాము ఇది చాలా విప్లవాత్మకమైన మార్పు అని మనం ఒప్పుకోక తప్పదు ఇందుకు మన శాసనసభ్యులు అందరం గర్వించాలి ఇటువంటిబిల్లు తీసుకు రావటంద్వారా మనం దేశంలో ఒక నూతనమైన చైతన్యాన్ని తీసుకు వస్తున్నాము "వెంటనే దీనియొక్క ఫలితం ఏమిటి? వెంటనే యీ గ్రామం అభివృద్ధిపొందిందా? వెంటనే ఆ గ్రామం దరిద్రం పోయిందా?" అని ఎవరైనా ప్రశ్నిస్తే దానికి ఎవరమూ జవాబు చెప్పలేము వేలాది సంవత్సరాలనుండి వస్తున్న దరిద్రము యీ పదేళ్లలో, ఇరవై ఏళ్లలో తర్గేది కాదు వయోజన ఓటింగ్ పద్ధతి ప్రవేశపెట్టినప్పుడు అనేకమంది అనేక విధాల ఇది ఫెయిల్ అవుతుందేమోనని భయపడ్డారు కాని భారతదేశంలో బీదతనం మొత్తం జనాభాలో నూటికి 80, 90 మందికి ఉన్నప్పుడు గత పది, పదిహేనుసంవత్సరాలనుండి ఆకలితో ఉన్న ఓటర్స్ న్యాయంగా తమకు ఉన్న ఓటింగ్ హక్కును జాగ్రత్తగా కాపాడు కొన్నారు అందుకు మనం ప్రజలకు కూడ అభివందనాలు అర్పించాలి అందుచేత మన పంచాయతీలు సక్రమంగా సాగుతాయని నాకు సంపూర్ణమైన విశ్వాసము గ్రామ సభను ఏర్పాటు చేయటం—అది చాలా ముఖ్యమైన విషయము గ్రామపంచాయితీ సంవత్సరానికి రెండుసార్లు—అవసరమైతే మూడుసార్లు గ్రామసభను సమావేశపరచి, అక్కడ ఉన్న ఓటర్స్ అందరికీ, ఆ గ్రామంలో తాము చేస్తున్న కార్యక్రమాలు బడ్జెట్ చేయదలచుకొన్న పన్నుల ప్రతిపాదనలు, వచ్చే సంవత్సరాలలో చేయదలచుకొన్న పనులు తెలియజేసి, ఆ సమాచారమంతా ఆ గ్రామ ప్రజల ఎదుట పెట్టటం, వారి ఆమోదాన్ని పొందటానికి ప్రయత్నం చేయటం - ఇది చాలా ముఖ్యమైన విషయము

అన్నిటికంటె ప్రధానమైనవి న్యాయపంచాయితీలు, న్యాయపంచాయితీల విషయములో చాలామంది అపోహపడుతున్నారు గ్రామాలలో న్యాయపంచాయితీలు సక్రమంగా సాగుతాయా అని అపోహపడుతున్నారు కాని గ్రామ జీవితాన్ని కొంచెం అర్థం చేసుకొని, పాత చరిత్ర తెలుసుకొంటే—గ్రామాలలో న్యాయాన్ని సక్రమమైన మార్గంలో అక్కడ వున్న పెద్దమనుష్యులు కూర్చుని పరిష్కారము చేయటము—మన కందరకు తెలిసినదే న్యాయపంచాయితీలను ఏర్పాటుచేసే విషయంలో

ప్రక్కనున్న గ్రామాలను కలుపుతున్నారని అన్నారు ఏదైన్న ఒక ఊళ్ళో తగవు వస్తే, ప్రక్కన వున్న గ్రామంలోని పెద్దమనుష్యులను పిలిచి, వారు పీరు కూర్చుని తగవుతీర్చే పద్ధతి ఇప్పుడు కూడ ఉన్న ఈ నాడు కోర్టులలో జరుగుతున్నది, న్యాయం (నేను కోర్టులను నిందించను) వచ్చే సాక్ష్యాన్ని బట్టి ఉంటుంది కాని న్యాయాన్యాయ విచక్షణచేసే అవకాశాలు అక్కడ చాలా తక్కువ అని నేను చెబుతున్నాను కోర్టులలో సాక్ష్యాన్నిబట్టి న్యాయం చేశారు కాని, గ్రామంలో జరిగిన ప్రతి తప్పు ఆ గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు అటువంటప్పుడు ఆ రెండు మూడు ఎంచాయితీలలో ఉన్న పెద్దమనుష్యులు అక్కడ కూర్చుని న్యాయం చేయటానికి అవకాశం ఉంటుంది అటువంటి ముఖ్యమైన మార్పులతో కూడుకొన్న ఈ పంచాయతీ చట్టాన్ని అమలు పరచటంలో, మన శాసనసభ్యులు కూడ ప్రత్యేక శ్రద్ధ వహించినపుడే దానిని సక్రమంగా అమలు జరపటానికి అవకాశం ఉంటుంది మైనర్ ఇరిగేషన్ పనులు కూడ పంచాయితీలకు అప్పగించ వలసిన అవసరం ఉంది ఏ గ్రామంలో ఉన్న చెరువు, గుడ్డ మరమత్తు ఆ గ్రామపంచాయితీయే చేసుకొనే అవకాశం ఉండాలి ఆ పంచాయితీలో వారు ఆయకట్టుదారులుగా ఉంటారు, ఆగ్రామ క్షేమం కోరేవారుగా ఉంటారు వారు చేసేపనులు కార్యక్రమాలు అప్పుడప్పుడు గ్రామసభముందు పెట్టబోతున్నారు కాబట్టి పంచాయితీలకు యీ మైనర్ ఇరిగేషన్ పర్క్స్ కూడ అప్పగించటం చాలా అవసరం పోరంబోకులు ఫారెస్ట్లు కూడ పంచాయితీలకు ఇచ్చాము ఎటువంటి రిజర్వేషన్ లేకుండా అన్ని పోరంబోకులు గ్రామ పంచాయితీలకు ఇచ్చి ముందు ముందు మన కార్యక్రమాల కొరకు అవసరమైనప్పుడు—అందుకు కావలసింది అప్పుడు తీసుకోవటానికి ప్రయత్నం చేయటం మంచిది ఇంకా మనం కొన్నిరిజర్వేషన్ ఉంచుకొందాము అనే ఆలోచన లేకుండా సంపూర్ణమైన అధికారాలు (ఇరిగేషన్లోగాని, కానిటేషన్లోగాని, ఇంకా ఇతరత్రాగాని) పంచాయితీలకు ఇచ్చి, సర్వాధికారాలతో పంచాయితీలను ఏర్పాటు చేసుకోవలసి ఉంది సర్వాధికారాలతో పంచాయితీలు ఏర్పాటు చేసుకొన్నప్పుడు కొద్దికాలం వరకు పరిపాలనా విధానంలో కొన్ని ఫెయిల్యూర్స్ రావచ్చును కాని వాటిని సర్దుకోటానికి అవకాశం ఉన్నది మనం ఇస్తున్న అధికారాలు అక్కడ కొంచెం దుర్వినియోగం జరగటంలేదని చెప్పటానికి వీలులేదు అయినప్పటికీ, మనం పంచాయితీలకు హెచ్చు అధికారాలిచ్చి ప్రజలలో నూతనమైన చైతన్యాన్ని విజ్ఞానాన్ని కలగచేస్తున్నాము నేను నా గ్రామాన్ని స్వయంగా పరిపాలన చేసుకొంటున్నాను—అని అక్కడి వోటర్స్కు ధైర్యం సాహసం కలిగే విధంగా మనం యీ కార్యక్రమం సాగించుకోవాలి

ప్రజలచేత ఎన్నుకోబడిన పంచాయతీ ప్రెసిడెంట్స్ రెవిన్యూ డిపార్ట్‌మెంటు శ్రీ ఆర్ డి ఓలకో భానిసలుగా ఉండేచద్ధతి ప్రజలచేత ఎన్నుకోబడిన మనం ఎవరమూ కూడ—శాసనసభ్యులం ఎవరమూకూడ అంగీకరించలేము ప్రభుత్వంలోని ఒక చిన్న ఉద్యోగిని తప్పు చేశాడనో, లంచం తీసుకొన్నాడనో డిస్‌మిస్ చేయాలంటే, ట్రిబ్యునల్ వరకు తీసుకువెళ్ళినిదే డిస్‌మిస్ చేసే అధికారం లేదుకదా అటువంటప్పుడు ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రెసిడెంట్స్‌ను తీసివేసే అధికారం అధికారుల చేతిలో పెట్టడం ఏమాత్రం న్యాయంకాదు ప్రజలచేత ఎన్నుకోబడిన ప్రెసిడెంట్స్‌ను తీసివేయవలసిన పరిస్థితి వచ్చినపుడు ఆ అధికారం ఒక్క ప్రభుత్వమే తన చేతిలో పెట్టుకోవాలిగాని ఆ అధికారం అధికారుల చేతిలో పెట్టటంవల్ల చాలా ప్రమాదం ఏర్పడుతుందని మనవి చేస్తున్నాను పంచాయతీ ఎకౌంట్స్ గురించి, పన్నులకు సంబంధించి—అనేక పుస్తకాలు ఉన్నవి అంతంత బ్రహ్మాండమైన పుస్తకాలు వ్రాయలేని పంచాయితీలు ఉన్నవి కాబట్టి వాటిని సింప్లిఫైచేసే మార్గాలు ఏవైనా ఉన్నవేమో అన్వేషించాలని కోరుతున్నాను ప్రతి శాసనసభ్యుడు కూడ ఒక్కొక్క పంచాయితీకి అధ్యక్షుడుగా ఉంటే అక్కడ ఉన్నపరిపాలనలో ఉన్నలోటుపాట్లను మనంఅక్కడ చర్చించుకొని సవరించుకోటానికి అవకాశం ఉంటుంది. కాబట్టి సర్వాధికారాలతో పంచాయితీలు ఉండాలనేది మన ఆశయం

ఇవ్వాళ కాకపోతే 10 ఏండ్లు నాటికైనా మన ప్రధానమైన ఆశయం అదే ఆ ఆశయం సిద్ధించడానికే పంచాయితీ పరిపాలన వీటికి ఎక్కువ అధికారాలు యిస్తే చెడిపోతాయనిగాని, దీనివల్ల ప్రమాదం వస్తుందని గాని కాదు బ్రిటిషు సామ్రాజ్యవాదులు మనదేశంలో స్థాపించిన పరిపాలనా విధానంలో ప్రధానమైన మార్పు మనం తీసుకొని రావాలని ఉద్దేశ్యం ఆ ఉద్దేశం గ్రామ పంచాయితీల ద్వారానే జరుగుతుందని సంపూర్ణంగా నమ్మేవాళ్ళలో నేను ఒకడిని పంచాయితీ రాజ్యానికి మంత్రి చెన్నారెడ్డి చాల తీవ్రమైన కృషి సాగిస్తున్నారు Dynamic personality ఉన్నది అందుచేత వారికి నేను మనవి చేస్తున్నాను పంచాయితీలకు అధికారాలు యివ్వడంవల్ల ఏదైనా ప్రమాదం వస్తుందని ఎవరైనా సలహాలయిస్తే పాటించవద్దని సంపూర్ణమైన అధికారాలతో కూడిన పంచాయితీ ఏర్పాటుకు వారు పూనుకోవాలని కోరుతూ ఈ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తున్నాను

శ్రీ బి శ్రీరామమూర్తి —అధ్యక్షా, ఈ చట్టం అందరికీ ఆమోదకరంగాఉండేందుకు, చాల అభ్యుదయకరమైన పద్ధతులలో నిర్మాణం చేసేందుకు మంత్రిగారు తీవ్రమైనచర్యలు తీసుకొని సర్వవిధాల ప్రయత్నాలుచేసినారు. మందుగా వారి

కృషికి నేను ధన్యవాదాలు తెలియపరుస్తున్నాను ఇందులో అందరికీ ఆమోదకరంగా ఉండే అంశాలగురించి ప్రత్యేకించి పునశ్చరణచేయడం మంచిది కాను నాకు తోచిన సలహాలు చెప్పేందుకు ప్రయత్నం చేస్తున్నాను ప్పుడు చేసుకుంటున్న చట్టం చూసినప్పుడు ఒక ముఖ్య విషయం నా దృష్టికి వచ్చినది ఒక మునిసిపాలిటీని విస్తరణచేయాలని మునిసిపల్ శాఖకు కోరిక కలిగిన వెంటనే ఆ ప్రక్కన ఉన్నటు వంటి పంచాయితీని, పంచాయితీ చట్టంతో సంబంధం లేకుండా పంచాయితీ డిపార్ట్ మెంటుతో సంబంధం లేకుండా, ఆ పంచాయితీతో సంబంధం లేకుండా వారు మరు క్షణంలో మునిసిపాలిటీలో విలీనీకరణ చేయడానికి అవకాశం ఉన్నది అది ఎందుకు ఉండాలో నాకు అర్థం కావడంలేదు మునిసిపాలిటి Act ప్రవేశించిన వెంటనే పంచాయితీ యాక్ట్ రద్దు అవుతుంది అన్నమాట అది సరియైన పద్ధతికాదు ఎక్కడైనా పంచాయితీ తాలుకు అభిప్రాయాలు తీసుకున్నట్లయితే అది కేవలం లాంఛన ప్రాయం అది వారి తాలుకు స్వబుద్ధితో స్వేచ్ఛగా, mercyతో చేస్తున్న పనిగా తీసుకోవాలిగాని చట్టబద్ధంగా, obligationగా మనం తీసుకోవలసిన పరిస్థితి కన బడటం లేదు పంచాయితీని మునిసిపాలిటీలో కలపాలి అనుకొన్నప్పుడు కొన్ని general principles laydown చేసి, అవి satisfy అయితే పంచాయితీరాజ్ డిపార్ట్ మెంటుతో సంప్రదింపులు చేసినతరువాత పంచాయితీ తాలుకు అభిప్రాయం తీసుకున్నతరువాతమాత్రమే కలపాలిగాని లేకపోతే మాట్లాటడానికి వీలులేదనేటటు వంటి ఒక నిబంధన పెట్టడం అవసరం అని మనవిచేస్తున్నాను గ్రామ సభలగురించి చాల విస్తృతంగా మైనా పూర్వపు ప్రపోజ్ పెట్టే ముఖ్యమైన సూత్రం యిది అని అందరు ఒప్పుకోక తప్పదు కాని గ్రామ సభలకు ప్రత్యేకించి యిచ్చిన అవకాశాలు, అధికారాలు ఏమైనా ఉన్నవా అని చూచినప్పుడు అవేమి లేవని తేలుతుంది గ్రామ సభలు నిర్మాణం చేసిన వెంటనే వాటికి కొన్ని బాధ్యతలు, విధులు, కొన్ని అధికారాలు యివ్వాలిగాని లేకపోయినట్లయితే దానివల్ల ప్రయోజనం లేదు ప్రవేశపెట్టిన తరువాత వీటివల్ల ప్రయోజనం ఏమీ లేదని నిస్పృహ నిరాశ కలిగేకన్న సరైన అవకాశాలు కల్పించిన తరువాత వీటిని ఏర్పాటుచేస్తే బాగా ఉంటుంది గ్రామ సభలు పంచాయితీ తాలుకు బడ్జెట్ ప్రవేశ పెట్టాలి. Panchayat progress reviews వారిముందు ఉంచాలి వారియొక్క ఆమోదంకూడ పొందాలనే ఒక నిబంధన ఉంచాలని నేను మనవిచేస్తున్నాను ఇది చాల కష్టమైన విషయం అని నాకు తెలుసు. ఏమైనప్పటికీ యిది చాల ముఖ్యమైన అంశం ఈ రకమైన అవకాశాలు కల్పించడం కష్టం అనుకున్నప్పుడు అసలు గ్రామసభలు ఏర్పాటు చేయడం మానుకోవడమే మంచిది ఇది కొన్ని ప్రాంతాలలో experiment చేయండి ఇదిఅ మలు

జరుగుతుందని విశ్వాసం వచ్చినవెంట నే తక్కిన ప్రాంతాలలో ప్రవేశ పెట్టండి, గ్రామ సభలు తక్కిన రాష్ట్రాలలో పెట్టారు అమలు జరగడం లేదు సమావేశాలు కావడం లేదు అందులో ఉత్సాహం కనబడదు పేరుమాత్రం ఉంటుంది ఇదికూడ మేము చేశామని చెప్పుకోడానికి ఉపయోగిస్తుందనే ఆసే మనకు కలిగేటట్లయితే ఫర వాలేదు ఆ సంతృప్తి ఏదో పొందితే అంతకుమించిమాత్రం ప్రయోజనం లేదనే నా అభిప్రాయాన్ని యింకొకమారు మనవిచేస్తున్నాను పంచాయితీయొక్క functions గురించి ఆలోచించేటప్పుడు కొన్ని విషయాలు మనవిచేయాలి, ఉదాహరణకు ఏదైనా ఒక గ్రామం వరదలు, యితర యిబ్బందులు కలిగినప్పుడు పంటనష్టం కలిగేటట్ల యితే పంట పోయింది ప్రజలందరు నెత్తి మొత్తుకొని గోల పెట్టినా, ఎక్కడో ఉన్న రెవెన్యూ ఇన్‌స్పెక్టరు వచ్చి పంట బాగా పండింది రెమిషన్ ఆక్కరలేదు అని త్రోసిపారవేస్తే ఎంతవరకున్యాయం అవుతుంది Seasonal and crop conditions గురించి గ్రామంలోఉన్న పంచాయితీవారు విధిగా వారి తాలుక నిర్ణ యాన్ని, వారి తాలుక reviewను పంపించాలి దానిని ప్రభుత్వం ఆమోదించాలి దానిని కాదు అనుకున్నట్లయితే ఎందుకుకాదో, along with the Panchayat President, Revenue officials పోయి విచారణ చేసినతరువాత through the satisfaction of Panchayat Board, report పంపించాలిగాని పంట పోయినదని నెత్తిమొత్తుకంటూఉంటే పంటపండిందని record తయారుకావడం సరైన పద్ధతి కాదు ఈ హక్కు పంచాయితీకి ఉండాలని నేను మనవి చేస్తున్నాను Food plan కావాలని మనం అనుకున్నాము Food production plan ఒకటి విధిగా ప్రతి పంచాయితీ ఏర్పాటుచేసుకొని obligatory functionsలో యిదికూడ ఎందుకు చేర్చకూడదు ? అది చేర్చడం చాల అవసరం అని నేను మనవి చేస్తున్నాను దానిని గురించి ప్రత్యేకించి హెచ్చుమాటలు చెప్పవలసిన అవసరం రాదు Co-operative societies ఉన్నాయి ఈ Corporative societiesలో ప్రతి ఒక్కదానిలో పంచాయితీ అధ్యక్షులు విధిగా ఉండి తీరాలి ఆ విధంగా అవి organise చేయాలి Share capital పెంచాలి ఈ మధ్యన మంత్రిగారు ప్రతి ప్రాంతంలో చాలవరకు దీర్ఘంగా విచారించడం జరిగింది ఒకటి co-operative organisation రెండవది ఇందులో participation ఈ రెండు ప్రధానమైన బాధ్యతలుగా వారి functionsలో ఏర్పాటుచేసి, Co-operative చట్టం వచ్చినప్పుడు అందులో వారికి అవకాశాలు కల్పించవలసిన అవ

సరం ఉన్నదని మనవిచేస్తున్నాను. Village Volunteer force, Village labour bank, ఇవి permanent feature క్రింద గ్రామంలో ఉండవలసిన అవసరం ఉన్నదని అనుకొన్నాము Emergency Committeeకి గ్రామ పంచాయితీ అధ్యక్షులు Chairmanగా ఉంటారని అనుకున్నాను ఈ చట్టంలో ఎందుకు వాటినిగురించి లేదు ? ఎవరికైనా 10 మందిని తయారుచేసి ఏదైనా ఒక పనిచేయడానికి అవకాశం కల్పించాలి అందుకుగాను Village Volunteer force అనే పేరుతో యిందులో provision కల్పించి ఒక permanent structureగా, ఈ పంచాయితీలో one of the functions క్రింద ఏర్పాటు చేయడం అవసరం అని మనవిచేస్తున్నాను గ్రామసేవకుల శిక్షణ శిబిరం ఒకటి ఏర్పాటుచెస్తున్నారు ప్రతి పంచాయితీ సమితిలో 3 రోజులు జరుగుతుంది ఆతరువాత ఎవరికిమటుకు వాళ్ళు యింటికివెడతారు అది follow up programmeగా ఎంతవరకు చేయగలుగుతారు అది సాధ్యమయ్యే పనికాదు పంచాయితీ సమితి చేయడం కష్టం, గ్రామసేవకుల శిక్షణశిబిరం జరిగిన తరువాత follow up programme ప్రతి పంచాయితీకూడ ఆనలుచేసి చూడవలసిన పూచీ ఉన్నది అది one of the main functions క్రింద పెట్టకపోయినట్లయితే ఇంత ఖర్చుపెడుతున్నా ఆ శిక్షణశిబిరాలు దండుగ. వాటివల్ల ప్రయోజనం సున్న అని మనవిచేస్తున్నాను అందువల్ల ఆ రకమైన పూచికూడ దీనిమీద ప్రత్యేకించిపెట్టవలసిన అవసరం ఉన్నదని మనవిచేస్తున్నాను Statistical data unemployment గురించి తయారుచేయాలని చెప్పారు బాగానే ఉన్నది Unemployment గురించి పంచాయితీలు లెక్కలు తయారుచేయాలన్నట్లయితే ఎప్పుడో ఒకప్పుడు పని చేస్తున్నాడుగదా అని గ్రామాలలో unemploymet లేదనే తేలుతుంది అందుచేత unemploymentతోపాటు under employment గురించి లెక్కవేయాలి అదికూడ దీనిలో చేర్పించాలి కేవలం లెక్క వేసుకుంటే సంతృప్తిగా ఉంటుందా ? Employment Exchange ఎక్కడో పట్టణంలో జిల్లా కేంద్రాలలో ఉంటుంది అక్కడికిపోయి వారిపేర్లు నమోదు చేసుకోవడం అంటే సాధ్యమయ్యే పనికాదు. ఇది పెద్ద techinical పనికాదు ఎవరైనా పేర్లు నమోదు చేసుకో దలచుకున్నట్లయితే ప్రతి గ్రామంలోఉన్న పంచాయితీ అధ్యక్షులు వారిని ఫారములు supply చేయించి పేర్లు register చేస్తారు. మీదికి పంపిస్తారు.

ఎవరికైనా అవకాశం ఉంటే ఉద్యోగం దొరుకుతుంది 10, 15 రూపాయలు ఖర్చు పెట్టి జిల్లా కేంద్రానికి ప్రయాణం చేయాలంటే ఉద్యోగం లేదు ఖర్చు పెంచు ఈ పరిస్థితి బాగాలేదు అందువల్ల Employment Exchange తాలుకు ఈ కార్యక్రమం కూడ పంచాయితీ నిర్వహించగలిగే సావకాశం కూడ కల్పించాలని ఈ సందర్భంలో కోరుతున్నాను Collection of Land Revenue కూడ experiment basisలో కొన్ని పంచాయితీలలోనైనా అమలుచేసి చూడాలని నేను కోరుతున్నాను పూర్వపు శాసనసభలో ఆనాడు చర్చలో ఉన్నప్పుడు సెలక్టకమిటీలో నేను ప్రవేశపెట్టినటువంటి దానిని ఆమోదించడంకూడ జరిగింది Experimentగా అమలు చేయాలని చెప్పిందిగాని ఏ కారణం చేతనో యిప్పుడు ఇది విరమించబడింది కొన్ని ప్రాంతాలలో దీనిని అమలుపరచడానికి ప్రయత్నం చేయాలి పంచాయితీ ప్రెసిడెంటును, Village officersకు వైరుధ్యం ఉన్నదని, ఈ రకమైన అపోహలు కలుగవలసిన అవసరం లేదు ఆటువంటి పరిస్థితి వ్యాపించవలసిన స్థితి ఉండకుండా కొన్నిప్రాంతాలలో ఆదర్శప్రాంతంగా అందరూ కలిసి అనుకొన్న లక్ష్యాలను సాధించగలిగిన అవకాశం కల్పించి ఎంచాయితీలద్వారా land revenue collections ఏర్పాటుచేయించడం బాగా ఉంటుందని నేను మనవిచేస్తున్నాను

అదే విధంగా గ్రామ స్థలాలు, చౌల్ట్రీలు వగైరాలున్నాయి వాటిని రెవిన్యూ బోర్డువారు, తమకు యిష్టమైతే, తోచినట్లయితే, అంగీకరిస్తే యివ్వవచ్చునన్నారు. అదేమీ పనికిరాదు వాటిని ఆయా పంచాయితీలకు అవి తప్పక transfer చెయ్యబడాలి అవి సక్రమంగా నిర్వహించలేకపోతున్నాయి అని అనుకున్నప్పుడు వాటి నుండి తప్పించవచ్చునుతప్ప, వారికితోచినట్లయితే యివ్వవచ్చుననే పద్ధతి సరియైనది కాదని మనవిచేస్తున్నాను అంతే కాదు National calamities ఏమైనా వచ్చినప్పుడు పంచాయితీ ఫండ్సునుండి ఖర్చుపెట్టే అవకాశం ఇవ్వాలి ఇంక, సిద్ధాంతానికి సంబంధించి ఒక విషయం చెబుతాను పంచాయితీలు గ్రామస్థాయిలో మనమనుకునే ఆశయాలను అమలుజరపాలని ఆశిస్తున్నాం. ఆ విధంగా, యీ సంస్థలు విలసిల్లుతున్నవా, మనం ఆశించిన విధంగా అటువంటి వ్యక్తులు బయటకు వస్తున్నారా, అనే విషయం తప్పకుండా ఆలోచించాలి వీటికి సంబంధించి ఎన్ని రిపోర్టులు చూసినా, ప్రతిరిపోర్టులోను ఒక అంశం బయట పడుతున్నది. ఈపంచా

యితీలలో కేవలం ధనికులు, పెట్టుందార్లు, ఆర్థికంగా గ్రామాన్ని గుప్పిట్లో పెట్టుకో గలిగినవారే వుంటున్నారనే విషయం స్పష్టం ఏ రిపోర్టుచూచినా యీ విషయం తెలుస్తుంది ఉదాహరణకు– పార్లమెంటు సభ్యులతో ఏర్పడిన 'స్టడీ టీమ్' వారి రిపోర్టు చూడండి ధనికులనిపించుకునేవారు 32 5% వుంటే, 89 5% పంచాయితీ అధ్యక్ష స్థానాలు వారికే దక్కుతున్నవి మిగతావారు 67 5% వుంటే 10 6% అధ్యక్ష స్థానాలుమాత్రమే వారికి దక్కుతున్నాయి అదే విధంగా "From a study of Panchayat" అని పుస్తకంలో ప్రాజెక్టన్ యివాల్యుయేషన్ కమిటీవారు వ్రాసిందేమిటో చూడండి భూసంపదవున్న వర్గంవారు 88 శాతం సభ్యత్వం పొందితే, లేనివారు 11 9 శాతం మాత్రమే పొందగలిగారు అంతే కాదు ప్లానింగ్ కమిషన్ యీమధ్య మూడవప్లాన్‌పై ఒక రిపోర్టులో యిలా అన్నది–the benefits hid not reach the less privilaged comunity in adequate number ఈ విధంగా మొత్తం ధనికవర్గమే అన్నిచోట్ల ఆక్రమిస్తున్నప్పుడు అడుగునవున్నవారికి ప్రణాళికయొక్క ప్రయోజనం ఏ మాత్రం కూడా అందదనే విషయం చాలా స్పష్టమవుతుంది సెకండ్ అగ్రికల్చర్ ఎంక్వయిరీ కమిటీ రిపోర్టులో వారు 50–51వ సంవత్సరంలో వ్యవసాయ కార్మికులకు 104 రూపాయలు వుంటే, 56-57వ సంవత్సరంలో అది పెరగలేదని, తగ్గిందని 99.4 రూపాయలు అయినదని చెప్పారు అందువలన పంచాయితీ స్ట్రక్చర్‌లో అడుగున వున్నవారు ఎప్పటికైనా అభివృద్ధిలోకి రావడానికి అవకాశమున్నదనే ఆశకలిగే విధంగా వారికి ప్రాతినిధ్యం యివ్వాలని మనవిజేస్తున్నాను ఆ విధమైన మార్పులు యిందులో తీసుకురావాలి లేకపోతే ధనికవర్గం యినపతెరలు చీల్చుకుని మన మాశించే ఆదర్శాలు యిందులోకి ప్రవేశంచడం కష్టమవుతుంది ప్రపోర్షనల్ రిప్రజెంటేషన్‌పై ఎన్నికలు జరిపితే ఆ అవకాశం కొంతవరకు వుంటుంది పంజాబ్‌లో యీ అవకాశం ఉంది ఉదాహరణకు వెయ్యిమంది జనాభా వున్నప్పుడు 9 మంది సభ్యులయితే 9+1=10 చేత భాగించితే వందవోట్లు వచ్చినవారు సభ్యులుగా ఎన్నిక అవుతారు అది సులువుకాకూడ జరుగుతుంది వేదవారు తమ మనుషుల నుకూడా ప్రతినిధులుగా పంపుకొనడానికి అవకాశం ముంటుంది

*(Sri P V. Sivaiah in the Chair)*

ఇంకా కొద్దిసమయమేవుందికాబట్టి, నాలుగు ముఖ్యమైన విషయాలు క్లుప్తంగా చెప్పే సెలవు తీసుకుంటాను ఏంతగామాటల్లో అనుకున్నవ్వటికి, యీ పరిచారాయి

తీలకు మనం అనుకున్నంత అలెన్షన్ యివ్వడం లేదేమోనని నాకు అనిపిస్తున్నది ఆ భయం నాకు వున్నది ఉదాహరణకు యీ మధ్య ప్రభుత్వం పంచాయితీలను ఆర్గనైజ్ చేయాలనే ఒక స్టెప్ తీసుకున్నది ఇది అవసరమైదే గ్రామాలయొక్క పునర్నిర్మాణము జరిపితే పవిత్రమైన బాధ్యత తీసుకుంటున్నప్పుడు, వారినికూడా ఆ విషయమై కన్సల్ట్ చేయవలసిన అవసరం లేదా అనినేను ప్రభుత్వాన్ని అడుగుతున్నాను గ్రామాలలో వారికి అభిమానంవుంటే కన్సల్ట్ చేయవచ్చుతప్ప తప్పకుండా చేసితీరాలనే నియమమేమీ లేదు ఇది చాలా భారం ఒక గ్రామాన్ని పీకి వారింకొక గ్రామంలో కలపవచ్చు ఈ విధంగా చేయాలనుకున్నప్పుడైనా కనీసం వారిని అడగడం అవసరమని, దానినిగూర్చి తిరిగి ఆలోచించమని ప్రభుత్వాన్ని కోరుతున్నాను అంతేగాక, పంచాయితీలోని మెంబర్సు ఎవరైనా, ఏ కారణం చేతనైనా రాజీనామా ఇవ్వదలచుకున్నప్పుడు దానిని ప్రెసిడెంటుకు గాదు, B D O కు పంపించాలిట ఎందుకా ప్రెసిడెంటు అక్కడ? ప్రెసిడెంటుపై వారికి విశ్వాసం లేదు పంచాయితీపై విశ్వాసం లేదు అయితే అది ప్రభుత్వంయొక్క పుద్దేశమని నేను అనుకొనడం లేదు దానినిగూర్చి తిరిగి ఆలోచించాలని కోరుతున్నాను ఇంక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఉన్నారు వారు అంగీకరించిన సూత్రమే B D O. ఏ విధంగా పంచాయితీబోర్డుక్రింద పనిచేస్తున్నాడో, సమితి ప్రెసిడెంటుక్రింద పనిచేస్తున్నాడో E O కూడ అదేవిధంగా పనిచేస్తారా? ఈ బిల్లుప్రకారంమాత్రం ఆయన పంచాయితీబోర్డు ప్రెసిడెంటును భూతరుచేయవలసిన అవసరం లేదు ఆ బోర్డు మీటింగులకు పిలిస్తే, పలికితేమాత్రం సరిపోతుంది. ఈ పద్ధతి బాగుండలేదు B. D O సమితి ప్రెసిడెంటు ఏ విధంగా వుంటారో, అదే విధంగా E O పంచాయితీ ఆధ్యక్షుడు వుండే పద్ధతి ప్రవేశపెట్టాలి

ఇంక బజ్జెటు వుంది బజ్జెటు నిర్ణయం అయినతర్వాత సమితియొక్క ఆమోదం పొందాలి అన్నారు ఇది నాకు చాలా ఆశ్చర్యంగా వున్నది కావాలంటే ప్రభుత్వంఅందుకుకొన్ని సూచనలు చేయవచ్చు అంతేగాని సమితికూడా ఆమోదించాలి అని ఎందుకు పెట్టారో నాకు అర్థం కావడం లేదు వారు సరిగా బజ్జెటు తయారు జేసుకోలేని స్థితిలో వుంటే వారికి సూచనలు యివ్వండి వారికాశక్తిలేకపోతే ఆ శక్తిని యివ్వడానికి ప్రయత్నించాలి అందులో వారేమైనా పొరబాటు చేస్తే గ్రామసభ పెట్టాము, వారు దానికి కావలసిన check .ఇవ్వగలరు అంతేగాని, ఇంకొక పద్ధతిసరియైనది కాదని మనవిచేస్తున్నాను

పంచాయితీ ప్రెసిడెంటుపై ఎంతోమందిఅధికారులను, ఎంతోమంది ఉద్యోగులను పెట్టారు డివిజనల్ పంచాయత్ ఆఫీసర్, ఎక్స్టెన్షన్ ఆఫీసర్, జిల్లా పంచాయత్ ఆఫీసర్, కలెక్టర్, కమిషనర్, వారువరికైనా పవర్స్ డెలిగేట్ చేస్తే వారు యింత మంది వున్నారు పంచాయితీ ప్రెసిడెంటు నిర్వహించే పనులలో వాళ్ళంతా వేళ్లు పెట్టవచ్చు ఆతనికి సహాయం చేయడంకంటే ఆతనిని బయడపడేడట్లు చేయడానికి వారికి ఎక్కువ అవకాశమున్నది అతనేమైనా తప్పులుచేస్తే వాటిని కరెక్ట్ చేసుకోలేని పరిస్థితిలో అతన్ని పెట్టారు అయితే అధికార్లది తప్పు అని తేలినప్పుడు వారిపై ఏ విధమైన చర్యలు తీసుకొనడానికి ప్రభుత్వం నిర్ణయించినదో చెప్పవలసినదిగా అడుగుతున్నాను ఆ విధంగా నిర్ణయించకపోతే అది సరియైన విధానం కాదని మనవి జేస్తున్నాను పంచాయితీ అధ్యక్షులుచేసే ఏ తీర్మానమైనా నచ్చకపోతే వారు రద్దుచేయవచ్చు పంచాయితీబోర్డు మెంబరును రిమూవ్ చేయవచ్చు. పంచాయితీ బోర్డు ప్రెసిడెంటును రిమూవ్ చేయవచ్చు వారి తాలూకు మినిట్స్, అడ్మినిస్ట్రేటివ్ రిపోర్టు వీరివద్ద వుంటాయి ఈ విధంగా రిమూవ్‌చేసే అధికారం పంచాయితీకి తప్ప రెండోవారికి వుండకూడదని నా సంపూర్ణమైన అభిప్రాయం ఈ అధికారం వారికి గాకుండా యింకొకరికి వుండాలనుకుంటే కేవలం గవర్నమెంటుకు మాత్రమే వుండాలి మధ్యన యింకొకరు వుండడం మంచిదికాదని మనవిజేస్తున్నాను ఇందులో యింకొకరి విషయంకూడ వున్నది పంచాయితీ మెంబరు గనుక తన rightsను సక్రమంగా నిర్వర్తించకపోయినట్లయితే వారిని తొలగించవచ్చునుఅన్నారు ఈ కాగితాలన్నీ తిప్పిచూశాను– వారిరైట్స్ ఏమిటో తెలుసుకుందామని అవేమీ ఎక్కడా కనబడలేదు రైట్స్ నిర్వర్తించకపోతే తీసివేస్తాం అనడం ఎంతవరకు న్యాయమో నాకు అర్థం కావటం లేదు ఇది సరియైన విధానం కాదు ఇంక పంచాయతీ అధ్యక్షులకు యిచ్చిన పవర్స్ ఏమిటి, ఉపాధ్యక్షుని ఎన్నుకోవచ్చు ఎన్నికలసమయంలో ఖరీ లో కూర్చోవచ్చు మీటింగులకు సంబంధించి నోటీసులు పంపిస్తారు మెజారిటీతో నిర్ణయాలు చేస్తారు ఈ 3, 4 క్లాజులలో ఆతని అధికారాలు వున్నాయి అంతకుమించిలేవు ఆతనిని తీసివేయడానికి సంబంధించిమాత్రం 20, 30 క్లాజులు వున్నాయి గ్రామాన్ని self-governing unitగా చేయాలనే కాన్‌స్టిట్యూషన్‌లోని ప్రధానమైన ఆశయానికి యిది ప్రోత్సాహకరంగా లేదని ఇంకొక సారి నేను తమద్వారా వారికి మనవిజేస్తున్నాను నేనీవిధంగా తీవ్రంగా చెబుతున్నందుకు ఆపాళ్థంజేసుకోవద్దని వాటిమూన పరిస్థితులు చాలా బాధాకరంగా పరిణమిస్తాయనే విచారంతో యీ విధంగా చెప్పవలసివస్తున్నది. ఎందుకంటే– కాంగ్రెసు తరపున

పూర్వం పంచాయితీ కమిటీలను వేసినప్పుడు వారొక రిపోర్టులో గ్రామాలు—విలేజి ఆఫీసర్సును జమాబంది సమయంలోను యితర సందర్భాలలోను అధికారులు ఏ రకంగా రండి, పొండి అని శాశ్వద్ధకు తెచ్చుకునే పరిస్థితి వుందో, అటువంటి పరిస్థితి పంచాయితీ ఆభ్యుదయానికి వస్తుందేమోనని, దానిని రాకుండా చేయడానికిగాను తగుసూచనలు యిందులో పొందుపరచాలని మనవిజేస్తున్నాను

అటువంటి పరిస్థితి వుండకు, వుండడానికి వీలులేదు. ఆ పరిస్థితిని మాత్రమే స్థిరపర్చగలిగినటువంటి సూత్రం యిందులో ప్రవేశపెట్టవలసిన అవసరం వుందని మనవి చేస్తున్నాను ప్రభుత్వం రిమూవ్ చేయదలచుకుంటే చేయవలసినవారున్నారు ఒక ముఖ్యమైనసూత్రం వుంది గ్రామాలను కొన్ని హద్దులక్రింద విభజిస్తున్నారు స్ట్రీట్ నేమ్స్ మార్పుచేయడానికి వీరికి అధికారమిచ్చారు గ్రామాలలో బ్రాహ్మణవీధి, చాకలివీధి మంగలివీధి, హరిజనవీధి అని కులంపేరులతో యీ వీధులు ఎందుకు? గ్రామాలలో పూర్వంవున్నప్రకారం ఆట్టి కుళ్లుపరిస్థితిని వుంటే ప్రశిడెంటును తీసేయండి, నాకు అభ్యంతరం లేదు ఒక నూతనదృక్పథాన్ని, నూతనతత్వాన్ని ప్రజల్లో కల్పించాలి, మనస్తత్వములో మార్పు రావాలి అనుకున్నాము ఆటువంటి మార్పురావాలనేదే పంచాయితీరాజ్యంలోని ముఖ్యమైన ధ్యేయం ఆటువంటి మార్పులు రాకుండా అడ్డంకులు కల్పిస్తూ, నిరోధంగావున్న మనిషివున్నప్పుడు వాడినిరిమూవ్ చేస్తే బాధలేదు ప్రొహిబిషన్ ఆఫెన్సు వున్నది, పంచాయతీబోర్డు ప్రశిడెంటుకు ప్రొహిబిషన్ ఆఫెన్సులో జుల్మానాపడితే ఆతనిని రిమూవ్ చేయివచ్చు, చేయకూడదా అని తప్పకుండా రిమూవ్ చేయాలని నేను అంటున్నాను ఇందులో యిది డిస్క్వాలిఫికేషనుక్రిందలేదు గ్రామాలలో మోదవున్న మనిషి త్రాగుతాడు, క్రిందవున్న మనిషి పట్టుకోడానికి వీలులేదు అంటే అమలులో ఎట్లా జరుగుతుంది? అందువల్ల వారికి యీ డిస్క్వాఫిలికేషను యివ్వాలని అడుగుతున్నాను లంచగొండితనం– ఎన్నికల సందర్భంలో– బాగా పెరిగింది ఇది మంత్రిగారికి, అందరకూ తెలిసిన విషయం సమితి ఎన్నికలవస్తే ఓటు విలువ ఎంత ఆనేది వస్తోంది గ్రామసభ వుంటే ఎంతయిన్నాడు అనేది కొంచెమైనా ఆయనకి తెలుస్తుంది మొన్న ఎంత యిన్నావు అని జుట్టు ఆందుకుంటారనే, యీ బడ్జటు పాస్ కాదు అంటారనే భయంతో అయినా ఆ మనిషి ఒళ్లు దగ్గరపెట్టుకొని ప్రవర్తిస్తాడనే వుద్దేశంతో, యీ గ్రామసభ ఒక చెక్ గా వుంటుందని గ్రామసభ వుండాలని చెబుతున్నాను. ఎన్నికలలో యిటువంటి పనులు చేశారనే అనుమానం వున్నప్పుడు అటువంటి మనిషిని డిక్వాలిఫై చేయండి, త్రోపిపారేయండి వారిని వుంచడానికి వీలులేదు. కో-ఆపరేటివ్‌లోను, బండి ఎడ్లలోను

వంటివి వున్నాయి అటువంటప్పుడు ఆ మనిషి తన సొంతం కోసం రెండుమూడు సార్లు ఉపయోగించుకున్నాడనే సందర్భం వస్తే అటువంటివానిని డిస్క్వాలిఫైచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను ఇంతటితో నేను శలవుతీసుకుంటున్నాను

శ్రీ ఎ రామచంద్రారెడ్డి (బోనగిరి) —అధ్యక్షా, జాయింటు సెలక్టు కమిటీచే సమర్పించబడిన విలేజి పంచాయితీ బిల్లు యిప్పుడు మనఎదుట వున్నది హైదరాబాద్ గ్రామపంచాయితీ చట్టంలోవున్న ప్రధానాంశాలను తీసుకొని యీ సమన్వయ బిల్లుచేశారని నేను భావిస్తున్నాను హైదరాబాదు గ్రామపంచాయితీ చట్టములో లేనటువంటి ఏ ఒక్క అంశముకూడ యిందులో లేదు అందులో ప్రధానాంశాలుకొన్ని ఇందులో తొలగింపబడినట్లు నేను ఉదాహరణయుక్తంగా చెప్పగలుగుతాను తెలంగాణా చట్టాన్ని, ఆంధ్రప్రాంతంలోవున్న చట్టాన్ని సమన్వయపరుస్తూ మొత్తం ఆంధ్రప్రదేశ్‌కు యీ చట్టం వర్తింప చేయాలనే తలంపుతో— కొంత ఆలస్యం అయినప్పటికీ— తెచ్చినందుకు నేను సంతోషపడుతున్నాను ఈ బిల్లులో కొన్ని మెరిట్స్ వున్నాయి డిఫెక్ట్సుకూడ వున్నాయి మెరిట్స్ చెప్పి డిఫెక్ట్స చెప్పకపోతే బాగుండదు అట్లాగే డిఫెక్ట్స్‌చెప్పి అసలు మెరిట్ చెప్పకపోతే బాగుండదుకాబట్టి రెండూ చెబుతాను ఆంధ్రప్రాంతంలో అమలులో వుండే చట్టములో చేతులెత్తి ఎన్నికలుజరుపుకునే పద్ధతి వుండె దానికి ఇందులో స్వస్తి చెప్పబడింది సీక్రెట్ బాలట్ ద్వారానే ఎన్నికలు జరిపించే పద్ధతి తెచ్చారు ఇంతవరకు డబుల్ మెంబర్ కాన్‌స్టిట్యూయన్సీలుండేవి. వాటిని గద్దుచేసి ప్రతినియోజకవర్గమును సింగిల్ మెంబర్ కాన్‌స్టిట్యూయన్సీగానే గుర్తించారు హైదరాబాదు గ్రామపంచాయితీ చట్టములోగాని, ఆంధ్రచట్టములోగాని స్త్రీలకు ప్రాతినిధ్యము లేకుండె ఆంధ్రచట్టములో ఒకరిద్దరు స్త్రీలను కో-ఆప్ట చేసుకునే పద్ధతి వుండె హైదరాబాదుచట్టములో అటువంటిది లేకుండె. పంచాయితీ కమిటీలో 5 మంది సభ్యులు వుంటే ఒక స్త్రీకి తప్పనిసరిగా ప్రాతినిధ్యం వుండాలని వున్నది 5 మందికంటె ఎక్కువ సభ్యులువుంటే యిద్దరు స్త్రీలకు ప్రాతినిధ్యముండాలని వున్నది అసలు చట్టములోకూడ లేనటువంటి కొత్త అంశము ఇందులో తెచ్చారు ఇది సంతోషించవలసిన విషయం నూటికి 50 మంది వుంటారు కనుక— యిప్పుడు స్త్రీలులేని పంచాయతీ కమిటీలు ఎన్నో వున్నాయి ఈ బిల్లువలన ప్రతి పంచాయితి (కమిటీ)లో కూడ ఒకరిద్దరు స్త్రీలు వుంటారని ఆశించే వీలున్నది గత 5-6 సంవత్సరాలనుంచీ ఒక్క ఎన్నికకూడ సమావేశం జరగని పంచాయితీ కమిటీలుకూడ వున్నాయి ఈ కొత్త

బిల్లులో మూడుమాసాల కంటిన్యూషన్‌గా ఏ ఒక్క సమావేశంకూడ పిలువని అధ్యక్షుని తొలగించే అవకాశం వున్నది ఇది చాల అవసరం ఆట్లా సమావేశం పిలవక పోతే అధ్యక్షపదవి పోతుందనే భయంతోనైనా సమావేశం ఏర్పాటుచేసే అవకాశం వుంటుంది హైదరాబాదు చట్టములో గ్రామసభ ప్రతి సంవత్సరం రెండుసార్లు సమావేశమవ్వాలని వుంది నల్లగొండ జిల్లాలో 900 కమిటీలు వున్నాయి 10-12 పంచాయితీ కమిటీలు గ్రామసభలు చేశాయేమోగాని అంతకంటే లేదు ఇందులో గ్రామసభలు జరపకపోతే ఎంచాయతి కమిటీ సర్పంచిని పంచాయితీ సమావేశం మూడునెలల పీరియడులో ఒకసారికూడ చేయకపోతే తొలగిస్తామన్నంత స్ట్రిక్టుగా కాకపోయినా మూడు మాసాలవరకు అధ్యక్షుని తొలగిస్తామని క్లాజు వుండడం అవసరం సంవత్సరానికి రెండుసార్లు గ్రామసభను పిలవాలని యిందులో చేర్చడం చాల అవసరమని నేను భావిస్తున్నాను గ్రామ జనాభా 500 మందికంటే తక్కువ వున్నప్పటికీ పంచాయతీ కమిటీ వుండాలని వున్నది దీనిని ఆధారం చేసుకొని నల్లగొండజిల్లా, సూర్యాపేట, నాగారం, ఆత్మకూరు బ్లాకులలో 230 మంది జనాభా 81 మంది ఓటర్లు వున్నప్పటికి పంచాయతీ కమిటీ వుండాలని ఆ బ్లాకునుంచి వచ్చింది అది రెండువారాలక్రితం నల్లగొండజిల్లా కిసాన్సు కమిటీ ముందుకు వచ్చింది కనీసం 500 జనాభావుండి, 500 రూపాయలు ఆదాయం వుంటేనే పంచాయతీ కమిటీ ఏర్పాడాలని యింగులో వుండడం అవసరం కనీసం 500 అన్నారు ఆట్లాకాకుండా 500 పాపులేషను, 500 రూపాయల ఆదాయం వుంటేనే ఏర్పాటు చేయాలనివుంటే బాగుంటుంది 500 లోపువున్నా చేయవచ్చు అంటే 239 జనాభా, 80 మంది ఓటర్లు, 300 జనాభా 90 మంది ఓటర్లు వున్నప్పటికీ కమిటీలు కావాలని ఆడగడం జరుగుతుంది ప్రభుత్వ సహకారాలను దృష్టిలో పెట్టుకొని వారు ఆ విధంగా చేయటం జరిగింది దానివల్ల అనర్థకాలు వస్తాయి స్వయంపోషకంగా వుండజాలవు 5మంది పోటీచెస్తే ఒక్కొక్కరికి 15 మంది ఓటర్లకంటె ఎక్కువ వుండరు ఎవరైనా కొంతమందిని 4-5 రోజులు సురక్షిత స్థానంలో వుంచి పోలింగునాడు తీసుకువస్తే సెగ్గుతాడు ఇలాంటి అవకాశాలు లేకుండా 500 జనాభా, 500 రూల ఆదాయం వుంటేనే పంచాయతీ కమిటి నిర్మించడానికి అవకాశం వుండేట్లు చట్టములో తేవడం చాల అవసరమని మనవిచేస్తున్నాను 74వ క్లాజులో స్పెషలు టాక్సులు విధించడానికి అధికారం యిస్తున్నారు ఆస్థిపన్ను, వృత్తిపన్ను, స్థిరాస్థిపన్ను, ఇంటి పన్ను వంటివెన్నో వున్నాయి స్పెషలుటాక్సుకూడ విధిస్తామంటే ప్రజలకు కష్టం కలుగుతుంది ఇట్లా పన్నులమీద పన్నులు వేస్తే ఎట్లా? గత పది సంవత్సరాలనుంచి

శాసనసభలో ఏదో పన్నులు విధిస్తూ బిల్లులు వస్తూనే వున్నాయి అదనపుశిస్తుల, వ్యవసాయేతర భూములపై పన్ను, సేల్సు టాక్సు– అన్నీ విధిస్తూ పంచాయతీ కమిటీలుకూడ స్పెషలు పన్నులు విధించాలంటే గ్రామప్రజలకోపానికి గురికావలసివుంటుంది ఈనాడు అవి స్వయంపోషకంగా లేనిమాట వాస్తవం హైదరాబాదు చట్టముప్రకారము ప్రభుత్వం తమ రెవిన్యూ ఆదాయమునుంచి 15 పర్సంటు పంచాయతీ కమిటీలకు యివ్వవచ్చునని వుంది ప్రభుత్వం తనమీద భారంపడుతుందనే వుద్దేశంతో, తన బాధ్యతను గుర్తించక, పంచాయతీ కమిటీలే కొత్తపన్నులు విధించుకోవాలనడం బాగా లేదు స్పెషలుటాక్సు విధించే 74వ క్లాజు వుండగూడదని, దానిని తొలగించాలని కోరుతున్నాను క్లాజు 165 న్యాయపంచాయితీలకు సంబంధించినది వాటినిగురించి చాలా విచిత్రంగా ఇందులో తెలుపబడ్డది మూడునుంచి అయిదుగ్రామాలవరకు గ్రూపుచేసి న్యాయపంచాయితీ ఏర్పడాలి అన్నారు ఒక స్త్రీ ఒక షెడ్యూల్డు కులంవాడు అంగులో ఉంటాడని ఉన్నది మూడు గ్రామాల గ్రూపుకు ఒక న్యాయపంచాయితీ ఏర్పాటుచేస్తే ఒక పంచాయితీ కమిటీలో అయిగురు సభ్యులుంటే— మొత్తం 15 మంది అయితే— వారందరు న్యాయపంచాయతీని ఎన్నుకోవాలన్నమాట ఒక పెద్దమనిషి దుర్మార్గ చేతపుచ్చుకుని రెండువేల రూపాయలు పుచ్చుకుని అంగులో 8 మందిని తిరుగతో శ్రీరంగమో తీసుకొనిపోతే పోలింగు నాడు న్యాయాధిపతి అయిపోతాడు మూడు సంవత్సరాలవరకు కూర్చుంటాడు ఇలాంటి వినుర్మలు తెలంగాణా కీజిసులేటివ్ కమిటీలో జరిగాయి ఉన్నదిఉన్నట్లే ఇంగులో చేర్చారు దానివల్ల ప్రతిగ్రామంలోను సుఖం తగవులు, గ్రూపుతగవులు చాలా ఉధృతస్థాయికి పోతాయి సమితులు అనలులోకి వచ్చినతరువాత 10 వేల రూపాయలు చేతబుచ్చుకుని రమిలిచేర్మెన్ అయి ఏవిధంగా ఏకచ్ఛత్రాధిపత్యం చేస్తున్నారో చూస్తున్నాము మూడునుంచి అయిదుగ్రామాలను గ్రూపుగా చేస్తే అంతా యుద్ధగంగంగా తయారవుతుంది ఈ ఎద్దడిని కాకుండా ప్రత్యక్ష ఎన్నికలద్వారా జరపడం చాలా అవసరం పరోక్ష ఎన్నికలద్వారా న్యాయపంచాయితీకి ఎన్నికలు జరిగితే దేశానికి అరిష్టదాయకం, నష్టదాయకం ప్రత్యక్ష ఎన్నికలద్వారా న్యాయపంచాయితీను ఏర్పడేటట్లు మార్పులుచేయాలని సూచిస్తున్నాను ఇప్పుడు పంచాయతీకమిటీలు స్వయంపోషకంగా లేవు తెలంగాణాలో 7, 8 సంవత్సరాలుగా పంచాయితీ కమిటీలున్నా house tax విధించి వసూలుచేయలేని ఉదాహరణలున్నాయి. కనీసం ఒక clerkను పెట్టుకుని పంచాయితీ కార్యకలాపాలు చూచుకోవాలన్నా వీలులేని పరిస్థితులున్నాయి. హైదరాబాదు గ్రామపంచాయితీ చట్టంలో

నూటికి 15 వంతులు రిసెన్యూనుంచి తీసిఇవ్వాలని ఉంది ఆ ప్రధాన అంశాన్ని ఎందుకు తొలగించడం జరిగింది ఆట్లాచేరి స్తే ప్రభుత్వంపై భారంపడుతుంది కనుక దానిని వదలివేయడం జరిగింది Excise, మాల్ గుజారీ అనేక ఆదాయాలున్నాయి వాటిక్రింద 30, 40 వేలు గ్రామాలలో చెల్లిస్తూంటారు అందులో 15% ఇచ్చే పద్ధతిశాకుండా ఇష్టంవచ్చినపన్నులు పంచాయితీలు వేసుకోవాలనడం ప్రభుత్వం తన బాధ్యత గుర్తించడం కాదు మాల్ గుజారీలో నూటికి 30 రూపాయలై నా ఇవ్వడం అవసరం ఇతరరాష్ట్రాలలో ఆ విధంగా ఇస్తున్నారు ఇతరరాష్ట్రాలలో ఇస్తున్న ప్పుడు ఇక్కడ ఆవిధంగా ఎందుకు అనుకరించకూడదు ? ఇతరరాష్ట్రాలలో భూమిపై పన్నులుహెచ్చిస్తే ఆ ప్రకారంగా విధిస్తున్నాము అంటున్నారు. ఇతరరాష్ట్రాలలోని ప్రభుత్వాలు రైతాంగానికి హక్కులు ఇచ్చినపుడు వాటిని ఇవ్వడం తమ కర్తవ్యంగా భావించి పంచాయితీ కమిటీలకు రిసెన్యూనుంచి 30% ఇవ్వడానికి చర్యతీసుకోవాలని నేను చెబుతున్నాను అధ్యక్షులను simple majorityతో ఎన్నుకుంటారు దించాలంటేమాత్రం 2/3 మెజార్టీ ఉండాలన్నారు ఇదివరలోమాదిరి మూడు సంవత్సరాలకుకాకుండా ఈ చట్టంక్రింద అయిదు సంవత్సరాలకు ఎన్నుకోబడతాడు శాసనసభలోకాని పార్లమెంటులోకాని మామూలుమెజార్టీతో ఒకసారి ఎన్నుకోబడ్డారంటే తిరిగి మామూలుమెజార్టీతోనే దించివేసే అవకాశం ఉన్నది పంచాయితీ కమిటీ ఒకసారి simple majorityతో ఎన్నుకోబడినతరువాత అయిదు సంవత్సరాలు ఏ పిచ్చిపనులుచేస్తున్నా 2/3 మెజార్టీలేకుండా దించడానికి వీలులేదంటే అది చాలా నష్టదాయకం ప్రజాస్వామికం కాదు Simple majorityతో వారిని దించివేసే అవకాశం ఉండాలని నేనుకోరుతున్నాను హైదరాబాదు గ్రామపంచాయితీచట్టంకూడా చాలాబాగున్నది కాని ఆరుసంవత్సరాలుగా అందులోవున్న అంశాలను అమలుచేయలేదు నూతనదృక్పథంతో మంత్రిచెన్నారెడ్డిగారు ఈచట్టాన్ని తెచ్చారని ఆవైపునుంచి ఈవైపునుంచికూడా చెప్పారు హైదరాబాదు చట్టంలో లేని అంశము ఇందులో ఒక్కటి కనిపించడంలేదు ఆనాడు ఎన్నికలే మంత్రిగారిని కూడా ఇదేవిధంగా శ్లాఘించారు ఆరట్టంచేసి 8 సంవత్సరాలైనది కాని చట్టం కాగితంమీదనే ఉండిపోయింది నాడైనా వట్టిపాగడ్తలు చేయడంవల్ల లాభంలేదు అందులోని అంశాలను అమలుచేయడానికి పూనుకుంటేనే ప్రజాస్వామికం వర్ధిల్లుతుంది కాగితాలమీదనున్న చట్టాలనుచూసి సంతోషపడితే లాభంలేదు పార్టీ తత్వాన్ని గ్రూపుతత్వాన్ని విడనాడి ప్రజశ్రేయస్సును ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని చట్టాన్ని పరిపుష్టం చెయడానికి మంత్రిగారు కృషిచేస్తారని ఆశిస్తున్నాను బి

శ్రీ రామమూర్తిగారు అనేకవిషయాలు చెప్పారు ఈ చట్టాన్ని ఇంకా బాగుపరచడానికి కృషిచేసి ఈనాడు చేసినచట్టాన్ని తు చ తప్పకుండా అమలుచేస్తే ప్రజానీకానికి మేలుకలిగిఉది అని చెప్పడానికి వీలుంటుంది ఈ విషయం మంత్రిగారి దృష్టికి తెస్తున్నాను మంత్రిగారు ఇక్కడలేకపోయినా ఇతరమంత్రులు నోట్ చేసుకుంటున్నారనే అనుకుంటాను ఈ చట్టానికి సవరణలను మంత్రిగారు విశాలదృష్టితో ఆలోచించి చట్టాన్ని బాగుపరచడానికి కృషిచేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను

(శ్రీ వి. సన్యాసినాయుడు (ఎలమంచిలి) – అధ్యక్షా, గౌరవనీయులైన ప్రణాళికమంత్రిగారు ప్రవేశపెట్టిన పంచాయితీ బిల్లును సమర్థిస్తూ పంచాయితీ పరిపాలనలోనికొన్ని విషయాలనుగురించి ప్రభుత్వదృష్టికి తెస్తున్నాను ప్రస్తుతం మేజర్ పంచాయితీలలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లను నియమించారు అటువంటిచోట్ల పంచాయతీ అధ్యక్షునికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరునకు అభిప్రాయభేదాలు వచ్చినపుడు కొన్ని పరిపాలనలోపాలు కలుగుతున్నాయి Cheque drawing power, administrative power రెండూ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరునకే ఉంటాయి అటువంటి అభిప్రాయభేదాలు వచ్చినపుడు, ప్రజలనుంచి ఎన్నికైవచ్చిన ప్రసిడెంటు తన ఇష్టానుసారం ప్రజాహితకార్యక్రమాలు సాగించడంలో ఆటంకాలు కలిగించడానికి వీలులేకుండా cheque drawing powerనుకూడ అధ్యక్షునికే కలిగిస్తారని ఆశిస్తున్నాను సిబ్బందిలో లోపాలుంటే ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు charges frame చేయడం, ప్రసిడెంటుగారి సమక్షంలో punishmentను పెట్టడం జరుగుతోంది ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు charges frame చెస్తే ప్రసిడెంటు తుంచినపుడు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరునకు విలువలేకుండా పోతుంది Charges frame చేయడంలోకాని punishmentను ఇవ్వడంలోకాని అధికారాన్ని ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌కో ప్రసిడెంటునకో కలుగజేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను పంచాయితీలలోని మార్కెట్లు విషయంలో పంచాయితీకి చెందేవి, సమితులకు చెందేవి తెలియడానికి వీలుగా ఇంతమొత్తం — ఈ పదివేలకులోపుగావుంటే పంచాయతీలు, పైగావుంటే సమితులు అని– అంకె నిర్ణయించి ఉత్తరువులు జారీచేయడం అవసరం అని ప్రభుత్వ దృష్టికితెస్తున్నాను పంచాయితీల విభజనసందర్భంలో ఈసుధ్య ఆంధ్ర ఏరియాలో ప్రతిజిల్లాకు ప్రభుత్వంనుంచి ఆర్డర్లు వచ్చినట్లు విన్నాము వెయ్యిజనాభావున్న గ్రామానికి కాని వెయ్యిరూపాయలకంటె ఆదనంగా రాబడివచ్చే గ్రామాలకు కాని సపరేట్ పంచాయితీ చేయాలికాని అంతపైతక్కువగావుండే గ్రామాలను విడదీయటానికిబదులు కలిపి ఒకే పంచాయితీగా ఉంచాలని ఉత్తరువులు ఇచ్చినట్లు తెలుస్తోంది.

తెలంగాణాలో 500మంది వుంటేనే విడిగా పంచాయితీలు చేస్తున్నప్పుడు ఆంధ్ర ప్రాంతాలకు ఇట్లాచేయడం అసమంజసము పంచాయతీరాజ్‌లో నాలుగైదు గ్రామాలనుకలిపి ఒకగ్రూపుగాచేసి ఒకే పంచాయితీచేస్తే అధ్యక్షులు మెజార్టీగావుండేపెద్ద గ్రామాలవారికే అవడం, చిన్నగ్రామాలవారికి కావలసిన సౌకర్యాలు చేయక పోవడం జరుగుతుటుంది వారు ఏమిచేసినా మెజార్టీ basis మీద చేయడంవల్ల పెద్దగ్రామాలవారే అనుభవించడం జరుగుతూంటుంది. రాబోయే సంవత్సరంలో ఎన్నికలు జరుగుతాయి తరువాత అయిదుసంవత్సరాలవరకు చిన్నగ్రామాలవారు ఇబ్బందిపడవలసిఉంటుంది మా ఎలమంచిలి తాలూకాలో నా నియోజకవర్గంలో జంపపాలెం, మూలదంట అనే రెండుగ్రామపంచాయితీలున్నాయి కారణాన్ని దాటవలసిఉందికాబట్టి పంచాయితీ fund నుంచి కొంతడబ్బు ఇస్తే boat వేర్పాటు చేస్తాం అని కలెక్టరు అంటే అవతలగ్రామంవారి అభిప్రాయం లేకుండానే మాకు boat అక్కరలేదని వ్రాసిఇచ్చారు తరువాత తెలుసుకొని బాధపడ్డారు బాధ పడినా ఏమిచేయడానికి సావకాశం లేకపోయింది ప్రతిచిన్నగ్రామానికి పంచాయితీని ఏర్పాటుచేసే అవకాశమను కల్పించడము చాల సమంజసము రు 1000/-లకుపైన రాబడి, 1000 కన్న అదనముగా జనాభావున్నట్లయితే ఆటువంటి గ్రామాలను విడదీయడానికి అవకాశములేదనే ఉత్తర్వువుందట రు 1000/-కు అదనముగా రాబడి, 1000కన్న ఎక్కువ జనాభావున్నప్పటికి తగవులలోపడి పరిపాలనలో లోపాలకు పాల్పడుతున్నారు 500 జనాభావున్న గ్రామాలకు రెవెన్యూ గ్రామముగాని, విడిగావున్నా పంచాయతీలుఇచ్చి పంచాయతీ పరిపాలనను సార్థకము చేయాలని మనవిచేస్తున్నాను రేపు రాబోయే ఎన్నికలు రహస్య ఓటింగు పద్ధతి ద్వారా జరపడానికి ఏర్పాటుచేసినందుకు మంత్రిగారు ఎంతో అభినందనీయులు ఫార్టీగుర్తులనుమానివేసి ప్రభుత్వముచేతఆ మోదించబడ్డగుర్తులనే అభ్యర్థులకుఏర్పాటు చేసి ఎన్నికలు జరిపించడము అవసరము. మెంబర్సు ఎన్నిక అయినతరువాత ప్రెసిడెంటు ఎన్నిక జరుగుతుంది అప్పుడు కొంతమంది మెంబర్సును దాచడము, కొంతమంది సభ్యులకు డబ్బు ఇచ్చి ప్రెసిడెంటుగా ఎన్నికఅవడము జరుగుతోంది కాబట్టి మెంబర్సు ఎలాఅయితే ప్రజలచేత ఎన్నుకోబడుతున్నారో అలాగే ప్రెసిడెంటుకూడా ప్రజలనుంచే ఎన్నికయ్యే అవకాశము ఏర్పాటుచేస్తే ఈ లంచగొండితనానికి అవకాశము వుండదని మనవిచేస్తున్నాను గ్రామసభను ఏర్పాటు చేస్తున్నారు. 6మాసాలకొకసారి ఈ సభను ఏర్పాటు చేయాలనే ప్రొవిజను వుంది సమంజసమే. కాని 6 మాసాలకొకసారి అక్కరలేదు సంవత్సరానికొకసారి అయితే బాగుంటుంది

గ్రామపరిపాలనలో పెద్దకార్యక్రమము వుండదు 6 మాసాలకొకసారి పెట్టమన్నాను కాబట్టి పెడుతున్నామనే రికార్డులో వుంటుందితప్ప వేరే కార్యక్రమము ఏమీ వుండదని మంత్రిగారిదృష్టికి తీసుకొనివస్తున్నాను విశ్వాసరాహిత్య తీర్మానము విషయము చాల సబబుగా వుంది ఒకమారు ఎన్నికైన పంచాయితీబోర్డుప్రజ హిత వయిన కార్యాలు చేయకుండావున్నప్పుడు వారిని తొలగించే అవకాశమును ఏర్పాటు చేసినందుకు అభినందనలు తెల్పుతున్నాను విశ్వాసరాహిత్య తీర్మానమును తీసుకొని రావడానికి ఒక సంవత్సరము గడువుండాలని అన్నారు ప్రతిసంవత్సరము ఎవరో ఒకరి ఆగ్రహానికి లోబడి పంచాయతీ పరిపాలన కుంటుపడేదానికి అవకాశము వుంటుంది కాబట్టి ఒక ఎన్నికకాలములో ఒక్కసారిమాత్రము విశ్వాసరాహిత్య తీర్మానము ప్రవేశపెట్టవచ్చునని పెడితే బాగుంటుందని ప్రభుత్వదృష్టికితెస్తూ శలవు తీసుకొంటున్నాను

శ్రీ యస్ యతిరాజారావు (చన్నూర్) —అధ్యక్షా, మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును బలపరుస్తున్నాను ఇలాంటి అభ్యుదయకరమైన బిల్లును ప్రవేశపెట్టినందుకు వారినిఅభినందిస్తున్నాను గౌరవసభ్యులు వాయగ్రీవాచారిగారు చెప్పినట్లు తెలంగాణా ఆక్ట్ సెక్షను 52 ప్రకారము ఎవరైనా గ్రామాలలో ఇళ్ళుకట్టుకోడానికి పంచాయితీలు పెర్మిషన్ ఇవ్వవలసి వచ్చేది ఆట్లాగే దీనిలోకూడ అది చేర్చాలని కోరుతున్నాను అవిశ్వాస తీర్మానమును తెచ్చి సర్పంచ్ ను తొలగించినపుడు చార్జి ఇప్పించే అవకాశము దీనిలో లేదు దానినికూడా దీనిలోచేర్చాలని మనవిచేస్తున్నాను. చార్జి ఇవ్వాలని ఎక్కడనుంచి ఆర్డర్సు ఇస్తారు? చార్జి ఇవ్వకుండావుంటే ఏమిచేయాలనేది దీనిలో లేదు Legal చర్య తీసుకోవాలన్నా అవకాశము లేదు అందువల్ల అటువంటి అవకాశాన్ని ఇందులో కల్పించాలని కోరుతున్నాను అవిశ్వాసతీర్మానపు రిజల్యూషన్ను R D. O కి ఇవ్వాలని చెప్పారు R D O కాకుండా District Panchayat Officer అని పెడితే బాగుంటుంది. R D O కి పంచాయితి పరిపాలనతో ఎమీ సంబంధము వుండదు ఏ మెంబరు ఎప్పుడు తొలగిపోయినప్పటికి ఆ information District Panchayat Officerకి పోతుంది. Resolutionను R D. O కి ఇస్తే ఆయన D P O ను అడిగి అక్కడనుంచి సమాచారము తెప్పించుకొని దానిప్రకారం నోటీసు ఇవ్వడం జరుగుతుంది ఈ విధముగాకాకుండా R D O నే ఏర్పాటుచేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను వరంగల్లుజిల్లాలో ఒక గ్రామముయొక్క ప్రెసిడెంటు ఇద్దరు

సభ్యులను తొలగించారు ఆ సమాచారాన్ని డెప్యూటీ కలెక్టరుకు పంపడం జరిగింది ఆ తొలగించబడిన సభ్యులకు డెప్యూటీకలెక్టరు నోటీసు ఇవ్వలేదు ఇంకొక డెప్యూటీకలెక్టరు ఈమధ్య ఆక్కడకు వచ్చినతరువాత నోటీసుఇచ్చి పిలిపించడము జరిగింది ఇలాంటి అవకతవకలు జరుగుతున్నవి Delegation of powers గవర్న మెంటు ఎవరికిపడితేవారికి ఇవ్వవచ్చునని పెట్టారు జిల్లాకలెక్టరుకు అధికారాలుతక్కువలేని అధికారులకే delegate చేసే ఏర్పాటుచేయాలని కోరుతున్నాను అవిశ్వాసతీర్మానము నెగ్గినతరువాత notification జరిగేవరకు ఎన్నికలు జరుపబడవు అని అన్నారు ఆది ఎప్పటివరకు అనేది పైసు లిమిట్ లేదు కాబట్టి specificగా ఒక పిరియడ్ ఏర్పాటుచేస్తే బాగుంటుంది శ్రీరామమూర్తిగారు మాట్లాడుతూ సభ్యుని రాజీనామా B D O కి ఇవ్వడము సమంజసముకాదు పంచాయితీ అధ్యక్షునికే ఇవ్వడం బాగుంటుందని చెప్పారు దీనివల్లచాలగందరగోళము జరుగుతుంది ఆ సభ్యుడు సంతకముపెట్టనిదె పంతకముపెట్టినట్లుగా ఎన్నో రాజీనామాలు ఆమోదించడము జరిగింది ఎన్నోకేసులు దీనికి సంబంధించినవి కోర్టులో నడుస్తున్నవి జనగామ తాలూకాలో ఎన్నో జరిగినవి కాబట్టి బిల్లులోవున్నప్రకారం B D O కే ఇవ్వాలవి, B D O లేనిచోట డివిజనల్ పంచాయతీ ఆఫీసరుకో డిస్ట్రిక్ట పంచాయతీ ఆఫీసరుకో ఇవ్వాలనే పద్ధతి వుండాలని మనవిచేస్తున్నాను ఈ బిల్లును ప్రవేశపెడుతూ మంత్రిగారు ఎన్నికల అధారటీగురించి చెప్పారు R D O ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు దానిని సంపూర్ణముగా వ్యతిరేకిస్తున్నాను కలెక్టరు ఎన్నికల అధారిటీగావుంటే బాగుంటుందికాని R D O వుండడము సక్రమమైన పద్ధతి కాదని నామనవి దానివల్ల పంచాయతీ వ్యవహారాలలో రెవెన్యూ ఆఫీసర్సుయొక్క జోక్యము ఎక్కువయిపోతుంది కాబట్టి కలెక్టరు ఆధ్వర్యములోనే ఎన్నికలు జరపడము ఉంచిది. పంచాయతీరాజ్‌తో సంబంధమున్న జిల్లా పంచాయతీ ఆఫీసరు, ప్రాంతీయ జిల్లాపరిషత్తు మొదలైన అధికారులు వున్నారు. వారిని అసిస్టెంట్సుగా పెట్టుకొని జిల్లాకలెక్టరు ఎన్నికలను నిర్వహించవచ్చు కాబట్టి ఈ అధికారాన్ని జిల్లాకలెక్టరుకు ఇవ్వాలని మనవిచేస్తున్నాను సెక్షన్ 46లో కమిషనర్ ఎంచాయితియొక్క ఆర్డర్‌ను కాన్సిల్ చేయవచ్చు, సస్పెండ్ చేయవచ్చు వని అన్నారు ఆక్కడ modify అనేమాటచేర్చితే బాగుంటుంది గ్రామపంచాయితీ ఒక తీర్మానం చేస్తే అది సక్రమంగా లేనప్పుడు కోర్టుకు వెళ్ళే అధికారం లేదు కమీషనర్ చేసే వాటిమీద రివిజన్ పవర్స్ గవర్నమెంటుకు వున్నాయి. పంచాయితీ చేసేవాటిమీద రివిజన్ పవర్స్ గవర్నమెంటుకు లేవు అందువల్ల సెక్షన్ 46లో మోడిపై అనుమాట

చెరిస్తే బాగుంటుంది తీర్మానాన్ని రద్దుచేయటంకాక ఈ విధంగా చేస్తే బాగుంటుందని పంచాయితీలకు ఒక డైరెక్షన్ ఇచ్చే పద్ధతిగా మోడిఫైచేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ జి సి కొండయ్య — అధ్యక్షా, చాలా విశాలమైన సూత్రంతో ప్రాంతీయంగా వున్న పంచాయితీ చట్టాలను సమన్వయం చేసి ఒకే చట్టంతో పంచాయితీ రాజ్యాన్ని పునర్నిర్మించడానికి ప్రయత్నిస్తూ మంత్రిగారు ఇంత పెద్ద బిల్లు ప్రవేశపెట్టినందుకు వారిని అభినందిస్తూ ఈ బిల్లును అమలు జరిపేముందు కొన్ని విషయాలను ఒక్కసారి ఆలోచించుకోవటం మంచిదని నా అభిప్రాయం మా జిల్లాకు సంబంధించి గతంలో జరిగిన పంచాయితీ ఎన్నికలను చూస్తే జిల్లా పంచాయితీ ఆఫీసర్ ఎన్నికలను జరిపించారు అక్కడ వున్న ఒటర్లసంఖ్య, పార్టీ బలాబలాలతో సంబంధం లేకుండా ఆ పంచాయితీ ఆఫీసర్‌తో కుమ్మక్కు చేసుకోగల్గితే ఎవరు గెలిచేది, ఎవరు ఓడేదీ తేలిపోతుంది. అటువంటి పరిస్థితులు కలుగకుండా వుండటానికి ఈ బిల్లులో కొన్ని సూత్రాలు చూపించినా వాటిలోకూడ కొన్ని ఇబ్బందులు వున్నాయి రహస్య ఓటింగ్ పద్ధతిని ప్రవేశపెట్టినా దానినికూడా తారుమారు చేయటానికి చట్టంలో వున్న కొన్ని లోపాలవల్ల పీలవుతుందని మనవిచేస్తున్నాను నామినేషన్స్ దాఖలు అయిన తరువాతకూడా ఓటర్స్‌లో చేరటానికి అవకాశం వుంది కేవలం 7, 8 సీట్లు వుండే పంచాయితీలలో ఒకటి రెండు ఓట్లు తేడాతో సీట్లు తారుమారయ్యే పరిస్థితులు వుంటాయి కనుక ఆలా చివరిక్షణంలో ఓటర్స్‌లిస్ట్ పేర్లు చేర్పించే పద్ధతిని మార్చాలి ఆలా చేయకపోతే ఆఫీసర్లతో రాజకీయ నాయకులు కుమ్మక్కు అయి రూపాయి, అర్ధరూపాయి చెల్లించి సీట్లను తారుమారు చేయవచ్చు అందువల్ల ఎలక్షన్స్ నోటిఫై అయిన తరువాత కొత్తగా ఒటర్స్‌ను చేర్చుకోకుండా వుండేటట్లు చేయాలి అంతగా అయితే contest చేసేవారికి మాత్రమే అలా చేరే అవకాశము ఇచ్చి ఓటింగ్ మాత్రం లేకుండా చేయాలి పంచాయితీ యాక్టు రాకముందు పంచాయితీల విభజన జరిగేటప్పుడు నాయకులు బయలుదేరి ఎవరెవరు వుండాలో ముందే నిర్ణయించుకొని అంతా తమవారే వచ్చేటట్లు చేసుకొనేవారు అందువల్ల పంచాయితీలను విభజించేటప్పుడు స్పష్టమైన సూత్రంతో విభజిస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను డబ్బుతో సంబంధం లేకుండా జనాభాబట్టి నిర్ణయం చేయాలి డబ్బును దృష్టిలో పెట్టుకొని చేస్తే ఎక్కువగా డబ్బుగలవారు తమ అభివృద్ధి కార్యక్రమములు ఎక్కువగా చేసుకొంటారు డబ్బు తక్కువగా వున్నవారు ఎక్కువగా బాధపడ

తారు డబ్బు ఎంతవచ్చినా ప్రభుత్వం ప్రత్యేక సదుపాయాలను కలుగచేస్తే చేయవచ్చు కాని డబ్బు కారణంగా గ్రామానికి వుండే హక్కులు లేకుండా వుండటం మంచిదికాదు కనుక డబ్బునుబట్టి గాక జనాభానుబట్టి ఒక యూనిట్‌ను fix చేయాలని కోరుతున్నాను పంచాయితీలు సమితులకు పునాదులు అవుతాయి సమితులు పరిషత్తులకు పునాదులు ఆవుతాయి పంచాయితీలలో ఎన్నికలు స్వేచ్ఛగా జరుగుతాయనుకోవటం భ్రమ అందువల్ల ఎట్టి కుతంత్రాలు జరుగకుండా పంచాయితీల విభజన జనాభా ప్రాతిపదికమీద జరిగి స్పష్టమైన కార్యక్రమాలను నిర్ణయిస్తే బాగుంటుందని నేను అభిప్రాయపడుతున్నాను

విశ్వాసరాహిత్య తీర్మానంగురించి కొన్ని విషయాలు మనవిచేయదలచుకొన్నాను ప్రెసిడెంటును మెంబర్స్ ఒక్క ఓటు మెజారిటీతో ఎన్నుకొంటున్నప్పుడు తీసివేయటానికి మూడింట రెండువంతులు వుండాలనటం అసమంజసంగా వుంది గ్రామాలలో మూడింట రెండువంతులు మెజారిటి రావటం అంటే చాలా కష్టం. ఒకసారి చొరబడిన తరువాత ఏదో కుమ్మక్కుచేసి ఆ సంఖ్యను గాకుండా చేయటానికి ప్రెసిడెంటు ప్రయత్నిస్తాడు కాబట్టి ఎన్నుకొనటానికి మెంబర్స్‌కు ఎలాంటి హక్కు, అవకాశము వున్నదో, తొలగించటానికి కూడా అలాంటి హక్కు, ఆవకాశము వుండాలి అలా వుండటంవల్ల పదేపదే విశ్వాసరాహిత్య తీర్మానములు వస్తాయని సందేహించనక్కర లేదు గ్రామస్థులకు అన్ని విషయాలు తెలుసు పదేపదే విశ్వాసరాహిత్య తీర్మానములు తేవటంవల్ల పంచాయితీలు దెబ్బతిని కార్యక్రమములు జరుగవు కనుక జాగ్రత్తగా చూసుకోవాలని గ్రామస్థులకు తెలుసు వారే చక్కగా మేనేజ్ చేసుకొంటారు. అందువల్ల ఒక్క ఓటు మెజారిటీతో ప్రెసిడెంటును దించివేసే అధికారం మెంబర్స్‌కు ఇవ్వాలని కోరుతున్నాను పంచాయితీ ఎన్నికలలో కక్షలు పెంచుకోటానికి దీనిలో వున్న సూత్రాలు తోడ్పడకుండా వుండటానికి కొత్త ఎన్నికల పద్ధతి ప్రవేశపెడితే బాగుంటుందని విశ్వనాథంగారు చెప్పారు దానినిగురించి ఆలోచించవని మంత్రిగారిని కోరుతున్నాను పెక్కు వార్డులు పెట్టి రకరకాల పెట్టెలు పెట్టి ఎన్నికలు జరపటం కన్న ఎంతమంది నిలబడతారో వారందరి పేర్లు ఒకే లిస్ట్‌లో ఎనౌన్స్‌చేసి ఎంతమందికి ఓటుచేయాలో తెల్పి దానిప్రకారం బలాన్ని తెలుసుకొని వరుసగా ఎక్కువ ఓట్లు వచ్చినవారు ఎన్నికయినట్లు డిసైడ్ చేస్తే బాగుంటుంది ఆలాచేస్తే గ్రామాలలో టెంక్షన్ తగ్గించటానికి వీలుంటుంది ప్రెసిడెంటునుకూడా మెంబర్స్ ఎన్నుకోకుండా మొత్తం ఓటర్స్ అంతా ఎన్నుకొనేట్లుగాకూడా వుంటుంది ప్రెసిడెంటు డబ్బుతోనూ, కులం పేరుతోనూ హైదరాబాద్ గవర్నమెంటు అంతా వాడే అని

చెప్పకోకుండానూ, తన పలుకుబడి ఉపయోగించుకోకుండా వుండేందుకు ఈ పద్ధతి ఉపయోగపడుతుంది ఒకేసారి మెంబర్ల ఎన్నిక, ప్రెసిడెంటు ఎన్నికకూడా జరిగి పోతుంది అందరికంటె ఎక్కువ ఓట్లు వచ్చినవారు ప్రెసిడెంటు అవుతారు. ఆ పద్ధతి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను

*(Mr Speaker in the Chair)*

ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగితే ప్రభుత్వం కొంత డబ్బు ఇస్తుందని చెప్పటం సరైన పద్ధతి కాదనిపిస్తున్నది ఒకసారి ప్రజాస్వామ్యాన్ని గుర్తిస్తూ, ప్రజాభిప్రాయాన్ని గుర్తిస్తూ మరోప్రక్క ఏకగ్రీవంగా జరిగితే డబ్బు ఇస్తామనటం సరైనదికాదు అందువల్ల అటువంటి క్లాజు లేకుండా చేస్తే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను ప్రజలను నమ్మాలి, ప్రజలకు సర్వీ కార్యక్రమములు చేసుకొనే వీలు కలుగచేయాలని చెప్పారు ప్రజలు తమ ఇష్టంవచ్చినట్లు పనిచేసుకోటానికి రాజకీయ నాయకులం మనం అసలు ఒప్పుకుంటామా అని నేను అడుగుతున్నాను ఇక్కడుండే పంచాయితీలలో ఎవరు వుండాలి, సమితులలో ఎవరు వుండాలి అనేది నిర్ణయిస్తున్నాము మా జిల్లాలో ఒక సమితికి ఎన్నికలు జరిపవలసి వచ్చింది, ఒకవ్యక్తి ఓడిపోతాడనుకొన్న వెంటనే గవర్నమెంటు స్టే ఇచ్చి కౌన్సిల్ మెంబర్స్‌ను నుగ్గురిని వోటర్స్‌గా ఇంక్లూడ్ చేశారు దానిమీద హైకోర్టుకు వెడితే హైకోర్టువారు అలా చేయటం తప్పు అని అన్నారు. 4, 5 నెలలలో ఎట్లానూ ఎన్నికలు జరగబోతున్నప్పుడు ఈ మధ్య ఏమి ఉపద్రవం వచ్చిందనో కాని కొందరిని తీసివేసి, కొందరిని దాచి తాము ఒకటి రెండు ఓట్లు మెజారిటీతో గెలుస్తామన్న గ్యారెంటి వచ్చిన తరువాత వారు ఎన్నికలకు డేట్ డిక్లేర్ చేశారు దానిపై హైకోర్టుకు వెడితే ఎన్నికలు జరగటానికి వీలులేదన్నారు ప్రజల మీద నమ్మకం వున్నవారికి స్టే ఆర్డర్స్‌మీద బ్రతకవలసిన అవసరం ఏమివుంటుంది? గవర్నమెంటు సదుద్దేశంతో ఒక చట్టం చేసినా అది సద్వినియోగం కావటంలేదు పాలసంఘంనుండి పంచాయితీ సమితులవరకు కొన్ని కటుంబాలే మురాలు, గ్రూపులుగా తయారవుతున్నాయి ఇప్పుడు మనం న్యాయపంచాయితీలను పెట్టాలనుకొంటున్నాము ఆవి దేనికి దారితీస్తాయో ఆలోచించాలి అన్ని విషయాలను ఆలోచించిన మీదట నేనొక విషయం మనవిచేయదలచుకొన్నాను ఈనాడు దేశంలో నడుస్తున్న రాజకీయ బ్రెండ్‌నుబట్టి వున్న పరిస్థితి గ్రామాలలో కలుగచేయవద్దని నేను కోరుతున్నాను

గ్రామాలలో ఇదివరకు కొన్ని న్యాయవిచారణ పద్ధతులు ఉన్నవి అవైనా ఉంచండిగాని బాధకలిగే పద్ధతులను తీసుకవచ్చేదానికి అవకాశం లేకుండా చేయమని కోరుతున్నాను

ఇక డబ్బువిషం వచ్చింది పంచాయితీలు ప్రజలపై నిర్బంధంగా పన్నులు వేసుకునేదానికి చట్టం తెస్తున్నారు పంచాయితీ బాగుచేసుకునే బాధ్యత అక్కడ ఉన్న ప్రజలపైన ఉంది కాబట్టి వారు ఏదైనా unanimousగా ఒక tax వేసుకోవలసి వస్తే వేసుకునే అవకాశం కల్పించాలి అంతేగాని నిర్బంధంగా వేయడానికి వీలు లేకుండా చేయాలి ప్రభుత్వంవారు పంచాయితీలకు ఇస్తున్న కోటాలో పది నయాపైసలు, 15 నయాపైసలు ఎక్కువ చేసినట్లయితే వెనుకబడిన గ్రామాలు చిన్నచిన్న పంచాయితీలకు scope ఉంటుంది ఎక్కడైనా ప్రజలు ఈ అభివృద్ధి కార్యక్రమాలను మేమే చేసుకుంటామని అన్నట్లయితే వారికి ఆ match grant ఇచ్చినట్లయితే బాగుంటుంది వెనుకబడిన ప్రాంతాలు అభివృద్ధి అవడానికి scope ఉంటుంది ఆవిధంగా చేయండి

Service నిబంధన అనేది ఒకటి ఉంది గ్రామాలలో ప్రజలచేత నిర్బంధంగా పని చేయించుకోడానికి అది దారితీస్తుంది. ఎందుకంటే పంచాయితీలు నడుస్తున్న తీరు, వాటికి నాయకత్వం వహిస్తున్న తీరు, వాటికి పెత్తనం వహించే మనుష్యులను చూసినట్లయితే తప్పనిసరిగా ఈ condition ప్రజలచేత ఊడిగం చేయించుకోడానికి తోడ్పడుతుంది నిజంగా పంచాయితీ ప్రెసిడెంటు అభ్యుదయకరమైన భావాలు గలవాడై ప్రజల మన్ననను సంపాదించినవాడైతే, ఆయన తలపెట్టిన కార్యక్రమం ప్రజలందరికి సంబంధించినదైతే తప్పకుండా గ్రామప్రజలంతా తోడ్పడి పని చేస్తారు కాని విధిగా నిర్బంధంగా పని చేయాలంటే మాత్రం అది ప్రజాస్వామ్యానికి ప్రజల స్వేచ్ఛాభిప్రాయానికి దారితీయదు Cohersionకు దారితీస్తుంది వారు తప్పుపద్ధతులలో పోకుండా చేయడానికి ఆలోచించవలసినదిగా కోరుతూ, Time లేదు గనుక ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ, సెలవు తీసుకుంటాను

శ్రీ కె అప్పలనాయుడు (రెవిడి) —అధ్యక్షా, ప్రస్తుతం ఈ సమావేశములో పంచాయితీ బిల్లుపై జరుగుతున్న చర్చల సందర్భంలో కొన్ని విషయాలు మనవిచేస్తున్నాను ఇటు తెలంగాణా ప్రాంతములో, ఆటు ఆంధ్రప్రాంతములో

వ్యవహరించబడుతున్న రెండురకాలైన చట్టాలను విలీనంచేసి ఈ పంచాయతీ చట్టానికి ఒకరూపం ఇచ్చినందుకు ప్రభుత్వాన్ని ముఖ్యంగా ప్రణాళికా శాఖామంత్రిగారిని అభినందిస్తున్నాను అయితే ఈ బిల్లులో అనేక రకాల ఉపయోగకరమైనటువంటి సూచనలు జరిగాయి దానికికూడా నా ధన్యవాదులు అర్పిస్తున్నాను ముఖ్యంగా Secret Ballot పెట్టడంవలన, సామాన్య పల్లెజీవితములో ఉన్నటువంటి ప్రజానీకానికి చాలా స్వేచ్ఛ, సుఖం కలుగుతుందని భావిస్తున్నాను అదేరకంగా న్యాయ పంచాయితీలను ఏర్పాటుచేయడం చాలా సబబు— ఎందుకంటే గ్రామానికి సంబంధించిన కార్యక్రమాలు ఏమిటో ప్రజల సమక్షములో ప్రజలనిర్ణయంపై చేయడం ఎంత అయినా అవసరమని భావిస్తున్నాను నాలుగైదు గ్రామాలనుండి వచ్చినటువంటి members ఈ న్యాయాన్ని నిర్ణయించడం చాలా సబబని భావిస్తున్నాను అదే రకంగా గ్రామసభలు చాలా ముఖ్యమైనవి కాని ఈ బిల్లు అనేకరకాలైన పన్నులు వేయాలని చెప్పేసూచనలు చేయబడ్డాయి ఈ రకమైన పన్నులను ప్రభుత్వం ప్రజల మీద రుద్ది పంచాయితీలద్వారా వసూలుచేయమనడం చాలా అసమంజసంగా ఉంది పన్నులువేసుకునే అధికారము పంచాయితీలకే విడిచిపెట్టాలనే సూచనకూడా ప్రభుత్వం చేయాలని కోరుతున్నాను

అంతేకాకుండ ముఖ్యంగా ప్రతిగ్రామానికి ఒక పంచాయితీని ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది ఎందుకంటే పరిపాలనా వికేంద్రీకరణ అన్నతర్వాత ప్రతిచోట పంచాయితీ ఉండాలి రొండు మూడు గ్రామాలను విలీనంచేసి ఒక పంచాయితీని ఎర్పాటుచేయటం అంటే పరిపాలన కేంద్రీకరణ అవుతుందని భావిస్తున్నాను అంగుచేత 500 జనాభా ఉన్న గ్రామానికే కాకుండా ప్రతిగ్రామానికి ఒక పంచాయితీని ఏర్పాటు చేసినట్లయితే, ఆ గ్రామానికికావలసిన అవసరాలు ఏవైతే ఉన్నాయో ఆ పంచాయితీ నిర్ణయం చేసుకొని దానికిఉన్న ఆర్థిక ఒనరులను సమకూర్చుకొని చక్కదిద్దుకొనడానికి అవకాశం ఉంటుందని భావిస్తున్నాను అదే రకంగా గ్రామాలలో ఉన్నటువంటి పోరంబోకులు కానివ్వండి, చెరువులుకానివ్వండి, చేపలవేలం, గడ్డి మొత్తాలు మొదలైనవి అన్నికూడా పంచాయితీలకే బదిలి చేయాలని, పంచాయితీ యాజమాన్యంక్రిందనే ఉంచాలని నేను భావిస్తున్నాను అంతేగాదు ఈనాడు పంచాయితీ పరిపాలనా విధానములో ముఖ్యంగా sweepersను వేసుకునే స్థంధర్భములో ప్రభుత్వమువారి సలహాలుకూడా తీసుకొనవలసిఉంటుంది అందుచేత పంచాయితీలో sweepersను post చేసిన ఒక సంవత్సరానికిగాని ఆరు మాసాలకు

గాని ఆర్డరు రావడం జరుగుతుంది ఆ రకంగా కాకుండా ఆ పంచాయితీకి కావలసిన sweepersను నియమించుకునే అధికారం ఆ పంచాయితీకి ఇవ్వాలని కోరుతున్నాను. ఈ పంచాయితీరాజ్‌లో ఈ బిల్లును పెట్టి ప్రజలకు తను రక్షణ కల్పించడానికి పూను కున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూ సెలవు తీసుకుంటాను

శ్రీ నాగిరెడ్డి సుబ్బారెడ్డి (బద్వేల్) —అధ్యక్షా! ఈ పంచాయితీ చట్టాన్ని చాలమంది బాగా చదువుకుని ఉంటారు నేను అంత చదువుకోపోయినప్పటికి నాకున్న అనుభవాన్నిబట్టి కొన్ని సలహాలు ప్రభుత్వానికి ఇస్తాను పంచాయతీ ఎన్నికలలో ప్రసిడెంటును ఎన్నుకునే అధికారం తప్పనిసరిగా ప్రజలకు ఉండాలి, లేకపోతే క్రమం ఉండదని నా అభిప్రాయం రెవిన్యూడిపార్టుమెంటులో ఈ సమితీల విలీనం చేస్తేతప్ప అనేక ఆటంకాలు ఉండవని, దానిని గుర్తించాలని నామనవి కనీసం 500 జనాభాకలిసిన ప్రతి రెవిన్యూగ్రామానికి పంచాయితీని ఏర్పాటు చేయకపోతే అనేకకష్టాలుంటాయి పెద్దవారికి చిన్నవారు లొంగి ఉండాలనేది సహజంగా తెలిసిన విషయమే అలాగే చిన్నా పెద్దపంచాయితీలకు భేదముంటుంది. చిన్న గ్రామాలకు అభ్యుదయ భావాలు కలిగిఉంటే, పెద్దగ్రామానికి అభ్యుదయభావాలు లేకపోతే, ఆ చిన్నగ్రామాల అభ్యుదయ కార్యక్రమాలను వీరు ఆటంకపరుస్తున్నారు రు 500 ల ఆదాయానికి లోపలఉండి కనీసం 600 జనాభా కలిగిఉన్న గ్రామంలో, 'పంచాయితీరాజ్' అనే సూత్రాన్ని దృష్టిలో పెట్టుకొని మెలిపనిచేసే వారుకూడా తోడ్పడి అనేకకార్యక్రమాలు చేస్తున్నారు పెద్దగ్రామాలలో అనేక అవకాశాలు ఉన్నప్పటికి, ఏమిటి ఈ పద్ధతి అనిచెప్పి వారిపనులు వారు చూసుకుంటూ, పలుకుబడికి మాత్రం పంచాయితీని వాడుకుంటూ ఈ పంచాయితీరాజ్ యొక్క కార్యక్రమాన్ని చేపట్టటం లేదు కాబట్టి ఈ చిన్న పంచాయితీలు తమ కార్యకలాపాలను తామే చూసుకునేదానికిగాను ప్రతి రెవిన్యూ గ్రామాన్ని ఒక పంచాయితీగా ఏర్పాటుచేస్తే బాగుంటుందని నా మనవి న్యాయపంచాయితీలు చాలా మంచివే. ఇదివరకు ఎవరూ law చదువుకున్న judges కూడా వీటికి ఉండాలని మనవిచేశారు అది అంత సబబుగా ఉండదేమో! నా అనుభవంలో జరిగిన విషయం చెబుతున్నాను Megistrateగారు ఒకరు చెప్పారు నీవు చెప్పిందంతా న్యాయమే— నాకుకూడా తెలుసు అయితే ఇక్కడ ఉండే recordనుబట్టి నేను ఏమి చేసేదానికి లేదని చెప్పారు ఆయనకు తెలుసు అతడు నేరం చేయలేదని కాగితముపైఉండే సాక్ష్యాన్నిబట్టి వ్యతిరేకంగా చెప్పిఉన్నారు

అన్ని దేశాలకంటే ముందు మన దేశములోనే పంచాయితీద్వారా తీర్పు ఇచ్చే పద్ధతి ఉంది న్యాయపంచాయితీలు ఉన్న సభ్యులు న్యాయాన్ని విడిచితే అపకీర్తివస్తుం దనే భయంతో జాగ్రత్తగా ఉంటారు న్యాయపంచాయితీలను చక్కగా ఆవలు జరపాలని మనవిచేస్తున్నాను గ్రామసభలు ప్రతి ఆరుమాసాలకొకసారి పెట్టాల న్నారు అది అవసరమే కనీసం సంవత్సరానికి ఒకతూరి అయినా పెట్టుకోకపోతే ఆ గ్రామపంచాయితీని రద్దుచేస్తామని భయపెట్టాలి అంటే సంవత్సరానికి ఒకసభ అయినా జరిగితీరాలని ఉండాలి ఈ పోరంబోకులన్నీకూడా గ్రామపంచాయితీలకు ఇవ్వటంలో గ్రామాలలో కొన్ని ఆటంకాలు ఏర్పడి, గ్రామం, పార్టీ కక్షలలో పడి ప్రజలకు న్యాయానికి దూరం అవుతున్నారు Executive Officer దీనికి అధికా రిగాఉంటే బాగుంటుంది ఏమో! ఇంతకు గ్రామపంచాయితీపైన Revenue Divisional Officer ఉండేవాడు పంచాయితీలలో ఉంటే లోపాలు District Panchayat Officerకు ఎక్కువ తెలుసు అధికారాన్ని వినియోగింకో డానికిమాత్రమే ఓక Deputy Collector ఉంటున్నాడు అదికూడా కొంచం ఆలోచించాలని మనవిచేస్తూ, ఇంతటితో శలవు తీసుకొంటున్నాను

శ్రీ వి. కె ఆదినారాయణరెడ్డి (గూటీ) — అధ్యక్షా, మొత్తం బిల్లు చదివిన తర్వాత, ఒక ప్రధానమైన అంశం ఇందులో అగుపడుతోంది రహస్య ఓటింగు ఎన్నికలపద్ధతి అనే ప్రజాస్వామ్య సూత్రం తప్ప, ఆ సందర్భంలో ప్రజా స్వామ్యానికి ఇచ్చిన గౌరవం చాలా స్వల్పం అనేది బిల్లు అంతా చూస్తే తెలుస్తుంది ఈ బిల్లు తయారుచెసిన సందర్భంలో ఆడుగడుగునా, అనేక విషయాల్లో అగుపడు తున్న దేమిటంటే, ఈ బిల్లు తయారు చేసేటప్పుడు సమితి వ్యవహారాలు, జిల్లాపరిషత్ వ్యవహారాలు— వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈ బిల్లును రూపొందించారనే అను మానం చాలా గాఢంగా ఏర్పడ్డది ఈరోజు బహుశా హైదరాబాదుకు వరుసగా వస్తున్న రాయబారాలద్వారాగాని, జిల్లాకువెడితే జిల్లా పంచాయితీఆఫీసరు చుట్టూ గ్రామ అధ్యక్షులు తిరుగుతూ, మాగ్రామాన్ని ఆటుమార్చండి, ఇటుమార్చండనిచెప్పి, చేస్తున్న ఒత్తిడులు కానివ్వండి, జిల్లాపరిషత్తు ప్రెసిడెంటులు, సమితుల ప్రెసిడెం టులు, వీరందరూ సమితులను తారుమారు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలన్నీ చూస్తే, ఈ తారుమారు చేస్తూఉండే ప్రయత్నాలకు, అధికారులకు కావలసిన ప్రజల పలుకుబడిని, అధికారుల పలుకుబడిని ఉపయోగిస్తూ ఉండే పద్ధతుల నన్నింటిని చూస్తే వాటికి అవసరం అయిన తారుమారు చేయడానికి వీలైన సూచనలు, స్వేచ్ఛ ఇందులో

ఉన్నాయి మొత్తం పంచాయితీలో ఏ గ్రామాన్ని ఏ పంచాయితీలో పెట్టాలి, ఏ గ్రామాన్ని రద్దుచేయాలి, దేనిలో కలపాలి అనే అధికారం అంతా కమిషనర్లుకు ఇవ్వటం అనేది జరుగుతోంది అంటే, దాని అర్థం, గ్రామాలకు ప్రజాస్వామ్యం అనేది కాకుండా గ్రామాలలో సమైక్యత అనేది కాకుండా గ్రామాలలో మంచి స్నేహపూరిత వాతావరణం కలగాలంటే ఈవిధంగా తారుమారు చేయటం మంచిపని కాదు సమితులు, జిల్లాపరిషత్తులు గుంపులుగా చేరి, ఒకగుంపును, మరొక గుంపు కొట్టుకోడానికి సిద్ధపడుతున్నాయి రాజకీయ కక్షలను అదుపులోపెట్టడం ఎట్లా సాధ్యం అనేదే చాల ప్రధానమైన ఆలోచనావిధానంగా ఇందులో అగువడుతోంది. ఇందుకోసం చాలా concessions గాను delimitationలో పంచాయితీలు ఏర్పాటు చేయటానికి దానికి ఒక సూత్రంఅంటూ లేకుండా ఆ సూత్రాన్ని సంపూర్తిగా Commissionerకు వదిలిపెట్టటం ఆ Commissioner నిత్యం అని fates ను, ప్రజాస్వామ్యంయొక్క భవిష్యత్ను నిర్ణయించేవిధంగా ఉండడంవల్ల అవి ఒక అతీతమైన ప్రజాస్వామిక నిరంకుశ అధికారం Commissionerకు ఇవ్వడంలో ఇదంతా ప్రజాస్వామ్యం పేరుతో జరగటం రామరాజ్యం పేరుతో జరగటం, చాలా శోచనీయమైన విషయము ప్రజాస్వామ్యంమీద మనకు శ్రద్ధ ఉన్నది కాబట్టి, కొన్ని సూత్రాలనుబట్టి 500 జనాభా వుండే ప్రతి గ్రామానికి ఒక పంచాయితీ ఉండాలని అలాంటి నిర్దుష్టమైన ఎత్తులు లేకుండా నిరంకుశంగా ఆ ప్రజాస్వామ్యాన్ని నిర్ణయించే అధికారం Commissioner కు వదలిపెట్టడం ఆది ప్రజాస్వామ్యంమీద గౌరవం కాదని నేను స్పష్టం చేయదలచుకున్నాను రెండవది ఈరోజు బ్రిటిష్ సామ్రాజ్యవాద పరిపాలన పోయి ప్రజాస్వామ్యంగురించి గొప్పగా చెప్పుకుంటూ ఆచరణలోకి వచ్చేటప్పటికి మన ప్రజాస్వామ్యంలో ఎన్నుకొన్న ఆధ్యక్షుడిమీద మనకు నమ్మకం లేనట్లే కనబడుతోంది ఏదో ఒక రకమైన dual అధారిటీ ఎప్పటికైనా వుండాలి ఆ ప్రజాస్వామ్యాన్ని కొలతలో పెట్టేది, హద్దులో పెట్టడానికి ఇందుకోసం పంచాయితీలకు ప్రజాస్వామికంగా ఎన్నుకోబడ్డ తర్వాత కూడ Executive Officer సర్వాధికారి అయి కూర్చుంటున్నాడు Executive Officer ఆజమాయిషీక్రింద ఈ Presidents అంతా నిలవాలి అంటే ఈరోజున పంచాయితీలకు ఉన్న అధికారం కనబడుతుంది -ప్రజాస్వామ్యాన్ని సంపూర్తిగా ఇచ్చి పంచాయితీబోర్డు ప్రెసిడెంటులు తమ న్యాయాన్ని నెరిపేస్తారా, లేదా అనేదానికి అవకాశం లేకుండా Executive Officer అధీనంలోనే సమితి Presidents గాని లేక జిల్లా పరిషత్తు Presidents గాని పనిచేయాలి కాని

మరొక మార్గంలో పనిచేయడానికి వీలులేదు అయితే కొన్ని సందర్భాలలో కొన్ని లాభాలు వున్నమాట వాస్తవం ఈరోజు సమితులు నడిచే తీరు చూస్తే పూర్తిగా తెలుస్తుంది పంచాయితీ President అయ్యేవాళ్ళకు transfer చేసే అధికారం లేదు అయితే అధికారానికి దగ్గరగాను చాలా పెద్దవాడుగాను వున్నవాడు అయితే B D O కాకుండా, సమితి ప్రెసిడెంటే transfer చేస్తున్నాడు B D O. లు దానికి సంతకాలు పెడుతున్నారు అయితే అధికారానికి దగ్గరగా లేని పంచాయితీ సమితివారు B D O చెప్పినట్లుగా చేయాలి తప్పితే ఆక్కడమాత్రం ప్రజాస్వామ్యం లేదు ఈరకంగా గ్రామాల్లో పెత్తందార్ల పెత్తనాన్ని యధాపూర్వకంగా వుంచడానికి వీవి అయితే మార్గాలు ఉన్నాయో అవన్నికూడా యిక్కడ ఇవ్వబడ్డవి అదే సందర్భంలో ఈ పంచాయితీ పరిపాలనకు సంబంధించినంతవరకు Executive Officer పెత్తందారు అయితే న్యాయ పంచాయితీవరకు వారు సర్వాధికారులు అవుతున్నారు ఇది అందరకు తెలిసిన విషయమే ఈ న్యాయ పంచాయితీలకు ఎన్నికలు జరిగితే గ్రామాలలో పెత్తందార్లు తప్ప బీదవారు ఎవరూ ఎన్నిక కావటానికి వీలు వుండదు అందుచేత వారిచేతుల్లో సంపూర్ణ అధికారం ఉండడాన్ని బట్టి గ్రామాల్లో ప్రజల పెత్తనాన్ని ప్రజల చైతన్యాన్ని అరికట్టడానికి నొక్కడానికి దౌర్జన్యంగా దానిని అణచడానికి వాడుకొనే ప్రమాదం ఈ న్యాయపంచాయితీలలో వున్నది ఇది న్యాయంగా నడుస్తుందనిగాని ర మభాజ్యం అతిసమీపంలో వున్నదని గాని అనటానికి వీలులేదు ప్రజాస్వామ్యంలో దౌర్జన్యవాదుల పెత్తనం డబ్బువున్న వాళ్ళ పెత్తనం అధికం అవుతోంది ఈ పరిస్థితుల్లో న్యాయపంచాయితీలలో న్యాయం ఉంటుందనిగాని, దానిలో ప్రజాస్వామ్యం ఉంటుందనిగాని అనటానికి వీలులేదు పడిపోతున్న గ్రామ పెత్తందార్ల పెత్తనాన్ని మరింత నికార్సుగా, మరింత పగడ్బందీగా చేసుకోటానికి ఇది తోడ్పడుతుంది తప్ప మరొకటికాదని విన్నవిస్తున్నాను ఇప్పుడు ఎన్నికలకు మాత్రం రహస్య బేలెట్ పద్ధతి పెట్టారు దానివల్ల గత 8, 10 ఏండ్లుగా జరుగుతున్న ప్రజాందోళన ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా చూపుతున్న నిరసనను అంగీకరించినందుకు గౌరవించినందుకు మంత్రిని అభినందించక తప్పదు అదే సమయంలో ఈ Presidentsను ఎన్నుకొన్నప్పుడు ఈ సర్పంచ్‌లను ఎన్నుకొన్నప్పుడు రహస్య బేలెట్ ద్వారా సర్పంచీలను ఎన్నుకోవాలని ఎక్కడైనా ఉందా అని అంటే ఆ స్వేచ్ఛ రహస్యబేలెట్లా లేక బహిరంగ ఎన్నికలా అనే స్వేచ్ఛకూడ ప్రభుత్వ చేతుల్లో, బహుశ Commissioner చేతుల్లో ఇరికించబడ్డది As prescribed అనేది ఒకటి వుంది ప్రతి రాస్తాలో Commissioner అడ్డు వస్తూనే వుంటాడు

ఎక్కడ అడుగువేయాలన్నా ప్రజాస్వామ్యాన్ని నిర్ణయించే సర్వాధికారి మూడుకోట్ల జనాభాను అదుపులో వుంచే సర్వాధికారి ఎవరయ్యాఅంటే ఈ Commissioner అందుకోసం ఈ ఎన్నికలు నిర్దుష్టంగా ఈ President ఎన్నికలు రహస్యంగా జరగాలి అనేది లేకుండా అది ఎట్లా నిర్ణయించాలో ఆ నిర్ణయించే బాధ్యత అంతా ఆ రాబోయే ఏ Commissioner నిర్ణయించాలి లేక ఏ కాబినెట్ నిర్ణయించడం అనేది జరుగుతూంది, అంటే ఇది చాలా భయోత్పాతకరమైన విషయం దొడ్డిదోవన అలవాటుపడి ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికలు రహస్యంగా పెడితే మన గుంపుకు లాభం వస్తుందా లేకపోతే బహిరంగంగా జరిగితే మన గుంపుకు లాభం వస్తుందా అనేది దృష్టిలోపెట్టుకొని ఇదంతా జరుగుతోంది తప్ప మరొకటి కాదని చెప్పదలచుకొన్నాను. ఈరోజు సమితులలో, పంచాయితీలలో ఆర్థికపరిస్థితి చాలా క్లిష్టంగా తయారైంది

గత 5 ఏండ్లుగా కరువురావడంవల్ల మా పంచాయితీలలో ఎలాటి పన్నులు లేవు ఆదాయము లేదు గత 4 ఏండ్లుగా ఏలాటి అభ్యుదయ కార్యక్రమాలు, పనులు జరుగలేదు డబ్బులేకుండా పన్నులువచ్చే మార్గాలు లేకుండా ఎలాంటి విధానము లేకుండా ఈ ప్రజాస్వామికవ్యవస్థ గ్రామాలలో పెద్దఎత్తున అభివృద్ధి కావాలనేఆలో చన సానుభూతితో కూడిన ఆలోచనేనా, అది ఆచరణలో అమలు పెడతారా? కనీసం ప్రభుత్వ ఆదాయంనుంచి రెవిన్యూనుంచి అనేకరాష్ట్రాలలో 10% ఆనో, 15% ఆనో 20% అనో దానికి కేటాయించడంద్వారా ఆపంచాయితీలు కొంతస్వంత పూచీదాలో కొంత జాగ్రత్తగా పనిచేయడానికి వీలవుతుంది ఆ మార్గము లేకుండా మీయంతట మీరే కొత్తపన్నులు వేసుకోండి, ఇంకా ఎక్కువ పన్నులు వేసుకోండి. పన్నులు వేయలేరా మేము మా ఆఫీసునుంచి పంపిస్తాము, ఇంత ఖరీదు అయిన ఇంటికి ఇంత పన్ను వేయాలి, వసూలుచేయాలి, మీరు అట్లా వసూలు చేయకపోతే మిమ్మలను పీకివేస్తాము, కావలసివస్తే మీరు ఆ గ్రామాలలో ఉండి ప్రజలచేత దెబ్బలైనా తినండిగాని, మా చట్టముమాత్రము అమలుపెట్టాలి, మా చట్టాన్ని మీరు అమలుపెట్టక పోతే మేము మిమ్మలను తొలగించవలసివస్తుంది అని నిరంకుశముగా గ్రామాలలో పరిపాలన చేసే ఈ విధానము అసాధ్యమైన పరిస్థితి ఆధ్యక్షా, ఈ గ్రామాలలో ఎన్ని చట్టాలు చేసినా కాస్త మంత్రిగారిని వెళ్ళి ఈ చట్టాలన్నీ గ్రామాలలో ఈ పన్నులు వసూలు చేసేటప్పుడు ఏమైనాయో ఆలోచించమనండి. నేను ప్రక్కనఉండే గ్రామాలలో గత 5 ఏండ్లుగా ఒక్క పన్ను వసూలుచేయలేదు. డిమాండు నోటీసులో ఇస్తే కట్టగలిగిన పరిస్థితిలో లేరు గ్రామప్రజల స్వేచ్ఛ అభిప్రాయమునైన వేయకుండా

ఉండడం మంచిదికాదు వాళ్ళ ఉత్సాహాన్నిబట్టి వేయాలి ఏ పన్నులు వేయాలి అనేది ఆ గ్రామాలలో ఉండే ప్రజలు, ప్రెసిడెంటు నిశ్చయించుకోవలసిన విషయము ఆవిధముగా నిశ్చయించుకోవడంద్వారా గ్రామములో ఐక్యత పెంచ్చుతుంది ఆ వాతావరణం అభివృద్ధి అవుతుందికాని పైన ఉండేవాళ్లు ఏదో నిర్బంధముచేసి ఇంత పన్ను మీరు వసూలు చేసితీరాలి అని పైనుంచి హుకుములు జారీచేస్తే ఆచరణలో ప్రజాస్వామికము మన్ను అవుతుందనే సంగతి మీదృష్టికి తెస్తూ మరొకమారు విన్నవించదలచుకొన్నాను

పోతే ఈ ఎన్నికలకు ఇప్పుడే తయారవుతున్నారు 67 వోటర్లకు, 70 వోటర్లకు ఒక సీట్ అన్నపుడు కావలసిన డబ్బులకు తీసికొనివచ్చి ఏదో ఒక రూపములో ఈ పంచాయితీల నన్నిటిని అధీనములోనికి తీసుకోవడానికి ప్రయత్నము చేస్తున్నారు చేసిన పొరపాటు, చేసిన మూలమైన తప్పు ఈ పంచాయితీబోర్డులకు ఆ సమితి ఎన్నికలకు ముడిపెట్టడమే మొత్తము ఆంధ్రదేశంలో అరాచకమైన పరిస్థితి తీసుకొనిరావడానికి గ్రామగ్రామాన కక్షలు ఏర్పాటు చేయడానికి అది తోడ్పడే అంశముకాని మీరు 5 వేలు కాదు 10 వేల రూపాయలు ఉచితముగా బహుమతి ఇస్తామ ఎన్నికలు లేవని అన్నాగాని ఈరోజు ఈ 10 వేలకంటే, ఆ సమితిరాజ్యాన్ని పరిపాలించి జీపులలో ఉండి రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నంచేస్తున్న చిన్నరాజ్యాలన్నిటిని చేసుకొవడానికే ఈ పద్ధతి ఈ విధానం ఏవిధముగాను తోడ్పడదు గ్రామములలో ఐక్యత కావాలంటే గ్రామాన్నంతా ఒక యూనిట్‌గా తీసుకొనిరావాలి, ప్రొపోర్షనల్ రిప్రజెంటేషన్‌తో ఎన్నికలు జరగాలి, ఆరకంగా అయితే లంచగొండితనము కాస్త తగ్గుతుంది మొత్తం మన పంచాయితీలన్నీ ఈ భూస్వామ్య విధానం గ్రామాలలో తాండవమాడుతున్నంత కాలము, దౌర్జన్యం గ్రామములలో విచ్చలవిడిగా జరుగుతున్నంత కాలం ఈ గ్రామాల జీవితములో శాంతి ఐక్యత ఏర్పడుతుందని అనుకోవడం పిచ్చి దానిని దృష్టిలో పెట్టుకొని మీ తీర్మానాలను కాస్త సామ్యవాదమో, ప్రజాస్వామ్యమో కాని ఆ తీర్మానాలకు మీ ఆచరణకు, సమన్వయం పెడితే బహుశః దేశం బాగుపడుతుందేమోనని విన్నవించుకొంటూ ఇంతటితో ముగిస్తున్నాను.

శ్రీ వి. రామారావు (చేవెళ్ల) —అధ్యక్షా, మన ప్లానింగ్ మినిస్టర్ గారు ప్రవేశపెట్టినటువంటియొక్క పంచాయితీ బిల్లును బలపరుస్తూ ఈ పంచాయితీబిల్లు ఎంత వరకు హరిజనులకు సహాయపడుతున్నవి అనేటటువంటి కొన్ని అంశములను మీ ఎదుట పెట్టాలని నేను యత్నించుచున్నాను. నిజముగా ఈపంచాయితీ బిల్లులో, ఈ పంచా

యితీ రాజ్యములో హరిజనులకు ఏమైనా అధికారం ఉన్నదా అనిమాస్తే ఏ కొంచము కూడ సదుపాయము కనపడడం లేదు. ఎంతవరకు హరిజనులకు శాసనసభలో అధికారం ఉన్నదో, లోక్‌సభలో అధికారం ఉన్నదో అవిధంగా పంచాయితీయొక్క రాజ్యములో అధికారము ఉన్నట్లుగా ఈపంచాయితీయొక్క బిల్లు ఏయొక్క పేజీలోకాని మాచించి నట్లుగా కనబడడంలేదు ఈనాడు మనయొక్క పంచాయితీరాజ్యంలో ఏన్నో వేలగ్రామ పంచాయతీ కమిటీలుంటాయి అందులో హరిజనులకు ఒక్కగ్రామానికి సర్‌పంచ్‌గా రాగలగడానికి ఏమైనా అవకాశం ఉన్నదా ? నెయ్యిగ్రామపంచాయితీలలో ఒక్క హరిజనుడు రాగలుగుతాడా ? అదేప్రకారంగా ఎంచాయితీ సమితిలో 60, 70 గ్రామాలలో కమిటిలున్నప్పటికికూడ అందులోనుంచి పంచాయతి సమితికికూడా మొత్తము 400, 500 పంచాయితీ సమితులలోకూడ ఒక ఎంచాయతిసమితి ప్రెసిడెంటు హరిజనుడు రాగలుగుతాడా ? ఆదే విధముగా 20 జిల్లాలలో ఉన్నటువంటి 20 జిల్లాపరిషత్ ప్రెసిడెంట్లలో ఒక్కడైనా హరిజనుడు రాగలుగుతాడా ? కాబట్టి నాకు అర్థము కావడంలేదు ప్లానింగ్ మినిస్టర్‌గారు ఈ బిల్లును తర్జనభర్జనచేసి ఎన్నో మాసములనుంచి చాల లోతుగాపోయి ఇంత వరకు ఆలోచించినప్పుడు హరిజను లకుప్రత్యేకమైనటువంటి ప్రాముఖ్యత బిల్లులో లేకపోవుటకు కారణం ఏమిటో నాకు మాత్రం తెలియదు ఎందుకంటే హరిననులయొక్క జాతి పంచాయతిరాజ్యముమీదనే ఆధారపడి ఉంటుంది పంచాయితీ రాజ్యము ఈనాడు ఎవరికి పోతున్నది గ్రామా లలో ఉన్నటువంటి పటేల్, పట్వారీలకు పోతున్నది కాబట్టి ఈ పురాణ పటేల్, పట్వారీలు నిజముగా హరిజనులను ఉద్ధరించేటువంటి శక్తిసామర్థ్యము కలవారా ? ఈనాడు పల్లెలలోచదువుకొనినవారుఅంతా పట్టణాలకువచ్చికొలువులు చేసుకుంటూఉం టారు కాబట్టి వాళ్ళు గ్రామాలలో ఉండి గ్రామపరిపాలన చేయడానికిగాని, గ్రామా లను ఉద్ధరించడానికిగాని గ్రామాలను రిఫామ్ చేయడానికిగాని వీలుంటుందా? అక్కడ అయితే పురాణకాలంనుంచిఉన్న పటేల్, పట్వారీలే ధనము ఖర్చుపెట్టి బలము ఖర్చుపెట్టి సర్‌పంచ్ కాగలుగుతారు. పంచాయతీసమితి ప్రెసిడెంటు కాగలుగు తారు వాళ్ళు రాజ్యము చేయగలుగుతారు గవర్నమెంటు అంతాకూడా, సోషల్ వెల్ ఫేర్ అంతాకూడా వారికి వప్పజెప్పడం అవుతుంది వారికి వప్పజెప్పినప్పటి నుంచి ఇప్పటివరను సోషల్ వెల్ ఫేర్ ఆసేటటువంటిది నిజముగా గ్రామములో ఏ మాత్రము ప్రోగ్రెస్‌గాలేదని నేనుగట్టిగా చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు సోషల్ వెల్‌ఫేర్ పనిచేసినటువంటిదానిపైన మనకు ఈనాడు ఒక రిపోర్టుఇవ్వబడినది. 10th report of the Commissioner for scheduled casts and

Scheduled tribes, 61-62 దానిలో ఆంధ్రప్రదేశ్‌కు ఒక ప్రాముఖ్యత ఉన్నది ఒకవాక్యం చదివిచెప్పాలనుకుంటున్నాను "The procedure followed by the Andhra Pradesh and the Madhya Pradesh State Govts for ensuring benefits of general devolopment programme under the Third Plan to the scheduled tribes and scheduled castes should be followed by all States, and union territories" అంటే ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్ చాల మంచిపని చేస్తున్నట్లుగా ఉన్నది అయితే దానిలో ఏమి ఉన్నదని అంటే బడ్జెటులో జనరల్ ఫండ్స్ నుండి 15% ఈ హరిజనులకు ఖర్చు పెట్టాలని ఉన్నది తరువాత గిరిజనులకు 30% ఖర్చుపెట్టాలని ఉన్నది ఇది చాల ఫస్ట్‌క్లాస్ ప్లాన్ ఈ కమిషనర్ గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఆ రిపోర్టులో మన ఆంధ్రప్రదేశ్ విషయంలో మంచిగా వ్రాశారు కాని ఈయొక్క రిపోర్టు, ఈ స్కీము ఇంతవరకు పంచాయతీ రాజ్యములో ఎంతవరకు ఉపయోగించబడుతున్నది, ఎంతవరకు దానిని వాళ్లు implement చేస్తున్నారు. ఎక్కడా చేయడంలేదు అందుచేతనే సోషల్ వెల్‌ఫేర్ జిల్లాపరిషత్తులో పెట్టాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను ఈవిధమైనటువంటి గవర్నమెంటు ఆర్డర్స్ ప్రకారంగా నిజముగా హరిజనులకు immediateగా relief ఇవ్వాలంటే హరిజనులు భాగుపడాలంటే జిల్లాపరిషత్తు లెవెల్‌లో ఉండాలికాని, పంచాయతీ సమితి లెవెల్‌లో ఉండకూడదు ఇది ఒక లిమిటెడ్ ఫండ్. ఈనాడు మొత్తముపైన ఒక జిల్లాకు 15వేల రూపాయలు land acquisition for houses for Harijans అన్నారు ఆ 15 వేల రూపాయలు 20 పంచాయతీ సమితులకైతే పంచలేరు కదా? 15వేల రూపాయలు ఒక ఊరిలోనో, రెండు ఊళ్ళలోనే ఈ ప్రకారంగా ఖర్చుపెట్టాలికదా? ఏ ఊరు అయితే వరదలవల్ల కొట్టుకపోతుందో లేక కాలిపోతే అట్లాంటి ఒక ఊరికో, రెండు ఊళ్ళకో కదా డబ్బు ఇవ్వాలి, మొత్తం పంచాయితీలకంతా ఖర్చుపెట్టవలసినది కాదు కదా? అందుకొరకే ఈయొక్క జిల్లాపరిషత్తులు హరిజన వెల్‌ఫేర్ కొరకు ఈ ప్రకారంగా ఖర్చుచేయాలి

ఇంకొక విషయం ఇప్పుడు రిజర్వేషన్ హరిజనులకు లేదు ఇప్పుడు రిజర్వేషన్ లేడీస్‌కు పంచాయతీ సమితులలో ఉన్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను ఈ ladiesకు ఏ ప్రకారంగా కొంత అధికారం ఇచ్చారో హరిజనులకుకూడా అధికారము ఉండాలి. Ladies are not untouchables, whereas Harijans are untouchables Therefore first preference must

be given to the Harijans more than the ladies because Harijans cause is like fire The more ghee you pour in it, the more it requires These were the words of Mahatma Gandhi కాబట్టి హరిజనులకు ప్రత్యేకమైన హక్కులు ఈ పంచాయితీరాజ్యములో పంచాయితీ సమితులలో ఉండేటట్లుగా మన ప్లానింగు మినిస్టర్ గారు తప్పక చేసి దానిని కొంత amend చేయగలుగుతారనిప్రార్థిస్తూ నేను విరమించుకొంటున్నాను

శ్రీ పి నారాయణరెడ్డి (మైదకూర్) – అధ్యక్షా, ఈ బిల్లు సందర్భములో మాట్లాడవలసివచ్చినపుడు, న్యాయపంచాయితీలుగురించి, న్యాయవాది వృత్తిగురించి, civil, criminal cases గురించి కొన్ని అవకతవకలు జరుగుతున్నాయని చెప్పవలసి వుంటుంది దీనినిబట్టిచూస్తే ప్రభుత్వానికి న్యాయము, judiciary అంటే పెద్దపులిలాగా కన్పడినట్లు ఉన్నది ఈ చట్టముప్రకారము, advocatesకు ఎక్కువ అన్యాయం కలిగించి, వారివైపున పక్షపాత వైఖరి చూపించినారు దీని ప్రకారం, advocates న్యాయపంచాయితీలలో హాజరుకాకూడదని తెలిపినారు, కాని, 1961 Advocate Act, Section 30 ప్రకారం, advocates ఇండియాలో ఏ కోర్టులోనైనా ఎక్కడైనా appear అయ్యేదానికి హక్కు కలిగించినారు కాని దీనిలో ఆ హక్కును తొలగిస్తున్నారు కాబట్టి ఇది Central Actకు contraryగా ఉంటుంది కనుక దీని విషయంలో ఎవరైనా Supreme Courtకు పోతే, ఇది చెల్లదేమోనని నేను మనవిచేస్తున్నాను రెండవది, న్యాయ పంచాయితీ మెంబర్సును గ్రామంనుంచే ప్రజలు directగా ఎన్నుకోవడం ప్రజాస్వామ్య సాంప్రదాయము

*Mr Speaker* Do you think that Nyaya Panchayat comes under the definition of the courts I doubt very much I don't think you can consider it as a Court constituted under the provisions of the Cr P. C It does not come, because they have no powers to administer even oath, nor are they invested with the powers to record evidence I do not think it comes under Courts

శ్రీ పి. నారాయణరెడ్డి —న్యాయపంచాయితీ మెంబర్లు, ప్రజలమంచి directగా ఎన్నుకోవడం ఎక్కడైనా ప్రజాస్వామ్య సాంప్రదాయము. అట్లుగాకుండా

అది దాదాపు judiciaryకి సంబంధించినట్లుగా ఉంటుంది మన constitutionలో directive principlesలో judiciary executive వేరు వేరుగా ఉండాలని స్పష్టంగా చెప్పిఉన్నారు అట్లు కాకుండా, ఇక్కడ executive bodyగా అయి నటువంటి బోర్డే ఈ న్యాయపంచాయితీ మెంబర్లను ఎన్నుకోవడం ఆనేది రాజ్యాంగ విరుద్ధంగా కన్పడుతున్నది అవిధంగా చేయడంలో కొన్ని అన్యాయాలు జరిగి ఉండవచ్చు దానినిగురించి Law Commission కు Law Commission నుంచి High Courtకు, High Court నుంచి ప్రభుత్వానికికూడా చెప్పి ఉన్నారు కాని ప్రభుత్వము దానిని గమనించలేదు ఇప్పుడై నా అది సవరించాలని కోరుతున్నాను.

మూడవది, criminal casesలో ఒకరకంగాను, civil casesలో ఒకరకం పద్ధతులుగాను ఏర్పాటు చేశారు Civil casesలో చాలా అన్యాయాలు చేకూరేటట్లు ఈ బిల్లులో చెప్పినారు Clause 192 (7) (b)లో న్యాయపంచాయితీలు dessolve అయినప్పుడు, criminal casesను First class Magistrateకు transfer చేయవచ్చునని తెలిపినారు కాని civil casesగురించి ఏ ప్రస్తావన కూడా చేయలేదు ఒకవేళ న్యాయపంచాయితీలు రద్దు అయినప్పుడు, civil casesను పక్కా న్యాయపంచాయితీనిగాని లేక civil jurisdiction ఉండే టటువంటి Munsif Courtకు transfer చేసే అధికారము పెట్టవలెను అట్లు లేనియెడల చాలా చిక్కులు కలిగేదానికి అవకాశం ఉన్నది ఈ విషయంలో High Courtనుంచి ప్రభుత్వానికి తెలిపినారు కాని ప్రభుత్వంవారు ఎందుకో దాంట్లో శ్రద్ధ చూపించలేదు. దానిని పునరాలోచించవలెనని నేను మనవి చేస్తున్నాను. ఉదాహరణకు, తుని పంచాయితీని మునిసిపాలిటీగా మార్చినపుడు, అక్కడ ఉన్నటువంటి criminal cases అన్నీ First Class Magistrateకు transfer చేసినారు కాని, civil cases ఎక్కడికి transfer చేయాలనే విషయం గురించి ఆ Actలో provision లేనందువల్ల, తికమకలుబడి ఆ Deputy Panchayat Officer D P Oకు వ్రాయడము, D P O గారు Directorకు వ్రాయడము, డైరెక్టరు గవర్నమెంటుకు వ్రాయడము, గవర్నమెంటువారు High Courtవారు దీన్నిగురించి Actలో provision కల్పించవలసిందని చెప్పినతరువాత, 4, 5 ఏండ్లు అయిపోవడము, ఆ తరువాత ఆ casesకు కాలదోషముపట్టి ఆ ప్రజలకు అన్యాయం జరిగింది. అందువల్ల, త్వరలోనే, civil cases transfer విషయంలో జాగ్రత్తతీసుకొని, criminal casesను transfer చేసినట్లు గానే వాటికికూడా provision కల్పించాలని మనవిచేస్తున్నాను.

నాల్గవది, clause 193 ప్రకారం, civil suitsలో appeal చేసుకునే దానికి అధికారం ఇచ్చినారు కాని criminal suitsలో appeal చేసుకొనే దానికి అధికారం ఇవ్వలేదు Revisionకుమాత్రము అధికారము ఇచ్చారు కాబట్టి ఈ విషయంకూడా పునరాలోచించి, criminal suitsలోకూడా appeal చేసుకొనే అధికారము ఇచ్చి ఈ Actను బాగుపరచాలని నేను మనవిచేస్తూ ఇంతటితో సెలవు తీసుకొంటున్నాను

శ్రీ దామోదర రెడ్డి (షాద్‌నగర్) — అధ్యక్షా, Planning Minister గారు Hyderabad Village Panchayat Act లోని, Andhra Pradesh Grama Panchayat Act లోని మంచి విషయాలను సమన్వయ పరచి, ఒక పటిష్టమైనటువంటి, సుదీర్ఘమైన ఒక బిల్లును, తమ గంభీరోపన్యాసము ద్వారా ఈ House ముందు ప్రవేశపెట్టినందుకు నేను వారిని అభినందిస్తున్నాను. నేను ఈ బిల్లులోని clauses లోని విషయాలకు పోకుండా, రెండు విషయాలు generalగా చెప్పదలచుకొన్నాను మనము ఈ బిల్లుద్వారా గ్రామ పంచాయితీలకు ఎన్నో అధికారాలు అప్పచెప్పబోవుచున్నాము కాని, అది ఆచరణలో వచ్చేటప్పటికి, గ్రామస్థాయిలోను, తాలూకాస్థాయిలోను ఇప్పుడు ఉన్న administration set up లోను, పంచాయితీరాజ్ set up లోను co-ordination ఉండదని నాకు అనుమానము అందువలన తాలూకా స్థాయిలోను, గ్రామస్థాయిలోను ఇప్పుడు ఉన్నటువంటి administration set upను కూడా మనము మార్పవలసి యుంటుంది దాన్నిగురించి ఒక విషయంమాత్రం ఈ House ముందు పెట్టదలచుకొన్నాను ఇప్పుడున్న set upలో గ్రామస్థాయిలో Village Officers, తాలూకాస్థాయిలో తాశీలు ఆఫీసులు ఉన్నాయి వీళ్ళకు చాలావరకు భూములకు సంబంధించిన వ్యవహారాలు మాత్రమే ఉన్నవి జమాబంది system ఉన్నది ఈ జమాబంది system ద్వారా ప్రతి సంవత్సరం ఆ పటేలు పట్వారీలు రైతులవైన ఎన్నో భారాలను మోపుచున్నారు ఆ విషయాలు Courtsకు వెళ్లుతున్నాయి. అందుకుగాను ఈ జమాబంది systemను రద్దుచేసి, land assessment fix చేసి ఈ పటేలు పట్వారీలను ఈ గ్రామ పంచాయితీల ఆధీనంలో ఉంచితే బాగుంటుందని నా అభిప్రాయము. ఇప్పుడు ఉన్న పట్వారీని ముందుకు constitute కాబోయే టటువంటి గ్రామ పంచాయితీకి Manager cum Accountant గాను, పోలీసు పటేలును Executive Officer గాను నియమించితే బాగుంటుందేమో. లేకపోతే

ఈ two set ups ఏవైతే ఉన్నాయో వాటిలో co-ordination, co-operation ఉండదని నేను భావిస్తున్నాను

రెండవది, మనం ఇంత పెద్ద రాజ్యాంగాన్ని నడపబోయేదానికి ప్రయత్నిస్తున్నప్పుడు, ఈ గ్రామ పంచాయితీలకు ఆర్థికస్తోమత విషయంకూడా ఆలోచించవలసి యున్నది. ఇంత పెద్ద చట్టాన్ని చేసి వాళ్ళ చెతిలో పెట్టి దానిని సక్రమంగా implement చేయాలంటే కాదు అందుకని, వీటియొక్క ఆర్థికస్తోమత పెరిగేందుకు Actలో కొన్ని విషయాలు సూచించారు అవి, house tax, profession tax, duty on transfer of property, vehicles tax మాత్రం వేసినారు వీటినుంచి వచ్చే ఆదాయంతో ఇంత పెద్ద చట్టాన్ని ఆచరణలో పెట్టాలంటే ఎన్నో సాధకబాధకాలు అందులో వుంటాయి అందుకొరకు వాటి ఆర్థికస్తోమత పెంచేదానికి ఎంతోమంది సభ్యులు ఎన్నో రకాలుగా చెప్పారు ఇప్పుడుఉన్న రివిన్యూనుంచి 30 per centన్ను, ఫల వృక్షాదుల ఆదాయము, చేపల ఆదాయమున్ను వీటికి ఇచ్చినట్లయితే బాగుంటుందని చెప్పినారు కాని ఇంతటితో అది సరిపోయేటట్లు కూడా లేదు అందుకని నేను చెప్పేది, ఇప్పుడు Excise Department పట్టాభూములలో ఉన్నటువంటి ఈతచెట్లకు హక్కుమాలికాన రు 1-12-0 పట్టే దారుకు ఇస్తున్నారు మిగతాది గవర్నమెంటు ఉంచుకొంటున్నది అదేవిధంగా ఎప్పుడైతే గైడనులు పంచాయితీల అధీనంలో ఉంచబోతున్నారో అప్పుడు ఆ గైడనులో ఉండే ఈతచెట్లనుంచి వచ్చేదాంట్లోకూడా కొంత percentage ఈ గ్రామ పంచాయితీలకు ఇస్తే వాటి ఆర్థికస్తోమత పెరుగుతుంది, అవి ఆర్థికంగా బాగుపడతాయని నా ఉద్దేశము అదేవిధంగా Exise Departmentలో బైటెక్ system పెట్టినారు ఈ గ్రామపంచాయితీ co-operationలో కల్లుదుకాణాలు పెడతారు వాటిని వేలమువేస్తే బైటెక్ వస్తుంది ఎప్పుడైతే ఈ కల్లుదుకాణాలు గ్రామపంచాయితీ areaలో, వారి అధీనంలో ఉంటాయో, అప్పుడు, అక్కడ ఆ దుకాణాలలో కల్లుత్రాగి ఆ ప్రదేశాన్ని అంతా చెడుగా చేసిపోతారు అందువల్ల గ్రామ పంచాయితీలు ఆ ప్రదేశంలో sanitary conditions resolution చేయవలసి యుంటుంది ఆటువంటప్పుడు ఆ బైటిక్‌నుంచి కొంత percentage అయినా గ్రామ పంచాయితీకి రావటంలేదు కనుక ఆ బైటిక్‌నుంచికూడా కొంత percentage గ్రామ పంచాయితీలకు ఇచ్చి ఆవిధంగాకూడా వాటి ఆర్థికస్తోమత పెంచాలని నేను సూచిస్తున్నాను అదేవిధంగా ఇప్పుడు ఉన్న ఫలవృక్షాలు, చింతచెట్లు, మామిడిచెట్లు, శీతాఫలంచెట్లు మొదలగునవి వేలము వేస్తున్నారు. వాటినిగురించి

G O కు G O లు జారిచేస్తున్నారు ప్రతిజిల్లాలో ఒకవిధంగా అవి ఆచరణలో పెట్టినారు హైదరాబాదు జిల్లాలో గ్రామ పంచాయితీలు వేలము వేస్తున్నాయి మహబూబ్‌నగర్ జిల్లాలో గత సంవత్సరంవరకు forest వాళ్ళు వేలము వేస్తున్నారు ఈ సంవత్సరం రివిన్యూవాళ్లు వేలంవేస్తున్నారు ఎప్పుడైతే గ్రామకంఠంలో ఆ ఫల వృక్షాలు ఉన్నాయో, వాటియొక్క ఆదాయముకూడా గ్రామ పంచాయితీలకు రావాలని మనము నిర్ణయం చేశామో, అప్పుడు వాటిని auction చేసే అధికారంకూడా గ్రామ పంచాయితీలకు ఎందుకు ఉండకూడదు? ఇప్పుడు ఉన్న విధానం ఏమిటంటే, పటేలు, పట్వారీలు తాశీలులో 2 రూ లకు, 3 రూ లకు తీసుకొని, వాటిని మరల వేసే రైతులకు ఎక్కువలాభాలకు పొందుబాటు చేసుకొంటున్నారు ఇది తరతరాల నుంచి జరుగుతున్నది ఒకవేళ గ్రామపంచాయితీ అధ్యక్షునికి, లేక గ్రామపంచాయితీ కమిటీకి వేలముచేసే అధికారము ఇచ్చినట్లయితే, దాని విలువ సక్రమంగా ఆ గ్రామపంచాయితీకి వచ్చే అవకాశం ఉంటుంది అందుకుగాను ఈ పద్ధతి ఆన్ని జిల్లాలలోను సమన్వయపరచాలని మనవిచేస్తున్నాను

తరువాత దేవాలయాలలో ప్రతి సంవత్సరం ఉత్సవాలు జరుగుతున్నాయి ఆ ఉత్సవాలు, జాతరల సందర్భంలో అక్కడకు ఎన్నో దుకాణాలు వస్తాయి. వాటి వల్ల వచ్చేటటువంటి ఆదాయం దేవస్థానం కమిటీలకే వస్తుంది దేవాలయాలనుంచి వచ్చే ఆదాయం దేవస్థానానికి పోతుందంటే ఏమీ ఆక్షేపణలేదు. కాని ఆ దుకాణాల మీద విధించేటటువంటి tax ఏదైతే ఉన్నదో, దానిని వేసేటటువంటి అధికారం గ్రామపంచాయితీకి ఉండాలి ఎందుకంటే, ఆ దేవస్థానం areaలో sanitary arrangements కూడా గ్రామపంచాయితీ చూడవలసి యుంటుంది. ఎందుకంటే ఆ ప్రదేశంకూడా గ్రామపంచాయితీ area operationలో ఉంటుంది. కనుక ఆ taxes వసూలుచేసే అధికారముకూడా ఆ గ్రామపంచాయితీలకు ఉండాలని నేను అభిప్రాయపడుతున్నాను

• సెక్షన్ 77లో, గ్రామపంచాయితీలు టాక్సు బకాయిపడితే 6¼% రెవిన్యూ మాలీపశేల్‌కు ఇచ్చి—కలెక్టరు పర్మిషన్ ఇస్తే గ్రామ పంచాయితీకి భవ్యవచ్చును అన్నారు. మంచిఫిషయమే. హైదరాబాదు ఆక్ట్ప్రకారంకూడ ఒకవ్యక్తి టాక్సు ఇవ్వాలంటే మొట్టమొదట బిల్లు ఇచ్చి, నెల గడుపు అయిన తరువాత డిమాండు నోటీసు ఇచ్చి 15 రోజులు అయిన తరువాత సొమ్ము రాకపోతే వారంట్ ఇచ్చే అధికారం గ్రామ అధ్యక్షులకు ఉన్నది. గ్రామ అధ్యక్షుడు ఎగ్జిక్యూట్ చేసే అధి

కారం ఎవరికి ఇంపోజ్ చేస్తే వారు ఇంప్లిమెంట్ చేస్తారు ఆవిధంగా తాసిల్దారు కూడా వసూలు చేయవచ్చు. తాసిల్దారు వసూలుచేసిన రకములో 4% పుచ్చుకొని మిగతాది గ్రామ పంచాయితీకి ఇచ్చే ఆచారం ఉన్నది దీనికి కలెక్టరయొక్క పర్మిషన్ తీసుకోవాలంటే కష్టం కాని కలెక్టరుబదులు తాసిల్దారుకు execute చేసే అధికారం సెక్షన్‌లో ప్రొవైడ్ చేస్తే బాగుంటుందని అభిప్రాయం

Disqualification విషయం ఉన్నది తెలంగాణాలో ప్రొవత్తదార్లు, నేత్ సిండీలు, నీరడీలు, కాస్సేదారులు ఎలెక్షన్స్‌లో నిలబడటానికి అధికారం లేదన్నారు కాని తెలంగాణాలో హరిజనులు ఆకాలంనుంచి వెట్టిచాకిరీ చేస్తూవచ్చారు వారికి నగదురూపముగా గాక కొంత భూమి ఇచ్చారు ఆ భూమికి పన్ను లేవండడుున్నుకునే అధికారం ఉన్నది అటువంటివారు వంతులవారీగా బారీబారీగా ఈ సంవత్సరం ర్గురు హరిజనులయితే, వచ్చే సంవత్సరం ర్గురు, ఆ తరువాత సంవత్సరం ర్గురు—ఆవిధంగా బారీబారీగా చేసే ఏర్పాటు ఉన్నది. వారికి నిలబడే అర్హత లేదంటే మొత్తం ఆ గ్రామంలో హరిజనులకు అవకాశం ఉండదు కనుక దానిని గురించి పరిశీలనచేసి వారికి అవకాశం కల్పించాలని కోరుతున్నాను గంగారెడ్డిగారు చెప్పారు—నిలబడే అర్హత లేనివారి లిస్టు ఎన్నికలకు నామినేషన్లు వేసే మొదలే పబ్లిష్‌చేస్తే గ్రామప్రజలందరికీ తెలుస్తుందనే సూచన సమంజసంగా ఉన్నది ఈ విషయం మంత్రిగారు దీర్ఘంగా ఆలోచించి దీనిలో సమన్వయపరుస్తారని అభిప్రాయపడుతున్నాను

పెద్దలు విశ్వనాథంగారు ఒక విషయం చెప్పారు ఎన్నికలకొరకు గ్రామాన్ని కాన్‌స్టిట్యుయన్సీస్‌గా విభజించక మొత్తం ఎన్నిసీట్లు ఉన్నవో వాటికి నామినేషన్లు స్వీకరించి జనరల్ పోల్ చేయించి, ఎవరైతే highest poll సాధిస్తారో అతడు గ్రామపంచాయితీ అధ్యక్షుడుగాను, రెండవస్థానంలో వచ్చేవారు ఉపాధ్యక్షుడుగాను నిర్ణయిస్తే బాగుంటుందన్నారు. అది సమంజసంగా ఉండదు ఎన్నుకోబడిన సభ్యులనుంచి అధ్యక్షుని ఎన్నుకుంటే ఆ కమిటీలోకోఆపరేషన్, కోఆర్డినేషన్ బాగుంటుంది. అధ్యక్ష పదవియొక్క ఎన్నిక గ్రామ ఓటర్లులకు వప్పజెప్పితే అయన ఎక్కువ ఓట్లతో రావచ్చునుగాని కమిటీలో మిగతా సభ్యులతో కోఆర్డినేషన్ ఉండకపోవచ్చును. కనుక సభ్యులంతా ఎన్నికైన తరువాత వారు సర్పంచ్‌ను ఎన్నుకుంటే బాగుంటుందని అభిప్రాయపడుతున్నాను.

చెక్ డ్రాయింగ్ పవర్స్ విషయంలో తెలంగాణా ఆక్ట్రప్రకారం అధ్యక్షునికి చెక్ డ్రాయింగ్ పవర్ ఉన్నది. ఆంధ్రలో Executive Officer draw

చేస్తారు కోఆపరేటివ్ సొసైటీలో మా అనుభవంలో finance విషయం non-officialsకు వప్పజెప్పితే failure అయినది. Money matters non-officialsకు ఇస్తే ప్రమాదానికి దారితీస్తుందని అభిప్రాయపడుతున్నాను. అందుచేత ఈ విషయం దీర్ఘంగా ఆలోచించి Cheque drawing powers non-officialsకు లేకుండా చేయాలని నా అభిప్రాయం మనవిచేస్తున్నాను

శ్రీ కె. లక్ష్మీనరసింహారెడ్డి — అధ్యక్షా, గౌ మంత్రిగారు ప్రవేశ పెట్టిన బిల్లును ఆమోదిస్తున్నాను గ్రామపంచాయితీలు సక్రమంగా నడవాలంటే వాటికి డబ్బు చాల ముఖ్యం డబ్బు వనరులు సమకూర్చుకొనుటకు గ్రామస్థులమీదనే టాక్సు ఎక్కువచేసి ఏదోవిధంగా చేసుకోవాలని ప్రతిపాదించారు గ్రామాలలో వసూలు అయ్యే రెవిన్యూలో కొంతభాగం పంచాయితీకి ఇవ్వాలని ఉన్నది అది తక్షణమే ఇస్తే చాల బాగుంటుంది గ్రామాలలో కొన్ని వనరులు, బంజర్లు, పోరంబోకులు ఉన్నవి తంగేడుచెట్లు, బీడిఆకులు, తునికిఆకు, తుమ్మచెట్లు హక్కుగా చేయడానికి, వాటిని సమర్థవంతంగా కాపాడకపోతే తక్కువ రకం వస్తుంది వాటిని పంచాయితీలకు వప్పజెప్పితే సక్రమంగా కాపాడి ఆదాయం అభివృద్ధి చేసుకొంటారు. పంచాయితీ మెంబర్సుకు సిటింగ్ ఫీజు ఇస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను వారు తమ పనులను విడిచిపెట్టి తీరికచేసికొని మీటింగ్సుకు రావలసి యుంటుంది మీటింగ్సుకు రావడానికి వారి పనులలో వేరేవారిని కూలికి పెట్టుకొని వస్తే పంచాయితీ పనులు నిర్విఘ్నంగా కొనసాగుతాయి సభ్యులు తగిన శ్రద్ధ తీసుకొనకపోతే మూడు నాలుగు నెలలకైనా మీటింగ్సు జరగవు. వారికి శ్రద్ధఉన్నా వారి పనులలో తీరిక ఉండదు. శాసనసభ్యులకు, పంచాయితీ సమితి, జిల్లాపరిషత్తు సభ్యులకు సిటింగ్ ఫీజ్ ఇస్తున్నారు. పంచాయితీల సభ్యులకుకూడ చిన్నపాటి సిటింగ్ ఫీజ్ ఇస్తే బాగుంటుంది దని మనవిచేస్తున్నాను.

గ్రామాలలో గ్రామసభలు సంవత్సరానికి రెండుసార్లు చేయాలన్నారు. ఒక పర్యాయం చేస్తే బాగుంటుంది. గ్రామసభ చేపిన తీర్మానాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చి ముఖ్యంగా పాటించి అదేతీరుగా వ్యవహరించాలని మనవిచేస్తున్నాను.

గ్రామ పంచాయితీలలో ప్రెసిడెంటుమీద అవిశ్వాస తీర్మానం పెట్టినప్పుడు ఆయన ఎన్నికకష్టము 1 ఓటు మెజారిటీ ఏవిధంగా సరిపోతుందో అదేతీరుగా సింగిల్ ఓట్ మెజారిటీతో అవిశ్వాసంగా పాటిస్తే బాగుంటుందని మనవిచేస్తూ విరమిస్తున్నాను.

*Sri P Anthony Reddy* (*Ananthapur*) –Mr Speaker, Sir, at least our Government has brought in a comprehensive Bill, If the Father of our Nation had been alive, probably he would have been quite happy He felt that more powers you give to the Panchayats the better success our Democracy would be By the directive principles introduced in the Constitution, the States were advised to bring in Panchayats and give them powers so that they may be selfgoverning units I congratulate the Minister for having brought this comprehensive Bill By a cursory reading of this Bill, one feels that the Bill has been prepared with some sort of safeguards for the likely mismanagement or misuse of powers It is a pity, Sir, that whenever a Bill is framed or whenever a law is made, it is based on some suspicion I feel, Sir, that the present Bill in respect of Panchayats is based keeping in view that the Members, the Presidents of Panchayats are likely to go wrong and therefore, they should be controlled The other day, our friend Mr Vavilala Gopalakrishnayya with whom I always disagreed, but in this particular I agreed with him—when he said that our Panchayat Bill is instituting a controlled Panchayat I, therefore request the Government to just study deeply and see that these controls are completely removed If you do not want to give the Panchayats more powers, by all means reduce the powers give them only the two or three powers and see that these few powers that are given to them are used freely just for the development of the villages Therefore, I request that the wordings like "as it may be prescribed hereafter" or "with the permission of the Collector" or the Commissioner" or with the approval of the Government such phrases may be removed completely. Of

course, there should be one control, at least the audit control should be there and I am not against it

About compulsory labour many Members have been voicing that it should not be there I agree with them It is likely that people who are in power or who are influential in the villages are likely to misuse this power Therefore, this clause should be completely deleted However, I would like to suggest that poorer classes may be permitted to pay the tax either in cash or by service or labour In some of our villages we have been practising that a poor man if he is unable to pay the tax, may render some service and credit to the panchayat accounts as if the taxes were paid in cash If this system is introduced then, a poor man if he is not able to pay the tax in cash, will be permitted to pay it in the form of either cash or lobour and it will give a great relief to the poor tax payer.

With regard to the Nyaya Panchayats, I am not sure whether the framers ever intended that it should be a legal body What they wanted is that they should be a sort of organisation by which the village disputes may be settled either by compromise or amicably or by other fair methods If that is so, the suggestion made by Shri Tenneti Viswanatham that the President or the Adhyaksha of the Nyaya Panchayat should be a law graduate may not find place here But I would like to suggest that the Adhyaksha of the Nyaya Panchayat may have minimum educational qualifications to read and write well so that he may record all the witness's and his decisions in a proper language If he is not able to do that I am sure the Adhyaksha though he may have a right to be elected, may not be able to discharge his duties.

In this Bill, there is mention that the Panchayats shall endeavour to improve education, cottage industries and so on According to the present Act in force, Panchayats cannot spend anything for education either for books or supply of equipment or even to repair the dilapidated school buildings I do not know whether by introduction of a provision to this effect they are giving some powers by which at least a falling school building can be repaired Unless some specific provisions is made, and if the Panchayat spends anything, there will be audit objections and further complications I, therefore, request the hon'ble Minister to see that specific mention is made, when the rules are framed for the development of elementary education in the villages like repairing a school buiding or purchrse of books for the poorer sections If some such rule is made, then only the panchayats will spend the amount Otherwise some people will not do anything at all. It will not give any help to the poorer classes

Then there are the Functional Committees. Education is omitted I therefore request that the word 'Education' is included so that there may be one committee for Education. If that is done, I am sure that the Panchayats will take some interest in the development of education in the village.

Thank you Sir

శ్రీ జి. సూర్యనారాయణ (అమలాపురం) — అధ్యక్షా, మహాత్మా గాంధీగారు కలలుగన్న పంచాయితీరాజ్యాన్ని యీనాడు పేర్పాటు చేస్తున్నందుకు యీ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను అట్టి పంచాయితీ రాజ్యాన్ని పేర్పాటు చేయటానికి తీసుకువచ్చిన యీ సమగ్రమైన గ్రామ పంచాయితీ బిల్లులో కొన్ని ముఖ్య

మైన మార్పులు చేయవలసి ఉన్నది పంచాయితీ సమితి అధ్యక్షులు పనులమీద అధికారుల దగ్గరకు పోతే అధికారులు వారిని చాలా చులకనగా చూస్తున్నారు వారు ప్రజలచే ఎన్నుకోబడిన అధ్యక్షులు ప్రభుత్వ అధికారులు వారిని గౌరవించి, వారికి మర్యాద ఇచ్చేటట్లు చూడాలి అందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను గ్రామాలలోని పోరంబోకులు పంచాయితీలకు అప్పగించారు గ్రామాలలోని బంజర్లు, పోరంబోకులు స్థానిక హరిజనులకు అందే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను గ్రామాలలో వారిజనులు ఉన్న జనాభానుబట్టి ఆయా పంచాయితీలలో హరిజనులకు రిజర్వేషన్ ఏర్పాటు చేసినందుకు చాలా సంతోషము సమితులలో Co-opted Membersగా హరిజనులను ఇద్దరిని తీసుకొంటున్నారు ఆది చాలదు సమితులలో హరిజన మెంబర్స్ కనీసం ఐదారుగురు అయినా ఉంటే, ఆ యా సమితులలో హరిజనులకు కావలసిన కార్యక్రమాలు చురుకుగా జరిపించటానికి అవకాశం ఉంటుంది కాబట్టి సమితులలో హరిజన మెంబర్స్ సంఖ్య ఎక్కువచేయాలని కోరుతున్నాను గ్రామ పంచాయితీలు చాల సక్రమంగా పనిచేస్తున్నవి గ్రామాలలో మైనర్ ఇరిగేషన్ వర్క్స్, రోడ్ పనులు చురుకుగా జరుగుతున్నాయి. అయితే ఆ పనులకు అధికారులు ఎస్టిమేట్స్ తయారుచేసే విషయంలో చాలా కాలాతీత మవుతున్నది. దానివల్ల ఇంకా చురుకుగా పనులు జరగటానికి ఆటంకం ఏర్పడుతున్నది. మేము నాలుగైదు గ్రామాలలో శ్రమదానంచేసి రోడ్స్ వేశాము కాని, పెద్ద వర్షం వచ్చేటప్పటికి అవి కొట్టుకపోయాయి సమితులు డబ్బు కేటాయించి చురుకుగా పనులు చేయటానికి సిద్ధంగాఉన్నా, ప్రభుత్వ అధికారులు వాటికి ఎస్టిమేట్స్ తయారు చేయటంలో కాలాతీత మవుతున్నది ప్రభుత్వ ఆధికారులు త్వరగా ఎస్టిమేట్స్ తయారుచేయించి పంచాయితీ సమితులకు పంపిస్తే వెంటనే పంచాయితీలవారు కొంత డబ్బు కేటాయించి మెటల్ రోడ్స్ వగైరా కార్యక్రమాలు చురుకుగా చేసుకోగలుగుతారు ప్రభుత్వం ఆ జాప్యం లేకుండాచేస్తే, త్వరలో గ్రామాభ్యుదయం సాధించటానికి అవకాశం ఉంటుంది దానివల్ల భారతదేశంలో మన ఆంధ్రప్రదేశ్‌కు ప్రఖ్యాతి వస్తుందని ఆశిస్తున్నాను. కాబట్టి అధికారులు ఎస్టిమేట్స్ తయారుచేసే విషయంలో ఎటువంటి జాప్యం లేకుండా చేయటానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకొంటూ అందుకు అవసరమైన ఉత్తరువులు జారీ చేస్తారని ఆశిస్తున్నాను.

అంటరానితనం చాల విషమించిపోయింది. తరతరాలనుంచి అంటరానితనం ఉన్నది. భారతదేశం మొత్తంమీద ఆంధ్రప్రదేశ్‌లో కొద్దో గొప్పో ఈ కార్యా

క్రమం జరుగుతున్నది హరిజన representation మావంటి శాసనసభ్యులు యిక్కడ అసెంబ్లీలో ఉన్నాము గౌరవనీయులైన సంజీవరెడ్డిగారి నాయకత్వాన అంటరానితనం కొన్ని కొన్ని గ్రామాలలో తగ్గుతున్నది మేము తీవ్రమైన ప్రచారం చేస్తున్నాము ఇంకా చాలలేదు హరిజన శాసనసభ్యులు చేసినంతమాత్రాన ఆ సమస్య పరిష్కారం కాదు డాక్టరు ఉన్నాడంటే ఆ యింటిలో ఆ డాక్టర్ మందు పనిచేయదు ఇది నాకు అనుభవం ఉన్నది వేరే డాక్టరు రావాలి ఆ విధంగానే హరిజన శాసనసభ్యులు ఉన్నంతమాత్రాన అంటరానితనం పోతుందని ఎప్పుడూ అనుకోరాదు అంటరానితనం పోవడానికి ఒకమార్గం ఉన్నది గ్రామపంచాయితీలు ఏర్పాటు చేసుకున్నాము గ్రామాల శ్రేయస్సు కోరుతున్నాము అధికార వికేంద్రీకరణతో మనం పరిపాలన చేస్తున్నాము గ్రామపంచాయితీలకు అన్ని కార్యక్రమములు అప్పజెప్పాము జిల్లాపరిషత్ అధ్వర్యాన గ్రామపంచాయితీలద్వారా అంటరానితనాన్ని నిర్మూలన చేయడానికి ఎక్కువగా కృషి చేయాలి ఆ విధంగా చేసిన నాడు తప్పకుండా అంటరానితనం కొద్దికాలంలో రూపుమాప వీలవుతుందని నాకు ఆశఉన్నది మంత్రిగారు ఉత్తరువులు పంపించి ఈ కార్యక్రమం జరిపించాలి నెలకో రెండు నెలలకో ప్రతిగ్రామంలో అంటరానితనం గురించి బహిరంగసభ జరిపించితే తీవ్రంగా ప్రచారంలోకి వస్తుంది హరిజనుల పరిస్థితి, సవర్ణ హిందువుల పరిస్థితి అవగాహన చేసుకొని త్వరలో ఈ అంటరానితనం పోతుందని నాకు ఆశ ఉన్నది తప్పకుండా ఈ కార్యక్రమం ఏర్పాటుచేస్తారని నేను ఆశిస్తున్నాను ప్రతి అసెంబ్లీలో ఈ విషయం చెపుతున్నాను అధికారరీత్యా, శాసనరీత్యా అయితే వ్యతిరేకాలు వస్తాయి కొట్లాటలు జరుగుతాయి కోట్లాట మొదలైనవిరాకుండా ప్రెసిడెంటు తగుచర్యలు తీసుకొని ప్రతిగ్రామంలో అంటరానితనంగురించి ప్రచారంచేసి బహిరంగసభలు జరిపి ప్రజలకు చెపితే తప్పకుండా కొద్దికాలంలో ఈ అంటరానితనం నిర్మూలనం అవుతుందని నేను ఆశిస్తున్నాను ప్రతి పంచాయతీలో సమితులలో హరిజనులకు reservation ఉండాలి నామకః ఒకటో రెండో యిచ్చాము అని కాకుండా జనాభాకు తగినట్లు reservation ఉండాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను క్రమమైన మార్గాలలో ఆలోచించి తగుచర్య తీసుకుంటే తప్పకుండా హరిజనుల భావికార్యక్రమానికి ముందంజవేయడానికి అవకాశం ఉంటుందని మనవి చేస్తూ ఇంతటితో శెలవు తీసుకుంటున్నాను

*Half an Hour discussion on Question No* 11 [*1117 (4909) ] *regarding rehabilitation of Goldsmiths.*

*Mr Speaker* Half an hour discussion on question No. 1117 (4909) regarding the facilities provided to rehabilitate the Goldsmiths thrown out of employment as a result of the Gold Control Order will now be taken up

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య —అధ్యక్షా, Goldsmith control జనవరిలో ప్రారంభం అయింది అది జరిగిన వెంటనే అనేక కుటుంబాలు తిండిలేక అలమటించిపోయిన స్థితి వచ్చింది ఆ సమయంలో ప్రభుత్వదృష్టికి తీసుకు వచ్చినప్పుడు ఏదో కొంత సహాయం చేస్తామని చెప్పినారు యదార్థంగా ఇవాల్టి వరకు వారికి ఏమీ సహాయం జరిగినట్లు లేదు ఇంతలోకే ప్రజలయొక్క ఒత్తిడి ఫలితంగా ప్రభుత్వం లొంగి మరొక ఆలోచనలోకి వచ్చింది బంగారం ఏ కారట్ అయినప్పటికీ Goldsmiths స్వయంగా చేసుకోవచ్చునన్నారు దానివల్ల ఏమైనది అంటే—వ్యాపారస్థులకింద బానిసలుగా ఉండేవారు స్వతంత్రులు ఆయినారు గాని స్వతంత్రంతో బ్రతికేవారికిమాత్రం వచ్చింది ఏమీ లేదు ప్రభుత్వం నిబంధనలు తీసివేసినట్లు పార్లమెంటులో చెప్పడమే జరిగిందికాని చాలాగ్రామాలలో అరెస్టులుకూడ జరిగినాయి గ్రామాలలో చేసుకుంటూ ఉంటే మాదగ్గరకు కాగితాలు రాలేదుకాబట్టి మిమ్మలను అరెస్టుచేస్తున్నామని చేసిన ఉదాహరణలుకూడ ఉన్నాయి దానికి సంబంధించినచర్య ప్రభుత్వం ఏమి తీసుకొన్నదో మాకేమీ తెలియదు కేంద్ర ప్రభుత్వంనుంచివచ్చిన orders ఎందువల్ల అమలుజరుగలేదో రాష్ట్రప్రభుత్వము కేంద్రప్రభుత్వము ఉభయులు చూడవలసియున్నది వారికి rehabilitationగాని మరేదైనాగాని చూస్తాము అని చెప్పినారు 20 లక్షలరూపాయలు కేంద్ర ప్రభుత్వం యిచ్చినదని అందులో 5 లక్షలరూపాయలు యిచ్చాము అని క్రింతటితడవ అన్నారు మళ్ళీ విచారిస్తే యివ్వాలని అనుకున్నాము అని చెప్పినారు ఇంతవరకు ఏ ఏ స్కీమ్స్ వేశారో అవి ఏమీ తెలియలేదు Committee మాత్రం వేశారు రోజురోజుకు schemes మాత్రం వేస్తున్నారు ప్రత్యక్షంగా అమలుజరిగిన స్కీములేవీ లేనందువల్ల ఇన్నాళ్ళనుంచి బాధపడుతున్నటువంటి అడుగునఉన్నటువంటి కుటుంబాలు అతీగతీ లేకుండా ఆత్మహత్యలకులోనై, లేక తిండిలేక చచ్చిపోయినవి ఉన్నాయి అందువల్ల ఎంతడబ్బు యివ్వదలచుకున్నారో, ఏ విధమైన స్కీమ్సు అమలుజరపదలచుకొన్నారో అవి వెంటనే చేయుండి వాళ్ళకు కావలసినది rehabilitation క్రొత్తపరిశ్రమలోకి వెళ్ళడానికి తగిన ప్రేరణ, ఇప్పుడు బాధపడుతున్నవాళ్ళకు immediate relief యివ్వాలి. Gold Control Order

పోయిన తరువాత, సరిగ్గా పోయిందా, లేదా అని చూచుకొని ప్రభుత్వంయొక్క ఒత్తిడిలేకుండా వాళ్లు స్వయంజీవనం చేసుకునేటట్లుచేసినట్లైతే ప్రభుత్వానికి కూడా బాధ్యత తప్పుతుంది వీళ్ళు ఎన్నటికైనా ఈవృత్తినుంచి బయటపడక తప్పదు కనుక మరొకవృత్తి చూపించేందుకు పాలాలు ఏవో యిస్తామని చెప్పారు విద్యావిధానంలో ఏవో concession యిచ్చామని చెప్పారు కాని అవి అమలుజరిగినట్లు లేదు ఇదివరకు 20 లక్షలరూపాయలు కేంద్రప్రభుత్వంకూడ అన్ని రాష్ట్రాలకు సహాయం చేయడానికికావలసిన పరిస్కారమార్గాలు పంపించాము అని చెప్పారు అవి ఏమిటో వివరం తెలియదు అందువల్ల వెంటనే వాళ్ళకు సహాయంచేసే విషయం చెప్పవలసిందని కోరుతున్నాను

శ్రీ పి సుందరయ్య (గన్నవరం) —అధ్యక్షా, బంగారం పనివారియొక్క జీవిత పరిస్థితి చాల దుర్భరం అవుతున్నది గవర్నమెంటు 14 లక్షల రూపాయలకు schemes తయారుచేశాము అన్నారు వారుచెప్పినలెక్కప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 5లక్షల స్వర్ణకారులు ఉన్నారు కనీసం లక్ష కుటుంబాలకుపైగా ఉంటుంది లక్ష కుటుంబాలకు 14 లక్షలరూపాయలలో ఏ schemes వేస్తారు ఏ రీతిగా పని కల్పిస్తారో అర్థం కావడంలేదు Central Government బంగారం కట్రోలు తెచ్చి ముఖ్యంగా 14 కారట్ల బంగారంతిప్ప యితరత్రా నగలు చేయకూడదని నిర్బంధం చెయడంవల్ల దేశానికి ఏ రీతిగాకూడ ఉపయోగం లేదు కాకపోతే లక్షల కొలదిఉన్న బంగారపు పనివాళ్ళయొక్క వృత్తిని నాశనం చేయడానికిమాత్రం తోడ్పడుతుంది మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి లక్షకుటుంబాలు తక్కువకాకుండా ఉండవచ్చు 2 లక్షలు ఉండవచ్చు, 3 లక్షలుఉండవచ్చు నేను యిప్పుడు సరిగా చెప్పలేను వారికి 14 లక్షలరూపాయల స్కీము వేశాముఅన్నారు ఇంకొక 10 లక్షలరూపాయలతో స్కీమ్సువేస్తాము దానివల్ల వాళ్ళకేవో వృత్తులు కల్పిస్తున్నాము అనేమాట ఆర్థంలేనిమాట ఇది ఒక training కాదు కుటుంబానికి 14 రూపాయ తో ఏమి వృత్తిసేర్పుతారు ? ఏ raw materials యిస్తారు వాళ్ళు ఏ రీతిగా బ్రతుకుతారు అనేది నాకు ఏమాత్రం అర్థం కావడంలేదు వంశపారంపర్యంగా వాళ్ళు వృత్తి చేసుకుంటున్నారు మనం అనేక సమస్యలను ఎదుర్కొనే దానికి డబ్బులేక యిబ్బందులు పడుతూఉంటే కేంద్రప్రభుత్వం లేనిపోని సమస్యలన్నీ తెచ్చిపెట్టుకుంటున్నది తప్పితే యింకేమీ కాదు 14 లక్షల రూపాయలతో ఏమిచేస్తారుఅంటే schemes అన్ని చెప్పవచ్చును నేను 10 ఏళ్ళనుంచి శాసన సభలో, పార్లమెంటులో చూస్తున్నాను Small scale industry అని,

training ఏదో ఉంటుంది వాటివల్ల నిజంగా వృత్తివచ్చినవారు చాల తక్కువ ఇంతవరకు వంశపారంపర్యంగా చేసుకున్నటువంటివారికి, ఆ వృత్తులుపోగొట్టేటటువంటి బంగారం control orderను రద్దుచేసేదానికోసం మనరాష్ట్రప్రభుత్వం కేంద్రప్రభుత్వంమీద ఒత్తిడి తీసుకురావలసిఉన్నది అది ఒక్కటే మార్గం ఏ గ్రామానికి వెళ్ళినా ఏ పట్టణానికి వెళ్ళినా మనసమావేశం ఎప్పుడు జరిగినా ఏ మంత్రి ఎక్కడికి వెళ్ళినా మాగతి ఏమిటి అని ఆడగడం జరుగుతోంది. కేంద్రప్రభుత్వం బంగారం కంట్రోలులో చిన్నమార్పు చేశారు పాతనగ ఉన్నట్లయితే, 14కారట్లు కాకపోయినా 22, 24 కారట్లుఅయినా కొత్తనగ చేసుకోవచ్చు, అదికూడ స్వంతంగాయింటిదగ్గర చేసుకొనేవారికిమాత్రమే వర్తింపచేశారు వర్తకునిక్రింద పనిచేసేవారికి ఆ సదుపాయంకూడాలేదు అందువల్ల చెప్పినకొద్ది మార్పువల్ల ఎవరూభాగుపడినది లేదు ఈ పరిస్థితులలో బంగారం కంట్రోలు ఆర్డరును రద్దుచేసేదానికి రాష్ట్రప్రభుత్వం గట్టికృషిచేస్తేతప్ప ఈ బంగారం పనివాళ్ళ సమస్య మనచేతిమీద ఎప్పుడూ ఉంటుంది ఇదివరకు కల్లు నిషేధంచేసి గీత పారిశ్రామికులస్థితి మనచేతిమీదికి తెచ్చుకున్నాము వారికి వృత్తులు చూపుతాము అన్నాము వేరే ఉద్యోగాలు యిస్తాము అన్నాము భూములు యిస్తాము అన్నాము ఆఖరుకు వాళ్ళకు చేసినది ఏమిటి ? క్రిందనుంచి పై ఉద్యోగస్థులదాకా ఆ department వాళ్ళకు లంచాలు పెట్టి, సెలకు యింతమందిమి జైలుకువెళ్ళి కేసులు యిస్తామని, ఇంతమంది మేము కోర్టుకు పోతామని, జైలుకుపోయినప్పుడు 2 రూపాయలు మూడురూపాయలు వాళ్ళ కుటుంబాలకు బైట ఉన్నటువంటివాళ్ళకు యిచ్చుకొనేటట్లు, యివన్నీ పోలీసులతో క్రింది ఉద్యోగస్థులతో ఒడంబడిక చేసుకొని జీవిస్తున్నారు కొన్ని లక్షలకుటుంబాలు యీ విధంగా వున్నప్పుడు 14 లక్షలు ఖర్చుపెట్టి, కోటి రూపాయలు ఖర్చుపెట్టి ఎన్ని స్కీములు వేసినా ఏమీ లాభం వుండదు వారికి వృత్తి చూపించనంతకాలం వారు ప్రతకలేరు పరిస్థితులు యింకా యీ విధంగావే వుంటేమాత్రం వారు ఎక్సయిజ్ ఆఫీసర్సుకు లంచాలుయిచ్చి, బంగారాన్ని దొంగమార్కెట్లో కొనుక్కునే పద్ధతి వారు అవలంబించేట్లు చేయడం తప్ప యింకేమీ కాదని చెబుతున్నాను ఇంక యీ కొద్దిసమయంలో వారిస్కీమ్సుగురించి ఏమి చెప్పడం ? ఈ విధమైన స్కీములు ఎన్ని వేసినప్పటికి లాభం వుండదు. వారు మెమోరాండం యిచ్చారు కుటుంబానికి వెనువెంటనే 2,000 రూపాయలు యిస్తే ఏదైనా వృత్తి నేర్చుకుంటారు ఈ 14 లక్షలు అలా యివ్వండి కొన్ని నెలలుగా వారికి ఏమీ పనిలేనప్పుడు, యిదేమీ ఆశగా వుండనిమాట నిజం ఒక విధంగా, నిరుద్యోగభవిష్యత్తుకింద మిడతి యిచ్

స్టాల్ మెంటుగా యీ 200 రూపాయలు యివ్వండి ఈ స్కీమువల్లమాత్రం వారికేమీ లాభంలేదు. వారు చాలాఘోరమైన పరిస్థితిలో వున్నారు ఏరోజున ఏ గ్రామానికివెళ్ళినా, 'మాసంగతి ఏమి చేశారు' అని అడుగుతున్నారు. శాసనసభలో మాసంగతిపై మాట్లాడండి వంశపారంపర్యంగావున్న మా వృత్తులు పోతున్నవి మేము యింకొకరకంగా బ్రతకలేము' అని ఎక్కడకు వెళ్ళినా వారు గోలపెడుతున్నారు అందుచేత బంగారం కంట్రోలు ఆర్డర్‌లో యీ భాగాన్ని — నగలకు 14 కారెట్ల బంగారాన్నితప్ప యింకొకదానిని వుపయోగించరాదు' అనే విభాగాన్ని వెంటనే రద్దుచేయవలసిందిగా యీ రాష్ట్రప్రభుత్వం, శాసనసభ ఏకగ్రీవంగా కేంద్రానికి తెలియజేయవలసివున్నది C D F కు సంబంధించి కొంతభారాన్ని తగ్గించారు అలాగే ఈ విభాగాన్నికూడా వెంటనే తొలగించడానికి ప్రభుత్వం కృషిచేయవలసిందిగా కోరుతున్నాను

శ్రీ తెన్నేటి విశ్వనాథం —అధ్యక్షా, నేనుకూడా సుందరయ్యగారితో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను ఒకవృత్తి పూర్తిగా ఒకప్రక్కన నాశనం అయిపోతూంటే ప్రభుత్వంవారు యింకా స్కీమ్ను వేస్తున్నాం అంటున్నారు ఈ సందర్భంలో ఇంగ్లీషులో సామెత గుర్తుకువస్తున్నది— 'when Rome is burning Nero is fiddling' ఇది మామూలుగా, ఆగవలసిన సమస్యకాదు ఎన్నో లక్షలకుటుంబాలకు నష్టం జరుగుతున్నది మంత్రిగారుగనుక నాతో మా పూరికివస్తే చూపిస్తాను ఒక పూటకుకూడా తిండిలేకుండా వారు బాధపడుతున్నారు ఎక్కడనో కొద్దిమంది వున్నవారు తినగలుగుతున్నవారు వారు యీ వృత్తి మానుకున్నవారు వేరే వుద్యోగాలలో వున్నవారు వారుగాకుండా, యీ వృత్తిలోవున్నవారుమాత్రం చాలా బాధపడిపోతున్నారు ప్రభుత్వంవారు వారికేవో కన్సెషన్స్ యిస్తామన్నారు అవి సక్రమంగా అమలు జరగడంలేదు స్కూలు ఫీజు కన్సెషన్, స్కాలర్‌షిప్పులలో కన్సెషన్ మొదలైనవి వాటిని వెంటనే అమలులోకి వచ్చేట్లు చూడవలసివుంది

*(Mr Deputy Speaker in the Chair)*

వీరిలో చాలమంది అద్దెయిళ్ళలో వుంటున్నారు చిన్నవి రెండుగదులు తీసుకుంటారు ఈ ఆర్డరువచ్చినవెంటనే ఆ యింటిగలవారు వీరి పెట్టే బేడా వీధుల్లో పడేసి అల్లరి పెడుతున్నారు అందువలన రెంట్ కంట్రోల్ ఆక్ట్రక్రింద వీరిని యిళ్ళనుండి బయటకు పంపించకుండా ఏమైనా సౌకర్యాలు చేయవలసిందిగా ప్రార్థిస్తు

న్నాను ఈ స్కీమ్సుగూర్చి సుందరయ్యగారుచెప్పినట్లు, వీటివలన ఎక్కువ లాభ మేమీ వుండదు అయిదారువేల సంవత్సరాలనుండి వస్తున్నవృత్తి యిది దేశ మంతటికీ ఎంతో సదుపాయంగా చిత్రకళానై పుణ్యమును ప్రదర్శిస్తున్న వీరి వృత్తిని ఏ ఎంత్రిగారి మెదడులో ఏ కారణంచేతనో వచ్చిన బాధవల్ల ఆకస్మాత్తుగా పోతుం దనడం చాలా శోచనీయమైన విషయం అది మనం చేయవలసినపని కాదు సుంద రయ్యగారు చెప్పినట్లుగా— మన ప్రభుత్వంవారు ప్రత్యేకంగా ఏస్కీమ్సుపై వ్రాస్తున్నా అందులో ఒక పేరాగ్రాఫ్ కలుపుకూ వుండాలి— 'ఈ గోల్డుకంట్రోలు ఆర్డరును రద్దుచేయవలసింది' అని, స్టర్లింగ్ పోర్షన్ తప్ప మిగతాపోర్షన్ అంతా రద్దుచేయమని ఈరోజునవున్న బాధలకుతోడుగా కొత్తగా యీ ఆందోళన రావడం విచారకరం ఇది సామాన్యమైన విషయం కాదు తడువాత తరువాత యిది విప్లవ మార్గాలకు దారితీస్తుందని గమనించి ప్రభుత్వం యీ ఆర్డరును రద్దుచేయడానికి గాను కేంద్రంపై వత్తిడి తీసుకరావాలని మనవిచేస్తున్నాను 20 లక్షలకు కాంక్షను వచ్చిం దని, అందులో 14 లక్షలకు స్కీమ్సు తయారుచేశామని చెప్పారు సప్లిమెంటరీ స్కీమ్సులో 2 లక్షల 75 వేలు చూపిస్తున్నారు ఈ వ్యత్యాసం ఎందుకువచ్చిందో తెలుపవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను

శ్రీ టి. వి యస్ చలపతిరావు —అధ్యక్షా, ఈ గోల్డు కంట్రోలు ఆర్డరువచ్చి దాదాపు 11 మాసాలు అయింది జనవరి 10వ తేదీన కేంద్రప్రభుత్వం దీనినిప్రకటించినది దీనివలన వీరికివచ్చినకష్టాలు ఏ విధంగా నివారించాలి, వారికి ప్రత్యా మ్నాయవృత్తులు ఏ విధంగా కల్పించాలి అనేవిషయమై ఆలోచించడానికి ప్రభుత్వం దయతో ఫిబ్రవరి ప్రాంతంలో కార్మికశాఖామాత్యుడు, గురుమూర్తిగారి అధ్యక్షతను రిహాబిలిటేషన్ కమిటీని నియమించినది ఆ కమిటీలో నేనుకూడా ఒకసభ్యుడుగా వుండడం సంభవించినది ఆ కమిటీవారు అనేక సమావేశములు జరిపినారు. మొదట అన్ని ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజ్‌లకు యీdisplaced goldsmithsకు ప్రభు త్వోద్యోగులలోను, యితరపారిశ్రామిక సంస్థలలోను వృత్తులు కల్పించమని ఒక నిర్ణయంచేశారు అయితే,అందులోవయస్సు అడ్డువచ్చినది Exemption యివ్వమనిఆ డిపార్టుమెంటువారికివ్రాస్తే, యివ్వడానికి వీలులేదన్నారు వారు. ఎంప్లాయిమెంటు ఎక్ఛేంజీద్వారా అటు ప్రభుత్వోద్యోగులుగాని, యిటు ఆర్మీలోగాని, లేక పారిశ్రా మికసంస్థలలోగాని వీరికి తృప్తికరముగా ఉద్యోగాలు లభించలేదు తరువాత, 20 లక్షల 50 వేలు కేటాయించి, వారికి ప్రత్యామ్నాయవృత్తులు కల్పించాలి అన్నారు

ఆది twin cities కే పరిమితం అన్నారు ఇక్కడ వీరికై రెండు స్కీమ్స్ తయారు చేశామన్నారు ఒకటి పాడ్ లాక్స్ తయారుచేసే స్కీము, మరొక చిన్న స్కీము అయితే యీ రెండున్నరలక్షలు ఖర్చుచేస్తే జంటనగరాలలోవున్నవారి నిరుద్యోగ మైనా తీరుతుందా, అంటే అదేమీలేదు వేలాదిస్వర్ణకారులున్నప్పుడు యీ మొత్తమేమీ సరిపోదు నిజానికి యీ మొత్తం పాతికమందికికూడా వృత్తిచూపడానికి సరిపోదు ఈ పాతికమందికైనా వెనువెంటనే వృత్తి దొరుకుతుందా అంటే అదీలేదు దానికి సంబంధించిన మెషినరీ అంతా యితరదేశాలనుండి తెప్పించడానికి యింకా అయిదారు మాసాలు పడుతుంది అన్నారు ఆ పరిశ్రమ యింతవరకు ప్రారంభం కాలేదు ఈ రిహాబిలిటేషన్ కార్యక్రమాన్ని ఎంతచిత్తశుద్ధితో ప్రారంభించి, అమలు జరుపుదామనుకున్నప్పటికి స్వర్ణకారులకేమీ ఫలితం కలగలేదు అయితే ప్రభుత్వం ఒకమేలుమాత్రం చేసినది 12వ తరగతివరకు వారిపిల్లలకు ఫీజులేకుండా చెప్పమన్నారు, పుస్తకాలు సప్లయి చేయమన్నారు ఈ విషయమై నేను విచారిస్తే– ఒకటి రెండుచోట్లతప్ప తక్కినచోట్ల ఫీజువిషయం అమలుజరుగుతున్నదని పుస్తకాలుమాత్రం యింకా లభించలేదని తెలిసినది దీనినిగూడా వెంటనే అమలు జరిగేటట్లుచూడవలసిందిగా కోరుతున్నాను టి టి కృష్ణమాచారిగారు ఆర్థికమంత్రిగా వచ్చినతరువాత ఈ ఆర్డరును కొంత modify చేశారు అయితే యిందులో ఒకమెలిక పెట్టారు వంద కిలోగ్రాములు (అంటే 12 నవరసలు) కంటే at a time వుండకూడదని అందులో ఒక నిబంధనపెట్టారు ఆ నిబంధనను తొలగించాలి. మొత్తం మీద యీ గోల్డుకంట్రోల్ ఆర్డర్‌నుగనుక రద్దుచేయకపోతే— 'కొండనాలుకకు మందువేస్తే వున్ననాలుక పోయిందనే విధంగా' తయారవుతుంది కనుక మన ప్రభుత్వంవారు తగు పలుకుబడిని వినియోగించి, యీ సమస్యను పరిష్కరించకపోతే బ్రహ్మాండమైన నిరుద్యోగసమస్యను సృష్టించినవార మవుతాము ఈ గోల్డుకంట్రోలు ఆర్డర్‌ను రద్దుచేసి, స్మగ్లింగ్‌ను ఆరికట్టే విధానాన్ని ఎఫెక్టివ్ చేయుమని మన ప్రభుత్వం గట్టిగా సిఫార్సుచేస్తే తప్పకుండా పని అవుతుందని మనవిజేస్తున్నాను

శ్రీ బి శ్రీరామమూర్తి —అధ్యక్షా, గోల్డుకంట్రోలు ఆర్డరు promulgate చేసినతరువాత నిరుద్యోగులైన గోల్డుస్మిత్స్‌కందరికి సౌకర్యం కల్పించడానికేనే స్కీము కేంద్రప్రభుత్వమే మొత్తమంతా భరిస్తారని పత్రికలలో పడ్డమాట నిజం మన ప్రభుత్వం 59 లక్షల రూపాయల స్కీము తయారుచేసి కేంద్రానికి పంపిస్తే కేంద్రం 20 లక్షలకుమించి యివ్వడంలేదు కేంద్రం మనం కోరిందంతా యివ్వడానికి కావలసిన ఒత్తిడి తేవాలని కోరుతున్నాను 20 లక్షల రూపాయలకు

కేవలం 14 లక్షలకుమాత్రమే స్కీములు తయారుచేశారు మిగతా 6 లక్షలక స్కీములు లేనే లేవు 6 లక్షలకైనాసరే కాపిటల్ క్రింద అన్నిజిల్లాలకు పంచి దానికి 8–10 రెట్లకు మించిన మొత్తం యివ్వాలి ఇండస్ట్రియల్ సొసైటీలు ఏర్పాటు చేయడానికి అవకాశాలు కల్పించాలి విజయనగరం, అనకాపల్లి, విశాఖపట్టణం వంటి కొన్ని పట్టణాలలో పరిశ్రమలుపెట్టాలని కోరినాము ఈ సలహాసంఘం కొన్ని నిర్ణయాలు చేయడం జరిగింది వెంటనే అక్కడ పరిశ్రమలు ఏర్పాటుచేయాలని, ప్రతిజిల్లా కేంద్రంలో ఒక పరిశ్రమకు తక్కువకాకుండా ఏర్పాటు చేయవలసిన అవసరంవుందని మనవి చేస్తున్నాను సెల్ఫ్ ఎంప్లాయిడ్ గోల్డుస్మిత్స్‌కు కొంతపని కలిగే అవకాశం కలిగిందికాని దానికి తహశీల్దారు సర్టిఫికేటు యివ్వవలసి వుంటుంది తహశీల్దారులు నిత్యమూ త్రిప్పడంతో యీ అవకాశంకూడా పోతోంది అప్లికేషన్ వచ్చిన 15 రోజులకు మించకుండా విధిగా తహశీల్దారు సర్టిఫికేటు మంజూరుచేయాలని ఒక నిర్ణయం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను రాష్ట్రప్రభుత్వం ఫండ్సుతో కొన్ని స్కీములు యిప్పుడే తయారుచేసేటట్లు కనుపించడం లేదు 10– 15 లక్షల రూపాయలతో క్రెయినింగు స్కీములైనా — 14 కారెట్సుమించి పనిచేయడానికి వీలులేదుకదా – యివ్వడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని కోరుతున్నాను ప్రతి జిల్లాలోను యీ పనిపూచీ ఏ జిల్లాపరిషత్తుకో అప్పగిస్తే చాలదు జిల్లాకు ఒక కమిటీని వేయాలి దానికి కలెక్టరుగారు చైర్మనుగా వుండాలి ప్రతికమిటీలోను గోల్డు స్మిత్స్ రిప్రజెంటేటివ్ విధిగా వుండాలి వారి సలహాలు తీసుకుంటూ, వారి అభివృద్ధి కోసం కార్యక్రమాలు అమలుచేయాలని కోరుతున్నాను కట్టుమిషనులు వున్నాయి. ప్రతిజిల్లాకు 50 కట్టుమిషనులు యివ్వాలనిప్రభుత్వం సంకల్పిస్తోంది వంద ఆయినా వుంటేతప్ప ప్రయోజనం కలుగదు. సదుపాయం వుండదు.

శ్రీ ఎం రామగోపాలరెడ్డి :— అధ్యక్షా, స్వర్ణకారుల సమస్య మేము, గోల్డు కంట్రోలు ఆర్డరు వేరు గోల్డు కంట్రోలు ఆర్డరు తీసేసినా స్వర్ణకారులకు ఆ ఫీల్డులో ఉద్యోగం లభిస్తుందని నేననుకోను ఈనాడు బంగారంమీద మోజు తగ్గిపోయింది అందువల్ల స్వర్ణకారులకు వేరే ఉపాధి కల్పించవలసిన అవసరం వున్నది. ప్రతి స్టేటుకు ఒకటైనా వాచ్ ఫ్యాక్టరీ పెట్టినట్లు చేసి ఆ కార్ఖానాలలో వీరికి తప్పనిసరిగా ఉద్యోగాలిచ్చునట్లు చేస్తే యీ సమస్య పరిష్కారం అవుతుంది గోల్డు కంట్రోలు ఆర్డరును రద్దుపరచినా స్వర్ణకారులమీగాని, సామాన్యులకుగాని

లాభం వుండదని నేను ఘంటాపదంగా చెప్పగలను గోల్డ్ కంట్రోలు ఆర్డరు రద్దు కావాలని పెద్దెత్తున ఆందోళన చేసేవారు, లేక స్వర్ణకారుల ఆందోళనను ఉపయోగించుకుంటున్నవారు ఎవరంటే—4 వేల కోట్ల విలువగల బంగారమును మనదేశములో దాచిపెట్టినవారు మాత్రమే గోల్డ్ కంట్రోలువల్ల ఉద్యోగాలు లేక బాధపడే విషయం వేరు ప్రభుత్వం అక్రమంగా దాచబడిన బంగారమును ఎట్లా రాబట్టాలనేది ముందు చూడాలి మొరార్జీదేశాయిగారు చేసినది చాల మంచిపని కాని దానిని విఫలం చేయడానికి ఎన్నో శక్తులు – వామపక్షీయులుకూడ దానితో ఏకీభవించారు దేశంలో వున్న బంగారమును బయటకు రప్పించడానికి ఎవరుకూడ ప్రయత్నం చేయలేదు మనదేశంలో ప్రతి సంవత్సరం 2 కోట్ల 60 లక్షల రూపాయల బంగారం మాత్రమే ఉత్పత్తి అవుతోంది మనదేశంలో యీనాడు 4 వేల కోట్ల రూపాయల బంగారం వున్నది ఎక్కువ వున్నదంటా దొంగబంగారమేకదా మూడువేలకోట్ల రూపాయల బ్లాక్‌మనీ (కరెన్సీ) మనదేశంలో చెలామణీ చేస్తోంది, అని ఢిల్లీలోని ఫినాన్సు మినిస్టరుగారే ఒప్పుకున్నారు అది పారలల్ గవర్నమెంటుగా నడుస్తోందంటున్నారు మనదేశంలో వున్న కరెన్సీలో 4వ వంతు కరెన్సీ బ్లాక్‌మనీ వున్నది అది అన్ ఎక్కౌంటబుల్, అన్ ఎక్కౌంటెడ్ మనీ అని వార్తాపత్రికలలో వస్తున్నది ఈ దొంగబంగారమును ఏవిధంగానైనా రాబట్టాలి ఏ సంస్కరణ చేయడానికి ప్రారంభించినా కొన్ని అడ్డంకులు ఎప్పుడూ వస్తాయి కమాల్ పాషా ఆటాతర్క్- టర్కీలో ప్రభుత్వాన్ని చేతబట్టినప్పుడు అందరిగడ్డాలను గొరిగేసి రూమిటోపి కర్తానిషేధించారు అటువంటి విప్లవాత్మకమైన పనులు ఇతరదేశాలలో జరుగుతున్నాయి మతసంబంధమైన విషయాలలో కూడ వారు బోక్యం కలుగజేసుకొని నూత్రాల నుల్లంఘించుతుంటే మనదేశంలో బంగారం వాడుకోకండి అని ప్రజలకు చెప్పడానికి ప్రభుత్వానికి ధైర్యం లేకపోతున్నది ప్రతిపక్షాలు, వామపక్షాలు అంతాకూడ బంగారంకంట్రోలు పోవాలి అంటే స్వర్ణకారులకు పని ఎల్లా దొరుకుతుంది? ఈనాడు రైతులలోకూడ చాలమంది బంగారం నగలు చేయించుకుంటే ఎప్పటికైనా ముప్పుఅని వాడకాన్ని తక్కువచేశారు దీనివలన పనులు కల్పించగలమంటే అది మనలను మనం మోసంచేసుకున్నట్లే అవుతుంది ఫ్యాక్టరీలలో ప్రత్యేక కోటాలు స్వర్ణకారులకు కల్పించి, ఉద్యోగాలిస్తే తప్ప యీ సమస్య తీరదు. అట్లాచేసి వారిలో నిరుద్యోగం వున్నది అనకుండా చేయాలని కోరుతున్నాను

నాదగ్గర ఒక అప్లికేషను ఉంది, స్వర్ణకారులది అది మంత్రిగారికి అందజేస్తూ స్వర్ణకారులకు తగు ఋణసౌకర్యాలు యివ్వమని కోరుతున్నాను

శ్రీ జి గోపనయ్య — అధ్యక్షా, పేదవారైనా, ధనికులైనా మన హిందూదేశంలో బంగారంనగ లేని స్త్రీని గౌరవసభ్యులు చూపగలుగుతారా ?

శ్రీ సి భాలిరెడ్డి — అధ్యక్షా, ఇప్పుడు మన మెదుర్కొంటున్న సమస్యలలో క్లిష్టమైనది నిరుద్యోగసమస్య గూనుకుతోడు దొబ్బాడువాయువు వచ్చినట్లు స్వర్ణకారులందరికీ పనిలేకుండా చేయడం చాలా విచిత్రంగావుంది స్వర్ణకారులు ఆ వృత్తికితప్ప యితరవృత్తులకు పనికిరావడంలేదు ఎప్పుడూ కూర్చుని బంగారుపని చేసేవారికి యితరపనులు కల్పించాలంటే వారు పనికిరారు కాబట్టి గోల్డుకంట్రోలు ఆర్డరులేకుండాచేస్తే ఉత్తమంగా వుంటుందని కోరుతున్నాను వారిబిడ్డలకు విద్యాసౌకర్యాలు యివ్వాలని, పుస్తకాలు స్కాలర్‌షిప్పులు యివ్వాలని ఏర్పాటు చేశామని ప్రభుత్వమువారు చెబుతున్నారు అవి తొందరగా అమలులోకి వచ్చేటట్లు చూడాలని ఒక విన్నపం ఇప్పుడు ఒక కమిటీ వేశారు ఆ కమిటీ ఖర్చులక్రిందే కొన్నివేల రూపాయలు అయిపోయి వారికి ఏమీ లేకుండా పోతుందని నాకు సందేహం కలుగుతోంది ఇచ్చినడబ్బు పంచాయతి సమితికి అప్పగిస్తే లోకల్‌గా వున్న స్వర్ణకారులకు సద్వినియోగం చేయడానికి వీలుంటుంది అది ఆ బిల్లులో పెట్టాలని కోరుతున్నాను వీవర్స్‌కు హవుస్‌టాక్సు లేకుండా చేశాము అట్లాగే స్వర్ణకారులకుకూడ హవుస్‌టాక్సు లేకుండా పంచాయతిబిల్లులో పెట్టితే బాగుంటుంది

శ్రీ సి. కె నారాయణరెడ్డి — అధ్యక్షా, స్వర్ణకారుల బిడ్డలు స్కాలర్‌షిప్పులకు అప్లయిచేశారు వారు వెనుకబడ్డ కులాలకు సంబంధించినవారు, మిగతా కులాలవారుకూడ అప్లయిచేశారు సెంట్రలు స్కాలర్‌షిప్స్ విషయంలో నేను డైరెక్టరుగారిని కలిసినప్పుడు మెడికల్ కాలేజి, ఇంజనీరింగు కాలేజి విద్యార్థులకు తప్ప యింకెవ్వరికీ యివ్వడానికి డబ్బులేదన్నారు స్వర్ణకారుల బిడ్డలు రెసిడెన్షియల్, నాన్ రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్స్‌కు అప్లయి చేసివుంటే తప్పనిసరిగా యివ్వాలని ప్రభుత్వం ఒక నియమం పాటించాలి అది ప్రభుత్వబాధ్యత దానిని నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. స్వర్ణకారులకు 14 లక్షల రూపాయలు కేటాయించామన్నారు ఏ స్కీమువున్నా— స్వర్ణకారులకు ఏ రూపంలోనైనా ఒక్క దమ్మిడికూడ ముట్టలేదు.

ప్రభుత్వం స్కీములు ఏర్పాటు చేస్తోందికాని యీ విషయాలుకూడ ఆలోచించి త్వరగా వారికి అయేట్లు చేయాలని కోరుతున్నాను

శ్రీ ఎ సర్వేశ్వరరావు —అధ్యక్షా, స్వర్ణకారుల విషయంలో ప్రభుత్వానికి పసిఫిక్ మహాసముద్రమంత దయ వున్నప్పటికీ అది పైల్స్ పూర్తిగా ఎబ్జార్బ్ చేయడంవల్ల యింతవరకు స్వర్ణకారుల విషయంలో ప్రభుత్వం చేసినది పెద్ద గుండు సున్న తప్ప మరేమీలేదు తాము ఏమీ చేయలేమని, చేసే ఆపాకారంకూడ లేదని బహిరంగంగా చెబితే అర్థం చేసుకోడానికి అవకాశమేర్పడుతుంది ప్లానులతరువాత ప్లానులు పుట్టించడం, పత్రికలలో వేలకొలది స్టేటుమెంటులివ్వడంతో సరిపోతోంది తప్ప అంతకంటె ఏమీలేదు ఈమధ్య పునరావాస కమిటీ సమావేశం అయింది. ఇంతవరకు ఆనేక స్కూల్స్‌లో విద్యార్థులకు ఫీజుకూడ మినహాయింపులు తేకుండా వసూలు చేస్తున్నారు ప్రభుత్వం తాము తలచిందికూడ చేయలేనప్పుడు యింకేమి చేస్తారో అర్థం కావడంలేదు ఇది కేంద్రప్రభుత్వానికి సంబంధించినది. వారు యిస్తేనేకాని తప్పదు అనే దృష్టితో మొదటినుంచి ఉండడంవల్ల మన రాష్ట్రం, మహారాష్ట్ర, కేరళ, మదరాసురాష్ట్రాలు చేస్తున్నట్లుగా తాత్కాలిక సహాయం చేయడానికి కూడ పూనుకోకపోవడం, ఇది నిర్లక్ష్యమైఖరి తప్ప మరొకటికాదు జిల్లాకు 50 వేల రూపాయలు కేటాయించామని చెబుతున్నారు జిల్లాపరిషత్తులో ఒక ఉప సంఘం పెట్టి దానిద్వారా అది యివ్వాలనే తలంపు కనిపిస్తోంది పునరావాస సంఘాలలో కర్మకాండ చూస్తే ఆత్మే ఎణీయంగా కనుపిస్తోంది ఆ 50 వేల రూపాయలైనా వెంటనే యివ్వడానికి సిద్ధపడితే కొంతవరకు మేలు కలుగుతుంది. ఇంతవరకు orders యివ్వడం జరగలేదు చేయదలచుకున్నది త్వరగాచేస్తే బాగుంటుంది రెండు మూడు నెలలు అయిపోతే పూర్తిగా నిరాశతప్ప మరొకటి వుండదు లక్షలు గావాలని కేంద్రముతో కరెస్పాండెన్సులో పెట్టడంకంటే చేయదలచుకున్నది స్పష్టంగా చేయాలి, లేకపోతే చేయలేమని స్పష్టంగా చెబితే స్పష్టంగా, నగ్నంగా అర్థం కావడానికి అవకాశముంటుందని మీ దృష్టికి తెస్తున్నాను

శ్రీ ఎమ్ ఎన్. లక్ష్మీనరసయ్య —అధ్యక్షా, గోల్డు కంట్రోలు ఆర్డరు వల్ల స్వర్ణకారులకు ఏర్పడిన దుస్థితిగురించి సభ్యులు తొమ్మిదిమంది మాట్లాడారు కాని నిజానికి అందరూ మాట్లాడడానికి సిద్ధంగా ఉన్నారని అనుకుంటాను Sympathy

అందరికి ఉంది; ప్రభుత్వానికి ఉంది, మెంబర్లకు ఉన్నది ఎవరికిగూడా ఈ స్థితి సంతోషంగా లేదు విచిత్రమైన పరిస్థితులలో ఈ గోల్డ్ కంట్రోలు ఆర్డరు అమలు జరుపబడ్డది ఇది మనంచేసినది కాదు సుందరయ్యగారు, విశ్వనాథంగారు గోల్డ్ కంట్రోలు ఆర్డరును రద్దుచేస్తే బాగుంటుందని అందుకు మన ప్రభుత్వం కేంద్రప్రభుత్వానికి రికమెండు చేయాలని అన్నారు. కేంద్రప్రభుత్వంవారు ఈ ఆర్డరును చేసి మనలను అమలులో పెట్టాలని అన్నారు ఈ ఆర్డరును పెట్టాలని మనం అడుగలేదు వారు తీసివేస్తే మనం సంతోషిస్తాము అయితే ఎంతవరకు సాధ్యమవుతుందో చెప్పలేను

శ్రీ పి సుందరయ్య —దీనివల్ల దేశంలో లక్షలాది జనులు పనిలేకుండా పోతారందని మీరు రికమెండు చేయడానికి అభ్యంతరం ఏమిటి?

శ్రీ ఎమ్ ఎన్ లక్ష్మీనరసయ్య — ఈ పరిస్థితి అన్ని రాష్ట్రాలలో ఉన్నదికదా! మన ఒక్క State లోను unilateral గా action తీసుకోవడానికి ఎంతవరకు సాధ్యమవుతుందో చెప్పడానికి వీలులేదు ఈ పరిస్థితులలో వారి కష్టాలను కొంతవరకైనా తీర్చడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే ఉంది 14 లక్షలు స్కీములు మంజూరు అయినవని చెప్పారు ఆ figures ఎక్కడనుంచి వచ్చాయో తెలియదు ఏమైనా స్కీములను పంపవలసిందని కేంద్రప్రభుత్వంవారు అడిగారు

శ్రీ తెన్నేటి విశ్వనాథం —14 లక్షలు మంత్రిగారు ఇచ్చిన figure, మొన్న వచ్చింది

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య — 10 లక్షలు రూపాయలు individual loansకు, 4 లక్షలు suitable machinesకు, 6 లక్షలు ఇతర స్కీములకు ఈవిధంగా 20 లక్షలు మంజూరై వచ్చాయి. దానికి ఒక కమిటీని వేశాము దానికి లేబరుమినిస్టరుగారు అధ్యక్షులుగా వున్నారు

శ్రీ తెన్నేటి విశ్వనాథం —అందులో మెంబర్లు ఎవరో చెప్పండి.

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య —మెంబర్లపేర్లు ఇక్కడి లేవు అన్ని జిల్లాలనుంచి officials, non-officials ఇందులో వున్నారు

శ్రీ తెన్నేటి విశ్వనాధం —అందులో అప్లోజిషన్ మెంబరు ఎవరైనా ఉన్నారా? వేస్తామని ఒకసారి సూచన అయిందిలెండి

శ్రీ ఎమ్. ఎన్ లక్ష్మీనరసయ్య —ఇక్కడలేదు ఆఫీషియల్స్, నాన్ ఆఫీషియల్స్‌ను కలిపే వేశాము. వారేచెప్పారు—మెషిన్స్, అప్పులు ఎవరిద్వారా పంచిపెట్టాలంటే democratic set up ఉన్నది కనుక జిల్లాపరిషత్తులు, పంచాయితీ సమితుల ద్వారా చేస్తే బాగుంటుందని అన్నారు దానిని మేమూ ఒప్పుకున్నాము సప్లిమెంటరీ బడ్జెట్టులో రెండున్నర లక్షలు వేశారని అన్నారు 14 లక్షలు శాంక్షన్ అయితే 2½ లక్షలు ఏమిటి అని అడిగారు 14 లక్షలుకాదు, 20 లక్షలు అని చెప్పాను రెండున్నర లక్షలు మనరాష్ట్రం ఖర్చుపెడుతున్నది; 20 లక్షలు కేంద్రప్రభుత్వంనుంచి వచ్చినది Twin citiesలో ప్రతి సంవత్సరం నిరుద్యోగ నివారణకై కేటాయించే 10 లక్షలలో 2½ లక్షలు దానిక్రింద చూపాము అని చెబుతున్నాను స్వర్ణకారుల పిల్లలకు స్కూల్సులో ఇచ్చిన concessions సరిగా implement కావడంలేదని అన్నారు మేము strict orders ఇచ్చాము తప్పకుండా అమలులో పెట్టాలని, ఏ స్కూలులోనైనా అమలు చేయకపోతే ప్రభుత్వం నోటీసులోనికి తెస్తే ఆదేశాలు ఇస్తాము కార్ఖానాలు పెడితే బాగుంటుంది—match factories వంటివి—అని రామగోపాలరెడ్డిగారు చెప్పారు మేము Director of Employment Exchangeకి చెప్పాము ఫ్యాక్టరీలకు పంపే పనివారిలో వారికి ప్రయారటీ ఇవ్వాలని నేనుకూడా కొంతమందిని కొన్ని small industries లోనికి పంపాను పనిలేకుండా వున్నారు వీరిని పెట్టుకోండి అని పంపాను ఆవిధంగానే ఆదేశాలు ఇచ్చాము

శ్రీ టి వి ఎస్ చలపతిరావు —37 లక్షల స్కీమ్సు రికమెండుచేశామన్నారు దానిని మంజూరుచేసి డబ్బుఇస్తే మనరాష్ట్రంలోని స్వర్ణకారుల సమస్య చాలావరకు పరిష్కారం అవుతుందనే తృప్తి కలుగుతుందా?

శ్రీ ఎమ్. ఎన్ లక్ష్మీనరసయ్య —ఇది చాలా పెద్దసమస్య కొన్ని కోట్లు కావలసి ఉంటుంది ఇంతటితో తీరేదికాదు కొంతఅయినా తాత్కాలికంగా సహాయం చేస్తున్నాము

శ్రీ పి. సుందరయ్య —మార్చిలో కంట్రోలు ఆర్డరు వచ్చింది అప్పటినుంచి ఇప్పటివరకు ఎంతమందికి ఉద్యోగాలు ఇప్పించారో చెప్పగలరా?

శ్రీ ఎమ్. ఎన్ లక్ష్మీనరసయ్య —నేను స్వయంగా 20, 30 మందిని పంపాను వేలమంది ఉంటారు—different agencies నుంచి పోయివుంటారు అందరికి ఉద్యోగం కలిగించలేదు, అది సాధ్యమయే పనికూడా కాదు

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య — రాష్ట్రం మొత్తంమీదవందమంది కైనా చూపించారా ?

శ్రీ ఎమ్ ఎన్. లక్ష్మీనరసయ్య —చాలామంది ఉన్నారు – సర్కార్సులో 25 వేలు, రాయలశీమలో 13 వేల పైన తెలంగాణాలో 25, 26 వేలు వున్నారు ఈ లెక్కకూడా without defendants చూచినది ఇది చాలా పెద్ద సమస్య Individual loans personal security మీద ఇవ్వాలని నిర్ణయం చేసుకున్నాము. 37 లక్షల స్కీములలో 20 లక్షల స్కీములు ఇండియా గవర్నమెంటు శాంక్షన్ చేసినది (కొత్తస్కీమ్సు) పంపాలన్నారు. కేంద్రప్రభుత్వం నుంచి ఇంకా రావడానికి ప్రయత్నంచేస్తాము ఇంతకంటే ఈ పరిస్థితులలో ఏమీ చెప్పలేనని మనవి చేస్తున్నాను

శ్రీ ఎమ్ రాంగోపాలరెడ్డి —Personal security మీద loans ఇవ్వడం ఎప్పటినుంచి ప్రారంభమైనది ?

శ్రీ ఎమ్ ఎన్ లక్ష్మీనరసయ్య — మొన్నే decision తీసుకున్నాము

శ్రీ వి. కె ఆదినారాయణ రెడ్డి —స్కాలర్షిప్పులు గురించి—

శ్రీ ఎమ్ ఎన్ లక్ష్మీనరసయ్య —స్వర్ణకారుల పిల్లలకు 12th class వరకు free educationకు ఏర్పాటు చేశాము.

శ్రీ కె. గోవిందరావు —మంత్రిగారు రిక మెండు చేసిన 20 మందిలో అందరికీ ఉద్యోగాలు వచ్చాయా ?

శ్రీ ఎమ్ ఎన్. లక్ష్మీనరసయ్య —మంత్రిగారు రిక మెండు చేసినప్పుడు ఉద్యోగాలు దొరికి ఉంటాయనే అనుకుంటాను.

శ్రీ పి. సుందరయ్య —అయితే వేపటినుంచి స్వర్ణకారులనందరిని తెచ్చి మీవద్ద కూర్చుంటాను, ఉద్యోగాలు చూపించేవరకు కదలను అని

శ్రీ ఎన్. వెంకటస్వామి (పరుచూరు) — లోన్సు ఇవ్వడానికి తప్ప ఏమైనా స్కీమ్సు ఉన్నాయా ?

శ్రీ ఎమ్. ఎన్. లక్ష్మీనరసయ్య —20 కోట్లవరకూ స్కీమ్సు క్రింది పంపవచ్చును వారివద్ద డబ్బు ఉండాలి కదా,

1-30 P M The House then adjourned till Half past Eight of the clock on Friday, the 22nd November, 1963.